RNI TELTEL/2024/89620

నేటి శుభోదయ
ప్రతి క్షణం - ప్రజల కోసం
తెలుగు దినపత్రిక

Gk MEDiA

పచురణ : హైదరాబాద్, రంగారెడ్డి, సంపుటి 02, సంచిక 44, సంపాదకులు : గోంగూర శ్రీనివాసరావు, పేజీలు -10, ఆదివారం - 19 - మే - 2025 , వెల రూ.5/-

## సుప్రీంను రాష్ట్రపతి ప్రశ్నించడాన్ని వ్యతిరేకించండి: స్టాలిన్

దీనిపై సమన్వయ, వ్యూహాత్మక న్యాయపోరాటం సాగించాలని 8 రాష్ట్రాల సీఎంలకు లేఖ



ఈ తీర్పును అస్థిరపరచడానికి బీజేపీ ప్రయత్నిస్తున్నది ఇందులో భాగంగానే రాష్ట్రపతి ద్వారా సుప్రీంకోర్టుకు ప్రశ్నలు సంధించింది

## గుల్జార్‌హౌస్ ప్రమాద ఘటనపై స్పందించిన ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు



ప్రమాద ఘటన తీవ్రంగా కలిచివేసిందన్న ప్రధాని మోదీ మృతుల కుటుంబాలకు రూ. 2లక్షల చొప్పున పరిహారం ప్రకటన

## గుల్జార్‌హౌస్ అగ్నిప్రమాద ఘటన అత్యంత బాధాకరం

హైదరాబాద్ అగ్నిప్రమాదంలో 17 మంది మృతి, పలువురికి గాయాలు

ఘటనపై రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే తీవ్ర విచారం

సీఎం రేవంత్ రెడ్డితో ఫోన్లో మాట్లాడిన ఖర్గే



బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి, క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్ష

మిగతా.. 2లో

## భారత సైన్యానికి కీలక అధికారాలు

# అప్పగించిన కేంద్ర ప్రభుత్వం

### ఆపరేషన్ సిందూర్



- త్రివిధ దళాలకు అత్యవసర ఆయుధ కొనుగోలు అధికారాల మంజూరు
- సుమారు రూ.40,000 కోట్ల బడ్జెట్‌కు రక్షణ కొనుగోళ్ల మండలి ఆమోదం
- ఆయుధ నిల్వల భర్తీ, ఆధునిక ఆయుధాల సమీకరణే ప్రధాన లక్ష్యం
- పాక్‌తో ఉద్రిక్తతలు, ఆపరేషన్ సిందూర్ లో వ్యూహాత్మక విరామం నేపథ్యంలో ఈ నిర్ణయం
- 40 రోజుల్లో ఒప్పందాలు ఖరారు, ఏడాదిలోగా ఆయుధాల డెలివరీ పూర్తి

ఢిల్లీ: పాకిస్థాన్ తో ఇటీవలి ఉద్రిక్తతలు, ఆపరేషన్ సిందూర్ ఇంకా కొనసాగుతుండడం వంటి అంశాల నేపథ్యంలో... కేంద్ర ప్రభుత్వం సాయుధ బలగాలకు కీలక అధికారాలను అప్పగించింది. అవసరమైన ఆయుధాలు కొనుగోలు చేసేందుకు ఆర్మీకి ప్రత్యేక అధికారాలు ఇచ్చింది. సుమారు రూ.40,000 కోట్ల పరిమితితో అత్యవసర ఆయుధ సేకరణ (ఎమర్జెన్సీ ప్రొక్యూర్‌మెంట్ - ఈపీ) అధికారాలను త్రివిధ దళాలకు కల్పిస్తూ రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ నేతృత్వంలోని రక్షణ కొనుగోళ్ల మండలి (డీఏసీ) కొద్ది రోజుల క్రితమే ఆమోదముద్ర వేసినట్లు

మిగతా.. 2లో



## గుల్జార్ హౌస్ మృతుల కుటుంబాలకు నష్ట పరిహారం ప్రకటించిన ప్రభుత్వం

హైదరాబాద్ ఓల్డ్ సిటీ గుల్జార్‌హౌజ్‌లో ఘోర అగ్ని ప్రమాదం

ప్రమాదంలో 17 మంది మృతి పట్ల సీఎం తీవ్ర విచారం

విచారణకు ఆదేశం, కారణాలపై ఆరా

మృతుల కుటుంబాలకు రూ.5 లక్షల చొప్పున పరిహారం ప్రకటన




# గుల్జార్‌హౌస్ సమీప భవనంలో భారీ అగ్నిప్రమాదం.. 17 మంది మృతి

హైదరాబాద్: నగరంలోని చార్మినార్ పరిధిలో ఘోర విషాదం చోటుచేసుకుంది. చార్మినార్‌కు అత్యంత సమీపంలోని గుల్జార్ హౌస్ వద్ద ఉన్న ఓ జీ+2 భవనంలో భారీ అగ్నిప్రమాదం జరిగింది. భవనం మొదటి అంతస్తులో మంటలు చెలరేగాయి. ఈ ఘటనలో 17 మంది మృతిచెందారు. మృతుల్లో ఇద్దరు చిన్నారులు, నలుగురు మహిళలు ఉన్నారు. ప్రమాదంతో భవనంలో ఉన్న పలువురు ఊపిరి ఆడక స్పృహ కోల్పోయారు. దీంతో వారిని ఉస్మానియా, యశోద (మలక్‌పేట), డీఆర్డీవో అపోలో ఆస్పత్రులకు తరలించారు. కొందరు ఘటనాస్థలంలో.. మరికొందరు ఆస్పత్రుల్లో చికిత్స పొందుతూ మృతిచెందారు.

షార్ట్ సర్క్యూట్ వల్లే ఈ ప్రమాదం జరిగినట్లు అధికారులు అనుమానిస్తున్నారు. ఘటనా స్థలానికి అగ్నిమాపక, డీఆర్‌ఎఫ్, జీహెచ్‌ఎంసీ, పోలీసు సిబ్బంది చేరుకుని సహాయక చర్యలు చేపట్టి మంటలను అదుపులోకి తీసుకొచ్చారు. భవనంలో ఉన్న మరికొందరిని బయటకు తీసుకొచ్చారు. 10 అగ్నిమాపక యంత్రాలతో సహాయక చర్యలు చేపట్టారు. గుల్జార్ హౌస్ పరిసరాల్లో దట్టంగా పొగ కమ్ముకోవడంతో శ్వాస తీసుకునేందుకు స్థానికులు ఇబ్బందులు పడ్డారు.

మృతుల్లో 8 మంది చిన్నారులే..

ప్రహ్లాద్ (70), మున్నీ (70), రాజేందర్ మోదీ (65), సుమిత్ర (60), హమేయ్(7), అభిషేక్ (31), శీతల్ (35), ప్రియాంశ్ (4), ఇరాజ్ (2), ఆరుషి (3), రిషభ్ (4), ప్రథమ్ (ఏడాదిన్నర), అనుయాన్ (3), వర్ష (35), పంకజ్ (36), రజినీ (32), ఇద్దు (4),

### సీఎం రేవంత్ దిగ్భ్రాంతి..

అగ్ని ప్రమాద ఘటనపై సీఎం రేవంత్‌రెడ్డి దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ప్రమాదంలో 17 మంది మృతి చెందడం బాధాకరమన్నారు. బాధిత కుటుంబాలకు అండగా ఉంటామని చెప్పారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను సీఎం ఆదేశించారు. బాధిత కుటుంబసభ్యులతో రేవంత్ ఫోన్‌లో మాట్లాడి ఓదార్చారు. మరోవైపు ఘటనా స్థలాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ పరిశీలించారు. అధికారులతో మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. జీహెచ్‌ఎంసీ మేయర్ గద్వాల విజయలక్ష్మి, హైడ్రా కమిషనర్ రంగనాథ్, అగ్నిమాపకశాఖ డీజీ నాగిరెడ్డి తదితరులు ప్రమాద స్థలాన్ని పరిశీలించారు.

మిగతా.. 2లో



# మంత్రివర్గ విస్తరణ ముహూర్తం ప్రకటన..!!

రేవంత్ ఏడాది పాలన పూర్తి చేసుకు న్న సమయంలోనే

మంత్రివర్గ విస్తరణ దిశగా కసరత్తు

మంత్రివర్గ విస్తరణకు పార్టీ అధినాయకత్వం ఆమోద ముద్ర

కొత్తగా అవకాశం ఇవ్వాల్సిన పేర్లు ఖరారు

ప్రస్తుత మంత్రివర్గంలో ఒకరిని తప్పించే అవకాశం

పలువురి శాఖల్లో మార్పులు



హైదరాబాద్: తెలంగాణలో మంత్రివర్గ విస్తరణకు ముహూర్తం ఖరారైంది. రేవంత్ ఏడాది పాలన పూర్తి చేసుకు న్న సమయంలోనే మంత్రివర్గ విస్తరణ దిశగా కసరత్తు జరిగింది. అయితే, సమీకరణాలు.. ఎంపిక విషయంలో స్పష్టత లేకపోవటంతో వాయిదా పడింది. అప్పట్లోనే మంత్రులుగా పేర్లు ఖరారైనట్లు ప్రచారం సాగింది. ఇక, ఇప్పుడు మంత్రివర్గ విస్తరణకు పార్టీ అధినాయకత్వం ఆమోద ముద్ర వేసింది. కొత్తగా అవకాశం ఇవ్వాల్సిన పేర్లను ఖరారు చేసింది. ప్రస్తుత మంత్రివర్గంలో ఒకరిని తప్పించే అవకాశం ఉందని తెలుస్తోంది. పలువురి శాఖల్లో మాత్రం మార్పులు జరగనున్నాయి.



## ఉక్రెయిన్ తో యుద్ధం వేళ... రష్యా గోల్ ఏంటో చెప్పిన పుతిన్

ఉక్రెయిన్ యుద్ధానికి దారితీసిన మూల కారణాలను తొలగించడమే లక్ష్యమన్న పుతిన్

రష్యా భద్రతకు భరోసా కల్పిస్తామని ఉద్ఘాటన

మరోవైపు, ఉక్రెయిన్‌పై రికార్డు స్థాయిలో రష్యా డ్రోన్ల దాడి, ఒకరి మృతి



## దేశానికి ప్రాతినిధ్యం వహించే అరుదైన అవకాశం దక్కింది

## ఎన్ని జన్మలెత్తినా తెలుగుజాతిలోనే

# పుట్టాలని కోరుకుంటా

- కంఠంనేని రవిశంకర్‌కు చెందిన తెలుగువన్ డిజిటల్ మీడియా వజ్రోత్సవం
- హాజరైన సీఎం చంద్రబాబు
- కంఠంనేని రవిశంకర్ పట్టుదల, కృషి అందరికీ ఆదర్శమని వెల్లడి
- 400 ఛానళ్లతో తిరుగులేని శక్తిగా తెలుగు వన్ ఎదిగిందని కితాబు





అమరావతి: ఎకానమీ సృష్టికి చిరునామాగా తెలుగుజాతి ఉంటుందని, నాలెడ్జ్ ఎకానమీ, ఆంట్రప్రెన్యూర్‌లో తెలుగుప్రజలు ముందుండాలని ముఖ్యమంత్రి చంద్రబాబు ఆకాంక్షించారు. ఎన్ని జన్మలైనా తాను తెలుగుజాతిలోనే పుట్టి సేవ చేయాలని కోరుకుంటున్నాని అన్నారు. హైదరాబాద్‌లో ఆదివారం నాడు కంఠంనేని రవిశంకర్‌కు చెందిన తెలుగువన్ డిజిటల్ మీడియా వజ్రోత్సవంలో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. జ్యోతిప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ప్రసంగించారు.

రవిశంకర్ పట్టుదల ఆదర్శం

“తెలుగువన్ డిజిటల్ మీడియా ప్రయాణం 2000 సంవత్సరంలో ప్రారంభమై నేడు 400 ఛానల్స్‌తో ప్రతి దేశంలో ఉంది. రవిశంకర్ మంచి కృషి, పట్టుదలతో ఉన్నారు. నేను విజన్ రూపొందిస్తే దానికి

మిగతా.. 2లో

## తిరుపతిలో దళిత విద్యార్థి జేమ్స్‌పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాను: జగన్

- క్షీణించిన శాంతిభద్రతలకు ఈ ఘటనే నిదర్శనమన్న జగన్



- రాష్ట్రంలో దళితులపై దాడులు పెరిగిపోయాయని ఆందోళన
- పోలీసులపై అధికార పార్టీ నేతల తీవ్ర ఒత్తిడి: జగన్ ఆరోపణ
- ఫిర్యాదుదారులపైనే ఎదురు కేసులు బనాయిస్తున్నారన్న జగన్
- దాడి ఘటన నిందితులపై కఠిన చర్యలు చేపట్టాలని డిమాండ్

మిగతా.. 2లో

## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ

జూబ్లీహిల్స్‌లోని సీఎం నివాసంలో జరిగిన భేటీ

తన ఆత్మకథ ‘ప్రజల కథే నా ఆత్మకథ’ ఆవిష్కరణకు ఆహ్వానం



హైదరాబాద్‌లో జరగనున్న తెలుగు పుస్తకావిష్కరణ

## సుప్రీంను రాష్ట్రపతి ప్రశ్నించడాన్ని వ్యతిరేకించండి: స్టాలిన్

చెన్నై: బిల్లుల ఆమోదం విషయంలో తనకు, గవర్నర్లకు గడువు విధించడంపై సుప్రీంకోర్టుకు ప్రశ్నలు సంధిస్తూ రాష్ట్రపతి న్యాయ సలహా కోరడాన్ని వ్యతిరేకించాలని బీజేపీ యేతర రాష్ట్రాల సీఎంలను తమిళనాడు సీఎం స్టాలిన్ కోరారు. దీనిపై సమన్వయ, వ్యూహాత్మక న్యాయపోరాటం సాగించాలని 8 రాష్ట్రాల సీఎంలకు లేఖ రాశారు. తమ రాష్ట్ర గవర్నర్ బిల్లుల ఆమోదంపై జాప్యం చేసిన కేసులో సుప్రీంకోర్ట్ ఇచ్చిన తీర్పు ప్రకారం అత్యున్నత రాజ్యాంగ పదవుల్లో ఉన్నవారు రాజ్యాంగ నైతికతతో వ్యవహరించాలన్నారు. ఈ తీర్పును అస్థిరపరచడానికి బీజేపీ ప్రయత్నిస్తున్నదని, ఇందులో భాగంగానే రాష్ట్రపతి ద్వారా సుప్రీంకోర్టుకు ప్రశ్నలు సంధించిందన్నారు.

## గుల్జార్ హౌస్ మృతుల కుటుంబాలకు
# నష్ట పరిహారం ప్రకటించిన ప్రభుత్వం

హైదరాబాద్: హైదరాబాద్ పాతబస్తీలోని గుల్జార్‌హౌజ్ ప్రాంతంలో సంభవించిన ఘోర అగ్నిప్రమాదంలో మృతి చెందిన వారి కుటుంబాలకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రూ.5 లక్షల చొప్పున తక్షణ ఆర్థిక సహాయం (ఎక్స్‌గ్రేషియా) ప్రకటించారు. ఈ దురదృష్టకర సంఘటనలో 17 మంది అమాయకులు ప్రాణాలు కోల్పోవడం పట్ల ఆయన తీవ్ర దిగ్భ్రాంతి, విచారం వ్యక్తం చేశారు. మృతుల ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, వారి కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ప్రమాద వార్త తెలిసిన వెంటనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హుటాహుటిన స్పందించారు. అగ్నిమాపక, పోలీసు ఉన్నతాధికారులతో ఫోన్‌లో మాట్లాడి, సహాయక చర్యల పురోగతిని ఎప్పటికప్పుడు ఆరా తీశారు. ఘటనా స్థలంలో సహాయక చర్యలను వేగవంతం చేయాలని, క్షతగాత్రులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని అధికారులను ఆదేశించారు. ఈ దుర్ఘటనపై సమగ్ర విచారణ జరిపి, ప్రమాదానికి గల కారణాలను లోతుగా దర్యాప్తు చేయాలని స్పష్టం చేశారు. భవిష్యత్తులో ఇలాంటి దుర్ఘటనలు పునరావృతం కాకుండా పటిష్టమైన నివారణ చర్యలు చేపట్టాలని, ప్రజల్లో భద్రతా ప్రమాణాలపై అవగాహన కల్పించాల్సిన ఆవశ్యకతను నొక్కి చెప్పారు. క్షతగాత్రులకు అందుతున్న వైద్య సహాయంపై ముఖ్యమంత్రి ప్రత్యేక దృష్టి సారించారు. అందుబాటులో ఉన్న మంత్రులు, ఉన్నతాధికారులు తక్షణమే ఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని సమీక్షించాలని, బాధితులకు అన్ని విధాలా అండగా నిలవాలని సూచించారు. కొందరు బాధితుల కుటుంబ సభ్యులతో నేరుగా ఫోన్‌లో మాట్లాడిన ముఖ్యమంత్రి, వారికి ధైర్యం చెప్పి, ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకుంటుందని భరోసా ఇచ్చారు. ఈ ప్రమాదంలో అగ్నిమాపక సిబ్బంది చూపిన ధైర్యసాహసాలను ముఖ్యమంత్రి ప్రశంసించారు. ప్రాణాలకు తెగించి మంటల్లో చిక్కుకున్న సుమారు 40 మందిని వారు సురక్షితంగా కాపాడగలిగారని తెలిపారు. వారి సకాల స్పందన వల్ల మరిన్ని ప్రాణ నష్టం జరగకుండా నివారించగలిగామని అన్నారు. ప్రభుత్వం బాధితులందరికీ అండగా ఉంటుందని, వారికి అవసరమైన సహాయ సహకారాలు అందిస్తుందని సీఎం రేవంత్ రెడ్డి పునరుద్ఘాటించారు.

## ఉక్రెయిన్ తో యుద్ధం వేళ...
# రష్యా గోల్ ఏంటో చెప్పిన పుతిన్

రష్యా : రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ ఉక్రెయిన్ యుద్ధంపై కీలక వ్యాఖ్యలు చేశారు. తమ గోల్ ఏంటో చెప్పారు. యుద్ధానికి దారితీసిన మూల కారణాలను పూర్తిగా తొలగించి, రష్యా భద్రతకు భరోసా కల్పించడమే తమ దేశ లక్ష్యమని ఆయన స్పష్టం చేశారు. అయితే, ఈ ప్రకటన వెలువడిన తరుణంలోనే రష్యా ఉక్రెయిన్‌పై రికార్డు స్థాయిలో డ్రోన్లతో విరుచుకుపడటం, ఈ దాడిలో ఒకరు మరణించడం ప్రస్తుత పరిస్థితికి అద్దం పడుతోంది. రష్యా ప్రభుత్వ టెలివిజన్‌కు ఆదివారం ఇచ్చిన ఇంటర్వ్యూలో అధ్యక్షుడు పుతిన్ మాట్లాడుతూ, ప్రస్తుత సంక్షోభానికి దారితీసిన మూలకారణాలను నిర్మూలించడం, శాశ్వత శాంతికి అనువైన పరిస్థితులు సృష్టించడం, అలాగే రష్యా భద్రతకు హామీ ఇవ్వడం మాస్కో యొక్క ప్రధాన ఉద్దేశమని తెలిపారు. ఉక్రెయిన్‌లోని సుమారు 20 శాతం భూభాగాన్ని తమ నియంత్రణలో ఉంచుకున్న రష్యా బలగాలకు, ఈ లక్ష్యాలను సాధించడానికి అవసరమైన అన్ని వనరులు ఉన్నాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. అయితే, పుతిన్ ఈ వ్యాఖ్యలు చేసిన సమయంలోనే, రష్యా శనివారం రాత్రి నుంచి ఆదివారం ఉదయం వరకు ఉక్రెయిన్‌పై భారీ ఎత్తున డ్రోన్ల దాడికి పాల్పడింది. ఈ దాడిలో ఒక మహిళ మృతి చెందిందని కీవ్ ప్రాంతీయ గవర్నర్ మైకోలా కలాష్నిక్ ధ్రువీకరించారు. ఉక్రెయిన్ వాయు రక్షణ విభాగం వెల్లడించిన వివరాల ప్రకారం, రష్యా "273 షాహెద్ అటాక్ డ్రోన్లు, వివిధ రకాల ఇమిటేటర్ డ్రోన్లను" ప్రయోగించింది. వీటిలో 88 డ్రోన్లను విజయవంతంగా అడ్డుకోగా, 128 డ్రోన్లు ఎలాంటి నష్టం కలిగించకుండానే లక్ష్యాలను చేరుకోలేకపోయాయని పేర్కొంది. ఇది మునుపెన్నడూ చూడని స్థాయిలో జరిగిన డ్రోన్ల దాడి అని, రష్యా ఉద్దేశపూర్వకంగా పౌరులనే లక్ష్యంగా చేసుకుంటోందని ఉక్రెయిన్ ఉప ప్రధాని యులియా స్విరిడెంకో ఆరోపించారు. మరోవైపు, రష్యా సైనిక అధికారులు మాత్రం ఆదివారం రాత్రి, ఉదయం సమయంలో తమ భూభాగంపైకి దూసుకొచ్చిన 25 ఉక్రెయిన్ డ్రోన్లను అడ్డగించినట్లు ప్రకటించారు.

# గుల్జార్‌హౌస్ ప్రమాద ఘటనపై
# స్పందించిన ప్రధాని మోదీ, సీఎం చంద్రబాబు

ఢిల్లీ: ఆదివారం ఉదయం చార్మినార్ పరిధిలోని గుల్జార్‌హౌస్‌లో సంభవించిన అగ్నిప్రమాదంపై ప్రధాని మోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ దుర్ఘటనలో పలువురి కలిచివేసిందని తెలిపారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేసిన ప్రధాని... క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. మృతుల కుటుంబాలకు రూ. 2లక్షల చొప్పున పరిహారం ప్రకటించారు. అలాగే గాయపడిన వారికి రూ. 50వేల పరిహారం ఇస్తామని తెలిపారు. కాగా, గుల్జార్‌హౌస్‌లో చోటుచేసుకున్న అగ్నిప్రమాదంలో ఇప్పటివరకు 17 మంది మృతిచెందారు. మృతుల్లో ఎనిమిది మంది చిన్నారులు ఉన్నారు. ఉదయం భవనం మొదటి అంతస్తులో ఒక్కసారిగా భారీగా అగ్నికీలలు ఎగసిపడ్డాయి. దీంతో భారీగా ప్రాణనష్టం సంభవించింది. మంటల్లో చిక్కుకున్న కొందరిని అగ్నిమాపక సిబ్బంది కాపాడి యశోద (మలక్‌పేట), ఉస్మానియా, డీఆర్‌డీఓ అపోలో ఆసుపత్రులకు తరలించారు.

సీఎం చంద్రబాబు సంతాపం

గుల్జార్‌హౌస్ అగ్నిప్రమాద ఘటనపై ఏపీ సీఎం చంద్రబాబు నాయుడు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. ఈ ఘటనపై సంతాపం తెలిపిన ముఖ్యమంత్రి... మృతుల కుటుంబాలకు సానుభూతి తెలియజేశారు. క్షతగ్రాతులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

## గుల్జార్‌హౌస్ అగ్నిప్రమాద ఘటన అత్యంత బాధాకరం

హైదరాబాద్: చార్మినార్ పరిధిలోని గుల్జార్‌హౌస్‌లో అగ్నిప్రమాద ఘటనపై కాంగ్రెస్ ఎంపీ, లోక్‌సభలో ప్రతిపక్షనేత రాహుల్ గాంధీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. అగ్నిప్రమాదంలో పలువురు మృతి చెందడం అత్యంత బాధాకరమన్నారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని తెలిపారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు.

సీఎం రేవంత్ రెడ్డికి మల్లికార్జున ఖర్గే ఫోన్

సీఎం రేవంత్‌రెడ్డికి ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఫోన్ చేశారు. గుల్జార్‌హౌస్ అగ్నిప్రమాద ఘటన వివరాలు అడిగి తెలుసుకున్నారు. ప్రమాదం జరిగిన తీరును సీఎం ఆయనకు వివరించారు. ఎప్పటికప్పుడు సహాయక చర్యలు పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. ఘటనాస్థలికి మంత్రులు వెళ్లినట్లు చెప్పారు. గుల్జార్‌హౌస్‌లో జరిగిన భారీ అగ్నిప్రమాదంలో 17 మంది మృతి చెందారు. మృతుల్లో ఎనిమిది మంది చిన్నారులున్నారు. ఆదివారం ఉదయం భవనం మొదటి అంతస్తులో మంటలు చెలరేగాయి. మంటల్లో చిక్కుకున్న కొందరిని అగ్నిమాపక సిబ్బంది రక్షించి ఉస్మానియా, యశోద (మలక్‌పేట), డీఆర్డీవో అపోలో ఆసుపత్రులకు తరలించారు. విద్యుదాఘాతం వల్లే భవనంలో మంటలు చెలరేగినట్లు అధికారులు తెలిపారు.

## తిరుపతిలో దళిత విద్యార్థి జేమ్స్‌పై
# దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాను: జగన్

అమరావతి: తిరుపతిలో ఇంజినీరింగ్ విద్యార్థి జేమ్స్‌పై జరిగిన దాడిని వైసీపీ అధినేత జగన్ తీవ్రంగా ఖండించారు. రాష్ట్రంలో శాంతిభద్రతలు పూర్తిగా క్షీణించాయని, దళితులు, బలహీన వర్గాలపై దాడులు నిత్యకృత్యంగా మారాయని మండిపడ్డారు. ఈ మేరకు సోషల్ మీడియాలో స్పందించారు. "తిరుపతిలో ఇంజినీరింగ్ దళిత విద్యార్థి జేమ్స్‌పై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాను. రాష్ట్రంలో దిగజారిపోయిన శాంతి భద్రతలకు, దళితులపై తీవ్రమవుతున్న దాడులకు ఈ ఘటన ఒక ఉదాహరణ. దళితులు, తమ గొంతు గట్టిగా వినిపించలేని వర్గాల వారికి ఈ రాష్ట్రంలో రక్షణ లేకుండా పోయింది. చంద్రబాబు, అధికారపార్టీ నాయకుల డైరెక్షన్‌లో కక్ష సాధింపు చర్యల్లో మునిగితేలుతున్న పోలీసు యంత్రాంగం పౌరులకు రక్షణ కల్పించాల్సిన బాధ్యతను పూర్తిగా విస్మరించడంవల్లే ఇలాంటి ఘటనలు జరుగుతున్నాయి. ప్రతిరోజూ ఎక్కడో ఒకచోట దళితులపైన దాడులు జరుగుతూనే ఉన్నాయి. పోలీస్‌స్టేషన్లకు వెళితే న్యాయం జరుగుతుందన్న నమ్మకం పోవడమేకాదు, ఫిర్యాదుదారులమీదే ఎదురు కేసులు పెట్టడం పరిపాటిగా మారింది. జేమ్స్‌పై దాడి ఘటనలో పోలీసు యంత్రాంగం వైఫల్యమే కాదు, రాజకీయ జోక్యంతో కనీసం ఫిర్యాదునుకూడా స్వీకరించలేని పరిస్థితి. తిరుపతి ఘటనకు కారకులైన వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాను" అంటూ జగన్ ట్వీట్ చేశారు.

## విజయనగరంలో విషాదం..
# కారులో ఊపిరి ఆడక నలుగురు చిన్నారుల మృతి
### సరదాగా ఆడుకునేందుకు కారులోపలికి వెళ్లిన తర్వాత..
### లాక్ పడటంతో ఊపిరి ఆడక మృతి

విజయనగరం రూరల్: విజయనగరం కంటోన్మెంట్ పరిధిలోని ద్వారపూడి గ్రామంలో విషాదం చోటు చేసుకుంది. కారు లాక్ పడటంలో అందులో చిక్కుకున్న నలుగురు చిన్నారులు ప్రాణాలు కోల్పోయారు. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం.. ఆదివారం ఉదయం నలుగురు చిన్నారులు ఆడుకునేందుకు బయటకు వెళ్లారు. ఎంతసేపైనా తిరిగి రాలేదు. వారి తల్లిదండ్రులు వెతికినా కనిపించలేదు. చివరికి స్థానిక మహిళా మండలి కార్యాలయం వద్ద ఆగి ఉన్న కారులో నలుగురు చిన్నారుల మృతదేహాలను అక్కడున్నవారు గుర్తించారు. సరదాగా ఆడుకునేందుకు కారులోపలికి వెళ్లిన తర్వాత.. లాక్ పడటంతో ఊపిరి ఆడక మృతి చెందినట్లు తెలుస్తోంది. మృతులను ఉదయ్ (8), చారుమతి (8), చరిష్మా (6), మనస్విగా గుర్తించారు.వీరిలో చారుమతి, చరిష్మా అక్కాచెల్లెళ్లు. ఒకేసారి నలుగురు పిల్లలు కన్నుమూయడంతో ద్వారపూడిలో విషాద ఛాయలు అలుముకున్నాయి. చిన్నారుల మృతదేహాలను పట్టుకుని తల్లిదండ్రులు, బంధువులు రోధించడం ప్రతి ఒక్కరి హృదయాన్ని ద్రవింపజేస్తోంది.

# ఎన్ని జన్మలెత్తినా తెలుగుజాతిలోనే పుట్టాలని కోరుకుంటా

మొదటి పేజి తరువాయి



నేను విజన్ రూపొందిస్తే దానికి సమానంగా ఆయన కూడా ఛానల్ అభివృద్ధిలో విజన్ రూపొందించుకుని ముందుకెళ్తున్నారు. ఒకప్పుడు ఆకాశవాణి తప్ప ఏమీ ఉండేవి కాదు. తర్వాత వార్తా పత్రికలు వచ్చాయి. తర్వాత సమాజంలోకి ఎలక్ట్రానిక్ మీడియా వచ్చింది. 2003లో అలిపిరిలో నాపై మావోయిస్టులు దాడి చేశారు. అప్పుడు ఒక్క జెమినీ మాత్రమే ఉంది... కానీ ఇప్పుడు అనేకం ఉన్నాయి. రవిశంకర్ లాంటి వ్యక్తులు అనేక ఛానల్స్ తీసుకొచ్చారు. ప్రస్తుతం ఇంట్లోనే కూర్చుని ఛానల్ పెట్టుకునే ఆదాయాన్ని కూడా పొందే అవకాశం వచ్చింది. న్యూస్ పేపర్‌కు సర్క్యులేషన్, శాటిలైట్ ఛానల్‌కు టీఆర్పీ, యూట్యూబ్ ఛానల్‌కు వ్యూస్, సబ్‌స్క్రైబ్స్ ఉంటాయి. తెలుగు వన్ ఛానల్ ఇప్పటి వరకు 55 బిలియన్ వ్యూస్, 120 మిలియన్ల సబ్‌స్క్రైబర్స్ ఉన్నారు. 16 లక్షల వీడియాలను, 15 వందలకు పైగా సినిమాలు ఉన్నాయి. తిరుగులేని శక్తిగా తెలుగువన్ తయారైంది. కంఠంనేని రవిశంకర్ అమరావతి రాజధానిపైనా సినిమా కూడా తీశారు. నాడు భయపెట్టే పరిస్థితులు ఉన్నా వెనక్కి తగ్గకుండా న్యాయం, ధర్మం అమరావతికి అన్యాయం జరిగిందని చెప్పి సినిమా తీశారు. సెన్సార్ పేరుతో విడుదల కానివ్వకుండా చేస్తే యూట్యూబ్‌లో వదిలారు. 2000 మంది పేదలకు ఉచితంగా ఆపరేషన్లు చేయించారు. ఆయన సేవా కార్యక్రమాల పట్ల అభినందనలు తెలుపుతున్నాను. తెలుగు వన్ స్ఫూర్తి పురస్కార గ్రహీతలకు అభినందనలు తెలుపుతున్నాను. నేను అరెస్టైన సమయంలో హైదరాబాద్‌లో మీరు పోరాడిన విధానం నా జీవితంలో మర్చిపోలేను. మనం మంచిపని చేస్తే ప్రజలు మర్చిపోతారు అని అంటుంటారు... కానీ ఏ విధంగా ప్రజలు స్పందిస్తారనేది అరెస్టు సమయంలో చూశాను. ఆగస్టు సంక్షోభం వచ్చినప్పుడు ఎన్టీఆర్‌కు మెజారిటీ ఎమ్మెల్యేలు ఉన్నా సీఎం పదవి నుంచి దించేశారు. ఆ సమయంలో ఈనాడు దినపత్రిక చూపిన చొరవతో 30 రోజుల్లోనే తిరిగి ఎన్టీఆర్ మళ్లీ సీఎంగా ప్రమాణస్వీకారం చేశారు. పేదరికాన్ని నిర్మూలించాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. పీ4 ద్వారా అత్యున్నత స్థాయిలో ఉన్నవారు కింద స్థాయిలో ఉన్నవారిని దత్తత తీసుకుంటే మనతో సమానంగా పైకి వస్తారు. ఎన్టీఆర్ కూడా సాధారణ కుటుంబంలో పుట్టి అచెంచలమైన ఆత్మవిశ్వాసంతో పైకొచ్చారు. మళ్లీ ఎన్టీఆర్ లాంటి వ్యక్తులు రారు..ఆయనతో పోల్చుకోవాలంటే మళ్లీ ఆయనే జన్మించాలి.

అగ్రభాగాన తెలుగువారే ఉంటారు

1995-96లో తెలుగు ప్రజలు ఎక్కువగా వ్యవసాయంపై ఆధారపడి ఉన్నారు. హైదరాబాద్, సికింద్రాబాద్ మాత్రమే ఉండేవి. మన తెలుగువారి భవిష్యత్ మారే పరిస్థితి రావాలంటే ఐటీని అందిపుచ్చుకోవాలని నిర్ణయించుకున్నాను. ఐటీని ప్రమోట్ చేయాలనే హైటెక్ సిటీ నిర్మించా. మన వారికి పెద్ద ఎత్తున అవకాశాలు కల్పించాం. ఇప్పుడు ప్రపంచంలో ఏ దేశానికి వెళ్లినా ఇండియన్స్ ఉంటారు, అందులో అగ్రభాగాన తెలుగువారు ఉన్నారు. హైటెక్ సిటీ నిర్మిస్తుంటే అందరూ నవ్వారు..కానీ తర్వాత దాని ఫలాలు అందుతున్నాయి. ప్రస్తుత సమయంలో కష్టపడాల్సిన అవసరం లేదు...స్మార్ట్‌గా చేయాలి. నాలెడ్జ్ ఎకానమీలో హిస్టారికల్ సమాచారం ఉంది. ఏ రంగం తీసుకున్నా ఇప్పుడు ఏఐ వచ్చింది. రియల్ టైంలో డేటా సేకరించే అవకాశం వచ్చింది. నాడు హైటెక్ సిటీ, ఐటీ గురించి మాట్లాడాను...ఇప్పుడు ఏఐతో క్వాంటమ్ వ్యాలీ అని చెప్తున్నాను. 2047 నాటికి ప్రపంచలో ఇండియన్స్ ముందుంటే అందులో తెలుగువారు అగ్రభాగాన ఉండాలనేది నా నా ఆశయం..ఇది సాధ్యమవుతుంది. భారతీయులతో పోటీ పడేవారు ప్రపంచంలో ఎక్కడా లేరు.

అమరావతి నిర్మించే అదృష్టం దక్కింది

క్రియేట్ ఎకానమీలో రెండు సిటీలు రూపొందిస్తున్నారు..ఒకటి ముంబై, రెండోది అమరావతి. అమరావతి క్రియేట్ ఎకానమీకి చిరునామాగా ఉంటుంది. అత్యంత నివాసయోగ్యమైన సిటీగా హైదరాబాద్ అవతరించింది. 1995 నుంచి 2000 వరకు బ్లూ ప్రింట్ రెడీ చేసి ఔటర్ రింగ్ రోడ్, ఎయిర్ పోర్టు, జీనోమ్ వ్యాలీ, గచ్చిబౌలి స్పోర్ట్స్ సిటీ ఏర్పాటు చేశాం. మీ అందరి ఆశీర్వాదాలతో నాకు మరో అవకాశం దక్కింది. హైదరాబాద్‌ను అప్పట్లో అభివృద్ధి చేసే అవకాశం కల్పించారు. ఇప్పుడు మరోనగరం అమరావతిని తెలుగుజాతికి అందించే అదృష్టం దక్కింది. భవిష్యత్తులో అమరావతి, హైదరాబాద్ మొదటి, రెండవ స్థానాల్లో ఉంటాయి.

వ్యక్తిత్వ హననంతో సమాజానికి హాని

ఏది చేయాలన్నా విశ్వసనీయత అవసరం. ఎన్జీవో, మీడియాకు విశ్వసనీయత ఉండాలి. స్వాతంత్ర్యోద్యమ సమయంలో పత్రికలు, జర్నలిస్టులు కీలకపాత్ర పోషించారు. కానీ ఇప్పుడు పోటీ ప్రపంచంలో విలువలు పడిపోతున్నాయి. సోషల్ మీడియాతో ఎంత లాభం ఉందో..అంతనష్టం ఉంది. సోషల్ మీడియాను వేదికగా తీసుకుని వ్యక్తిత్వ హననం, తప్పుడు సమాచారానికి పాల్పడుతున్నారు. దీనిపై నియంత్రణ అవసరం. ఇళ్లలో ఉండే ఆడబిడ్డల వ్యక్తిత్వాన్ని హననం చేస్తే సమాజానికి హాని కలుగుతుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు నిష్పక్షపాత మీడియాను ప్రోత్సహించే అంశంపై ఆలోచిస్తాయి. దుర్మార్గపు ఆలోచన చేసే వారిని నియంత్రించాల్సి ఉంది" అని సీఎం చంద్రబాబు అన్నారు.




మొదటి పేజి తరువాయి

### అగ్నిమాపక సిబ్బందికి సరైన శిక్షణ అందించాలి: కిషన్‌రెడ్డి

అగ్నిప్రమాదం జరిగిన భవనాన్ని కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి పరిశీలించారు. అధికారులతో మాట్లాడి పరిస్థితి తెలుసుకున్నారు. ఆదివారం ఉదయం 6 గంటలకు ప్రమాదం జరిగిందని చెప్పారు. సహాయక చర్యల్లో అగ్నిమాపక సిబ్బంది ఆలస్యం చేశారని బాధితులు ఆరోపిస్తున్నారని తెలిపారు. చిన్న ప్రమాదమే అయినా.. ప్రాణ నష్టం ఎక్కువగా ఉందన్నారు. అగ్నిమాపక సిబ్బందికి ప్రభుత్వం సరైన పరికరాలు, శిక్షణ అందించాల్సి ఉందని చెప్పారు. అగ్నిమాపక శాఖ సాంకేతికతను మెరుగుపరుచుకోవాలని అభిప్రాయపడ్డారు. ఇలాంటి ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. బాధిత కుటుంబాలకు కేంద్రం తరఫున సాయం అందిస్తామని తెలిపారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని అధికారులను ఆదేశించారు.

### పాతబస్తీ అగ్నిప్రమాదంపై వైఎస్ జగన్ దిగ్భ్రాంతి

పాతబస్తీ అగ్నిప్రమాదంపై వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేశారు. ఇలాంటి దుర్ఘటన అత్యంత బాధాకారం. ప్రమాదంలో గాయపడ్డ వారికి మెరుగైన వైద్యం అందించాలని, మృతుల కుటుంబాలను ఆదుకోవాలని వైఎస్ జగన్ తెలంగాణ ప్రభుత్వాన్ని కోరారు. చార్మినార్ గుల్జార్‌హౌస్‌లో ఘోర అగ్ని ప్రమాదం జరిగింది. ఆదివారం ఉదయం 6.15గంటలకు షార్ట్ సర్క్యూట్ జరిగింది. షార్ట్ సర్క్యూట్ కారణంగా ఎనిమిది మంది చిన్నారులతో సహా మొత్తం 17 మంది ప్రాణాలు కోల్పోయారు. మృతుల్లో పలువురు వేసవి సెలవుల కోసం ఇక్కడికి వచ్చినట్లు సమాచారం మరోవైపు, ప్రమాదంపై అగ్నిమాపక శాఖ డీజీ నాగిరెడ్డి మీడియాతో మాట్లాడారు. ప్రమాదానికి గల కారణాల్ని వివరించారు. ప్రమాదం జరిగిన బిల్డింగ్ ఎంట్రన్స్‌లో షార్ట్ సర్క్యూట్ ఏర్పడింది. ఇటీవల ఇంటిని చెక్క ప్యానెల్లను ఏర్పాటు చేశారు. షార్ట్‌సర్క్యూట్ వల్ల చెలరేగిన మంటలకు చెక్క మొత్తం కాలి మంటలు వ్యాపించాయి. భారీ ఎత్తున ప్రాణ నష్టం జరిగిందని నాగిరెడ్డి తెలిపారు.

## భారత సైన్యానికి కీలక అధికారాలు
# అప్పగించిన కేంద్ర ప్రభుత్వం

మొదటి పేజి తరువాయి



కొద్ది రోజుల క్రితమే ఆమోదముద్ర వేసినట్లు అధికారులు వెల్లడించారు. ఈ తాజా నిర్ణయం (ఈపీ-6) ద్వారా ఆర్మీ, వైమానిక దళం (ఐఏఎఫ్), నౌకాదళం తమ ఆయుధ నిల్వలను మరింత బలోపేతం చేసుకోవడంతో పాటు, ఖాళీ అయిన వాటిని తిరిగి భర్తీ చేసుకోనున్నాయి. గతంలో తూర్పు లఢఖ్‌లో చైనాతో సైనిక ఘర్షణల సమయంలో తొలి నాలుగు దఫాలుగా, ఉగ్రవాద నిరోధక కార్యకలాపాల కోసం ఐదో దఫా అత్యవసర కొనుగోలు అధికారాలను ప్రభుత్వం మంజూరు చేసింది. ఈ ఆరో విడత అధికారాల కింద, సాయుధ దళాలు సాధారణంగా అనుసరించే సుదీర్ఘమైన సేకరణ ప్రక్రియలకు బదులుగా, వేగవంతమైన పద్ధతిలో ఒక్కొక్కటి రూ.300 కోట్ల విలువైన బహుళ ఒప్పందాలను ఖరారు చేసుకోవచ్చు. ఈ కొనుగోళ్లను మూలధన, రెవెన్యూ పద్దుల కింద చేపట్టే వెసులుబాటు కల్పించారు. "ఒప్పందాలను 40 రోజుల్లోగా ఖరారు చేయాల్సి ఉంటుంది, ఏడాదిలోగా ఆయుధాల డెలివరీ పూర్తి కావాలి. ఈ అధికారాలను త్రివిధ దళాల వైస్ చీఫ్‌లు వినియోగిస్తారు" అని ఓ అధికారి తెలిపారు.

ఈ అత్యవసర అధికారాలతో క్షిపణులు, సుదూర లక్ష్యాలను ఛేదించే ఆయుధాలు, నిఘా మరియు కచ్చితత్వంతో దాడులు చేయగల మందుగుండు సామగ్రి, కమికాజే డ్రోన్లు, డ్రోన్ వ్యతిరేక వ్యవస్థలు వంటి అధునాతన ఆయుధాలను, ఇతర మందుగుండు సామాగ్రిని సాయుధ దళాలు వేగంగా సమకూర్చుకోనున్నాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి కేటాయించిన మొత్తం రక్షణ బడ్జెట్‌లో మూలధన, రెవెన్యూ సేకరణలపై ఒక్కొక్కదానిపై 15% పరిమితి ఉంటుందని తెలుస్తోంది. ఇటీవల పాక్ తో ఘర్షణల సమయంలో భారత వైమానిక దళ విమానాలు కచ్చితమైన దాడుల కోసం రష్యాతో కలిసి భారత్‌లో ఉత్పత్తి చేస్తున్న బ్రహ్మోస్ సూపర్ సోనిక్ క్రూయిజ్ క్షిపణులు, ఇజ్రాయెల్ తయారీ ఎయిర్-టు-గ్రౌండ్ క్రిస్టల్ మేజ్-2, రాంపేజ్ క్షిపణులు, స్పైస్-2000 ప్రెసిషన్ గైడెడ్ బాంబులు, ఫ్రెంచ్ తయారీ స్కాల్ప్ క్రూయిజ్ క్షిపణులు, హామర్ ఎయిర్-టు-గ్రౌండ్ ప్రెసిషన్ గైడెడ్ మందుగుండు సామగ్రిని ఉపయోగించాయి. అలాగే, ఇజ్రాయెల్ తయారీ హారోప్, హార్పీ కమికాజే డ్రోన్లను కూడా ఐఏఎఫ్ ప్రయోగించింది. ఇదే రీతిలో, ఆర్మీ విభాగాలు స్మెర్చ్ వంటి లాంచింగ్ మందుగుండు సామగ్రితో పాటు, ఎక్స్‌కాలిబర్ వంటి 'స్మార్ట్' ఎక్స్‌టెండెడ్ రేంజ్ ఆర్టిలరీ షెల్స్‌ను నిర్దిష్ట లక్ష్యాలపై ప్రయోగించాయి. బహుళస్థాయి గగనతల రక్షణ వ్యవస్థలో భాగంగా, ఇజ్రాయెల్‌తో కలిసి అభివృద్ధి చేసిన బరాక్-8 మధ్యశ్రేణి ఉపరితలం నుంచి గగనతలానికి ప్రయోగించే క్షిపణులు, స్వదేశీ ఆకాశ్ క్షిపణులతో సహా అనేక రకాల ఆయుధాలను సాయుధ దళాలు వినియోగించాయని సమాచారం.

# సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ



హైదరాబాద్: హర్యానా రాష్ట్ర గవర్నర్ బండారు దత్తాత్రేయ నేడు తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిశారు. హైదరాబాద్ జూబ్లీహిల్స్‌లోని ముఖ్యమంత్రి నివాసంలో ఈ సమావేశం జరిగింది. ఈ సందర్భంగా, త్వరలో హైదరాబాద్‌లో నిర్వహించనున్న తన ఆత్మకథ తెలుగు అనువాదం 'ప్రజల కథే నా ఆత్మకథ' పుస్తకావిష్కరణ కార్యక్రమానికి హాజరు కావాల్సిందిగా దత్తాత్రేయ ముఖ్యమంత్రిని ఆహ్వానించారు. సీనియర్ రాజకీయ నాయకుడైన బండారు దత్తాత్రేయ తన రాజకీయ, వ్యక్తిగత జీవితంలోని ముఖ్య ఘట్టాలను వివరిస్తూ ఈ ఆత్మకథను రచించారు. ఈ పుస్తకం ఇప్పటికే హిందీలో 'జనతా కీ కహానీ, మేరీ ఆత్మకథా' పేరుతో విడుదలైంది. ఇటీవల దేశ రాజధాని ఢిల్లీలో ఈ హిందీ పుస్తకావిష్కరణ కార్యక్రమం జరిగింది. ఇప్పుడు తెలుగు పాఠకుల కోసం 'ప్రజల కథే నా ఆత్మకథ' పేరుతో దీనిని తీసుకువస్తున్నారు. హైదరాబాద్‌లో జరగబోయే ఈ తెలుగు పుస్తకావిష్కరణ కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని దత్తాత్రేయ స్వయంగా కలిసి ఆహ్వానించడం ప్రాధాన్యతను సంతరించుకుంది.

# మంత్రివర్గ విస్తరణ ముహూర్తం ప్రకటన..!!

మొదటి పేజి తరువాయి



టీపీసీసీ చీఫ్ వెల్లడి

మంత్రివర్గ విస్తరణపై టీపీసీసీ అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ నెలాఖరులో లేదా జూన్ మొదటి వారంలో మంత్రివర్గ విస్తరణ ఉండే అవకాశం ఉందని అన్నారు. వివిధ సమీకరణాల వల్లే మంత్రివర్గ విస్తరణలో కొంతమేర జాప్యం జరుగుతోందని చెప్పారు. తమ ప్రభుత్వంలో మంత్రులు అందరూ కలిసే ఉన్నారని కావాలనే కొందరు తప్పుడు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. ప్రజలకు ఉన్న అవసరాలు తీర్చడమే తమ ప్రభుత్వం ముందున్న లక్ష్యమని స్పష్టం చేసారు. మంత్రి కొండా సురేఖ చేసిన వ్యాఖ్యలను కావాలనే వక్రీకరించారని ఆగ్రహం వ్యక్తం చేసారు.

టీపీసీసీ కొత్త కార్యవర్గం

సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం చేసిన వారిపై సైబర్ క్రైమ్‌లో కేసు పెడతామని హెచ్చరిం చారు. ఈనెల 26, 27 తేదీల్లో టీపీసీసీ కార్యవర్గం ఖరారయ్యే అవకాశం ఉందని అన్నారు. తెలంగాణలో సీఎం మార్పు ప్రతిపక్షాల తప్పుడు ప్రచారమేనని విమర్శించారు. బీఆర్ఎస్‌లో మూడు ముక్కలాట నడుస్తోందని ఆరోపించారు. మహిళా కాంగ్రెస్ ఆందోళన సర్వ సాధారణం, మహిళలకు కాంగ్రెస్‌లో ఉన్న ప్రాధాన్యం మరే పార్టీలో లేదని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు. ఇక, మంత్రివర్గ విస్తరణ పైన హైకమాండ్ వద్ద ఇప్పటికే చర్చలు జరిగాయి. కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి పేరు పైన రాహుల్ గాంధీ అభ్యంతరం వ్యక్తం చేసినట్లు వార్తలు వచ్చాయి. కాగా, రాజగోపాల్ తో పాటుగా వివేక్ కు పార్టీలో చేరే సమయంలోనే హామీ ఇచ్చిన విషయాన్నినేతలు గుర్తు చేసారు.

వారికి చాన్స్

నిజామాబాద్ నుంచి సుదర్శన్ రెడ్డి పేరు ఖాయంగా కనిపిస్తోంది.అదిలాబాద్ నుంచి గడ్డం వినోద్ కు మంత్రి పదవి ఇస్తారనే ప్రచారం సాగుతోంది. మంచిర్యాల ఎమ్మెల్యే ప్రేమ్ సాగర్ రావు సైతం మంత్రి పదవి పైన ఆశలు పెట్టుకున్నారు. కోమటిరెడ్డి వెంకటరెడ్డి మంత్రిగా ఉండటంతో.. రాజ గోపాల్ కు ఇప్పడే ఛాన్స్ ఇస్తారా లేదా అనేది చూడాలి. రంగారెడ్డి నుంచి మల్ రెడ్డి రంగారెడ్డి, రామ్మోహన్ రెడ్డిలో ఒకరికి మంత్రి పదవి ఖాయమని చెబుతున్నారు. ముదిరాజ్ వర్గానికి మంత్ రివర్గంలో అవకాశం ఇస్తే మహబూబ్ నగర్ కు చెందిన శ్రీహరి పేరు రేసులో ఉంది. ఇక..సీఎం వద్ద పలు కీలక శాఖలు ఉన్నాయి. విద్య, హెూం, గనులు, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ వంటి కీలక శాఖలు ఉన్నాయి. దీంతో..కొత్తగా వచ్చే వారికి ఈ శాఖలు కేటాయిస్తారనే అంచనాలు ఉన్నా...ప్రస్తుతం ఉన్న మంత్రుల్లో కొందరి శాఖల సర్దుబాటు ఉంటుందనే వాదన కాంగ్రెస్ నేతల్లో వినిపిస్తోంది.

# దేశానికి ప్రాతినిధ్యం వహించే అరుదైన అవకాశం దక్కింది

దేశానికి ప్రాతినిధ్యం వహించడానికి వచ్చిన అరుదైన అవకాశంగా, గౌరవంగా భావిస్తున్నా

రాజమహేంద్రవరం: ఉగ్రవాదులకు అండగా నిలబడుతూ భారత్‌పై విషం చిమ్ముతున్న పాకిస్థాన్ కుతంత్రాలను అంతర్జాతీయ వేదికపై ఎండగట్టేందుకు కేంద్రం ఏర్పాటు చేసిన బృందాల్లో ఏపీ భాజపా అధ్యక్షురాలు, ఎంపీ పురందేశ్వరికి చోటు కల్పించారు. పహల్గామ్ ఘటన నేపథ్యంలో భారత్ చేపట్టిన ఆపరేషన్ సిందూర్ గురించి ప్రపంచదేశాలకు వివరించడానికి భారత్ దౌత్య యుద్ధం ప్రారంభించిన సంగతి తెలిసిందే. ఇందులో భాగంగా 33 దేశాల రాజధానులకు వెళ్లేందుకు వివిధ పార్టీలకు చెందిన మొత్తం 59 మందితో ఏడు అఖిలపక్ష బృందాలను కేంద్రం ఏర్పాటు చేసింది. ఇందులో భాగంగా యుకే, ఫ్రాన్స్, జర్మనీ, ఈయూ, ఇటలీ, డెన్మార్క్ దేశాల్లో పర్యటించే ఎనిమిది మంది సభ్యుల బృందంలో ఎంపీ పురందేశ్వరి ఉన్నారు. ఈ బృందానికి భాజపా సీనియర్ నేత, ఎంపీ రవిశంకర్ ప్రసాద్ నాయకత్వం వహిస్తారు. పహల్గామ్ ఉగ్రదాడిలో 26 మంది సామాన్యులు ప్రాణాలు కోల్పోవడం, అందుకు ప్రతిగా భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్', పాక్ ఆక్రమిత కశ్మీర్‌లో ఉగ్రవాదం గురించి వారు వివరిస్తారు. అనేక సంవత్సరాలుగా భారతదేశాన్ని దెబ్బతీసేందుకు ఉగ్రవాదాన్ని ప్రోత్సహిస్తోన్న పాకిస్థాన్ బుద్ధిని ప్రపంచం ముందు బయటపెట్టడానికి, మనదేశంపై పాకిస్థాన్ చేస్తున్న దుష్ప్రచారాన్ని ఎండగట్టడానికి ఏర్పాటుచేసిన అఖిలపక్ష బృందంలో తనకు చోటు దక్కడం ఆనందంగా ఉందని ఎంపీ పురందేశ్వరి ఒక ప్రకటనలో తెలిపారు. ఉగ్రవాదులను ఎదుర్కొని ప్రాణాలు కోల్పోయిన వీర జవాన్లకు, పౌరులకు నివాళులు అర్పించడానికి ఇదొక చిన్న మార్గమని ఆమె పేర్కొన్నారు. దేశానికి ప్రాతినిధ్యం వహించడానికి వచ్చిన అరుదైన అవకాశంగా, గౌరవంగా భావిస్తున్నానని ఆమె చెప్పారు.

# జూలూరుపాడు లో సురక్ష హాస్పిటల్ మెగా హెల్త్ క్యాంప్ విజయవంతం



జూలూరుపాడు, (నేటి శుభోదయ): మండల కేంద్రమైన జూలూరుపాడు లో సాయి ఎక్సెలెంట్ స్కూల్ ఆధ్వర్యంలో ఖమ్మం సురక్ష హాస్పిటల్ వారు మెగా హెల్త్ క్యాంప్ ద్వారా 450 మంది పేద కుటుంబాలకు చెందిన నిరుపేదలకు వైద్య పరీక్షలు నిర్వహించి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆర్థోపెడిక్ డాక్టర్ తక్కలపల్లి వరుణ్, కన్సల్టెంట్ ఫిజీషియన్ డాక్టర్ రుద్ర గౌతమ్ రమేష్ మాట్లాడుతూ ఆరోగ్యం వంతులుగా జీవించాలి అనే లక్ష్యంతో ఖమ్మం సురక్ష హాస్పిటల్ ఆధ్వర్యంలో గ్రామీణ పేద కుటుంబాలకు చెందిన నిరుపేదలకు వైద్య సేవలు అందించే లక్ష్యంగా తమ కృషి నిరంతరం కొనసాగుతుందని వారు తెలిపారు. ఆరోగ్య సేవలను ప్రజలు అందుకొని ఆరోగ్యవంతులుగా జీవించాలని వారు పేర్కొన్నారు. ఈ హెల్త్ క్యాంప్ లో ఎమ్మెస్ డాక్టర్ అనిల్ కుమార్, ఈఎన్ టి డాక్టర్ ఎల్ అప్పి రెడ్డి, డాక్టర్ భరత్ కుమార్, సాయి ఎక్సెలెంట్ స్కూల్ కరస్పాండెంట్ అరే భోయిన హుస్సేన్, సాయి ఎక్సెలెంట్ స్కూల్ ప్రిన్సిపాల్ కె.పి, ఆర్ఎంపి ప్రవర్తి, సిహెచ్ గోపీకృష్ణ, సాయి ఎక్సలెంట్ స్కూల్ డైరెక్టర్ శివ కుమారి, ఉపాధ్యాయులు నవీన, నవ్య, ప్రశాంతి, నాగరాజు ,సత్యవతి, శాంతమ్మ ,పావని ,వి సరిత ,కళ్యాణి, కొణిజర్ల మాజీ జడ్పిటిసి సభ్యులు దొండపాటి రమేష్, సిపిఐ మండల కార్యదర్శి గుండె పిన్ని వెంకటేశ్వర్లు, ఏ ఐ వై ఎఫ్ జిల్లా నాయకులు ఎస్.కె చాంద్ పాషా, జిల్లా రైతు సంఘం నాయకులు ఎల్లంకి మధు, సురక్ష హాస్పిటల్ మేనేజర్ సైదులు, పి ఆర్ ఓ సునీల్, సిబ్బంది ఉమా, రేష్మ, మాధురి, తేజ, సందీప్, ప్రేమ్ తదితరులు పాల్గొన్నారు.



## పెనుగొండ పీఠాధిపతి శ్రీ బాలా స్వామి ఆశీర్వాదం పొందిన రాచూరి సాయి దంపతులు



నేటి శుభోదయ (ఏపీ బ్యూరో చంద్ర) ( కనిగిరి /పామూరు): రాష్ట్రంలో ప్రసిద్ధిగాంచిన ఆర్యవైశ్యుల కులదేవత శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయం పెనుగొండ పీఠాధిపతి శ్రీ బాలాస్వామి పామూరు పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయం శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులు రాచూరి సాయి దంపతులు శ్రీ బాలాస్వామి ఆశీర్వాదం పొందారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సోదరీ సోదరీమణులు పాల్గొన్నారు

## శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయమును సందర్శించిన పెనుగొండ పీఠాధిపతి శ్రీ బాలాస్వామి



నేటి శుభోదయ( ఏపీ బ్యూరో చంద్ర) ( కనిగిరి పామూరు): రాష్ట్రంలో ప్రసిద్ధిగాంచిన పుణ్యక్షేత్రం





ఆర్యవైశ్యుల కులదేవత శ్రీ వాసవి కన్యకాపరమేశ్వరి ఆలయ పీఠాధిపతి శ్రీ బాలాస్వామి శనివారం పామూరు పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయమును సందర్శించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ అధ్యక్షులు కోట నరసింహారావు ఆధ్వర్యంలో శ్రీ బాలా స్వామికి ఆలయ మర్యాదలతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో పామూరు పట్టణ ఆర్యవైశ్యులు, ఆర్యవైశ్య సంఘం కమిటీ సభ్యులు పాల్గొన్నారు

## మంచినీటి బోర్ ను, చలివేంద్రాన్ని ప్రారంభించిన టిడిపి రాష్ట్ర కార్యదర్శి కోటపాటి





నేటి శుభోదయ( ఏపీ బ్యూరో చంద్ర) ( కనిగిరి /పామూరు): బొట్లగూడూరు పంచాయతీ పరిధి లోని రంగస్వామి పాకాల గ్రామంలో ఇంటింటి కొళాయి కార్యక్రమంలో భాగంగా మంచినీటి బోర్ ను, కేజేఆర్ ఫౌండేషన్ తరపున వడ్డగూడ గ్రామంలో తన సొంత నిధులతో చలివేంద్రాన్ని ప్రారంభించిన టిడిపి రాష్ట్ర కార్యదర్శి, ప్రముఖ పారిశ్రామికవేత్త కోటపాటి జనార్దన్ రావు. ఈ కార్యక్రమంలో పువ్వాడి వెంకటేశ్వర్లు, యారవ శ్రీనివాసులు, అడుసుమల్లి ప్రభాకర్ చౌదరి, ఎంపీడీవో ఎల్ బ్రహ్మయ్య,ఈవో పి ఆర్ డి జివి అరవింద రెడ్డి పలువురు కూటమినేతలు గ్రామస్తులు పాల్గొన్నారు

## పెనుగొండ పీఠాధిపతి శ్రీ బాలా స్వామి ఆశీర్వాదం పొందిన పందిటి హరీష్



నేటి శుభోదయ (ఏపీ బ్యూరో చంద్ర) ( కనిగిరి /పామూరు): రాష్ట్రంలో ప్రసిద్ధిగాంచిన ఆర్యవైశ్యుల కులదేవత శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయం పెనుగొండ పీఠాధిపతి శ్రీ బాలాస్వామి పామూరు పట్టణంలోని శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయం శనివారం సందర్శించారు. ఈ సందర్భంగా పట్టణ ఆర్యవైశ్య ప్రముఖులు పందిటి హరీష్ శ్రీ బాలాస్వామి ఆశీర్వాదం పొందారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సోదరీ సోదరీమణులు పాల్గొన్నారు

# వివిధ షెడ్యూల్డ్ కుల సంఘాలకు చెందిన తీవ్ర ఆందోళన చెందుతున్న వ్యక్తులు మరియు గర్వించదగ్గ సభ్యులుగా, మీ విస్తృత ప్రభావవంతమైన వేదికలు

చేవెళ్ల నియోజకవర్గం మే 18 (నేటి శుభోదయ):
గూగుల్ శోధన ఇంజిన్, ప్రింట్ మీడియా,
ఎలక్ట్రానిక్ మీడియా మరియు సోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లు.
హైదరాబాద్.
డియర్ సర్/మేడమ్,

వివిధ షెడ్యూల్డ్ కుల సంఘాలకు చెందిన తీవ్ర ఆందోళన చెందుతున్న వ్యక్తులు మరియు గర్వించదగ్గ సభ్యులుగా, మీ విస్తృత ప్రభావవంతమైన వేదికలు మరియు ప్రచురణలలో మా ప్రజల ప్రాతినిధ్యం గురించి నిరంతర మరియు లోతైన ముఖ్యమైన సమస్యను పరిష్కరించడానికి మేము ఈ రోజు మీకు వ్రాస్తున్నాము. షెడ్యూల్డ్ కులాలకు చెందిన వ్యక్తులు అద్భుతమైన మైలురాళ్ళు సాధించినప్పుడు, గణనీయమైన గుర్తింపును పొందినప్పుడు లేదా వారి కష్టపడి సంపాదించిన విజయాల కోసం వార్తల్లో ప్రముఖంగా కనిపించినప్పుడు, వారు అధికంగా మరియు తరచుగా ప్రత్యేకంగా 'దళిత' అనే సాధారణీకరించిన పదం ద్వారా గుర్తించబడతారని మేము పదే పదే మరియు నిరుత్సాహపరిచే నోటీసుకు వచ్చాము. ఈ ప్రబలమైన ఆచారం, బహుశా మన సంఘాలు ఎదుర్కొంటున్న ఉపాంతీకరణ యొక్క చారిత్రక సందర్భాన్ని గుర్తించడానికి ఉద్దేశించినప్పటికీ, అనుకోకుండా మరియు విచారకరంగా మన విభిన్న వ్యక్తిగత సంఘాల యొక్క విభిన్న గుర్తింపులు, అంతర్గత ఆత్మగౌరవం మరియు కీలకమైన సామాజిక గుర్తింపును దెబ్బతీస్తుంది. ఇతర కుల సమూహాల నుండి వచ్చిన వ్యక్తులు సమానమైన స్థాయిలో విజయం లేదా గుర్తింపు పొందినప్పుడు వారు ప్రాతినిధ్యం వహించే విధానంలో స్పష్టమైన మరియు స్పష్టమైన వ్యత్యాసాన్ని మేము గమనించాము. వారు బ్రాహ్మణ, క్షత్రియ, బనియా, యాదవ్ లేదా మరే ఇతర కులంగా గుర్తించినా, వారి నిర్దిష్ట కుల అనుబంధాలను క్రమం తప్పకుండా ప్రస్తావించడం, అన్వేషించడం మరియు వారి నేపథ్యానికి సంబంధించిన అంశంగా పరిగణించడం జరుగుతుంది. ఇది విలువైన సందర్భాన్ని అందిస్తుంది మరియు వారి ప్రత్యేక సామాజిక-సాంస్కృతిక వారసత్వాన్ని గుర్తిస్తుంది. అందువల్ల, షెడ్యూల్డ్ కులాల వ్యక్తులకు ఈ ప్రాథమిక మర్యాద, ఖచ్చితత్వం మరియు గౌరవం స్థిరంగా మరియు సమానంగా ఎందుకు అందించబడటం లేదని మేము గణనీయమైన ఆందోళనతో అడుగుతున్నాము? జస్టిస్ బి. ఆర్. గవాయి ఇటీవల సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తిగా గౌరవనీయమైన స్థానానికి ఎదిగిన ఉన్నతీకరణ ఈ లోతుగా పాతుకుపోయిన సమస్యకు ముఖ్యంగా హృదయపూర్వకమైన మరియు దృష్టాంత ఉదాహరణగా పనిచేస్తుంది. చారిత్రాత్మకంగా ముఖ్యమైన మరియు సాంస్కృతికంగా గొప్ప మహర్ సమాజానికి చెందిన వ్యక్తి అని స్పష్టంగా తెలిసినప్పటికీ, బౌద్ధుడిగా అతని వ్యక్తిగత గుర్తింపు ఉన్నప్పటికీ, అనేక ప్రముఖ మీడియా సంస్థలు మరియు సెర్చ్ ఇంజన్ ఫలితాలు ప్రధానంగా మరియు పదేపదే అతని గుర్తింపును కేవలం 'దళితుడు'గా హైలైట్ చేశాయి. సామాజిక న్యాయం మరియు సమానత్వం కోసం జరుగుతున్న ఉద్యమాలలో 'దళిత' అనే పదం యొక్క చారిత్రక మరియు సామాజిక-రాజకీయ ప్రాముఖ్యతను మనం పూర్తిగా అంగీకరిస్తున్నప్పటికీ, ఈ నిర్దిష్ట సందర్భంలో దాని ప్రత్యేకమైన మరియు ప్రధానమైన ఉపయోగం మహర్ సమాజం యొక్క ప్రత్యేక గుర్తింపు మరియు అమూల్యమైన వారసత్వాన్ని సమర్థవంతంగా తుడిచివేస్తుంది – ముఖ్యంగా భారతరత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ దార్శనిక నాయకత్వంలో లోతైన సామాజిక సంస్కరణ మరియు గణనీయమైన మేధో సహకారాల విశిష్ట చరిత్ర కలిగిన సమాజం. అతని నిర్దిష్ట సమాజ అనుబంధాన్ని నిరంతరం విస్మరించడం మరియు గుర్తించడంలో విఫలమవడం అంటే నిస్సందేహంగా అతని అద్భుతమైన విజయాలను రూపొందించిన ప్రత్యేకమైన ప్రయాణం, నిర్దిష్ట నేపథ్యం మరియు విభిన్న సామాజిక-సాంస్కృతిక సందర్భాన్ని తిరస్కరించలేని విధంగా తగ్గించడం. ఇది ఏ విధంగానూ వివిక్త లేదా అరుదైన సంఘటన కాదు. విద్యారంగంలో, ఉత్సాహభరితమైన కళల ప్రపంచం, క్రీడారంగంలో, రాజకీయాలలో కీలకమైన రంగంలో లేదా మన ప్రజలు చెప్పుకోదగ్గ ఎత్తులు సాధించే ఏ ఇతర రంగంలోనైనా –



వివిధ రంగాలలో – ప్రజలకు అందించే ప్రాథమిక మరియు తరచుగా ఏకైక గుర్తింపు 'దళిత' అనే సాధారణ పదం అవుతుంది. అణచివేత కుల వ్యవస్థకు వ్యతిరేకంగా చారిత్రక పోరాటం యొక్క బరువును తిరస్కరించలేని విధంగా మోస్తున్న ఈ విస్తృత లేబుల్, వారి వ్యక్తిగత సంఘాలను మరియు విజయానికి వారి ప్రత్యేకమైన ప్రయాణాలను నిర్వచించే నిర్దిష్ట సామాజిక, సాంస్కృతిక మరియు చారిత్రక సందర్భాన్ని తెలియజేయడంలో ప్రాథమికంగా విఫలమవుతుంది. ఇది విచారకరంగా ఒక సజాతీయ మరియు అస్పష్టమైన చిత్రాన్ని సృష్టిస్తుంది, ఇక్కడ ప్రతి దాని స్వంత ప్రత్యేక చరిత్ర మరియు సహకారాలతో విభిన్న గుర్తింపుల యొక్క శక్తివంతమైన మరియు గొప్పగా ఆకృతి చేయబడిన వస్త్రం ఉంది. 'దళిత'ను ప్రాథమిక గుర్తింపుగా విస్తృతంగా మరియు తరచుగా ప్రత్యేకంగా ఉపయోగించడం వల్ల మన సంఘాలు మరియు వ్యక్తులపై అనేక స్పష్టమైన హానికరమైన ప్రభావాలు ఉన్నాయి:‿ నిర్దిష్ట గుర్తింపు యొక్క క్షీణత: ఈ ఆచారం ప్రత్యేకమైన కుల పేర్లను మరియు వాటితో ముడిపడి ఉన్న గొప్ప, తరచుగా శతాబ్దాల నాటి వారసత్వాన్ని సమర్థవంతంగా కప్పివేస్తుంది. ఇది షెడ్యూల్డ్ కులాల వర్గాల విభిన్న రచనలు, విభిన్న చరిత్రలు మరియు ప్రత్యేక సాంస్కృతిక గుర్తింపుల యొక్క ముఖ్యమైన గుర్తింపును అడ్డుకుంటుంది. ‿ ఆత్మగౌరవం మరియు సామాజిక గుర్తింపుకు ఆటంకం: వ్యక్తులు నిరంతరం ఒకే, సాధారణీకరించిన లేబుల్‌కు తగ్గించబడినప్పుడు, వారి వ్యక్తిగత మరియు సామూహిక గుర్తింపుకు అంతర్భాగంగా ఉన్న వారి నిర్దిష్ట సమాజ అనుబంధాల కోసం గుర్తింపు మరియు గౌరవం పొందే వారి ప్రాథమిక హక్కును ఇది గణనీయంగా అడ్డుకుంటుంది. ఇది అనుకోకుండా విస్తృత సమాజంలో నిరంతరం 'ఇతర' లేదా వేరుగా ఉన్న భావనను శాశ్వతం చేస్తుంది, వారి స్వంతం మరియు స్వీయ-విలువ అనే భావాన్ని దెబ్బతీస్తుంది. సామాజిక దూరాన్ని బలోపేతం చేయడం: చారిత్రాత్మకంగా ఉపాంతీకరణ మరియు వివక్షతో ముడిపడి ఉన్న పదాన్ని స్థిరంగా ఉపయోగించడం ద్వారా, మీడియా మరియు సెర్చ్ ఇంజన్లు అనుకోకుండా సామాజిక దూరం యొక్క భావాన్ని బలోపేతం చేస్తాయి మరియు మన వ్యక్తిగత సంఘాల యొక్క విభిన్న గుర్తింపుల పట్ల నిజమైన అవగాహన, సానుభూతి మరియు గౌరవాన్ని పెంపొందించడానికి బదులుగా ప్రతికూల స్టీరియోటైప్‌లను శాశ్వతం చేస్తాయి. సరికాని మరియు అసంపూర్ణ ప్రాతినిధ్యం: ఈ విధానం షెడ్యూల్డ్ కులాలలో ఉన్న గొప్ప సామాజిక వైవిధ్యం యొక్క ఖచ్చితమైన మరియు సమగ్ర చిత్రాన్ని అందించడంలో విఫలమవుతుంది. ఇది ఈ సంఘాల యొక్క ఏకశిలా మరియు అతి సరళీకృత అవగాహనకు దారితీస్తుంది, ప్రతి ఒక్కరి ప్రత్యేక సవాళ్లు మరియు విజయాలను అస్పష్టం చేస్తుంది. ప్రాతినిధ్యంలో నిజమైన సమానత్వం షెడ్యూల్డ్ కులాల నుండి వచ్చిన వ్యక్తుల నిర్దిష్ట కుల గుర్తింపులు ప్రాముఖ్యతను సాధించినప్పుడు లేదా బహిరంగ చర్చలో ప్రదర్శించబడినప్పుడు అన్ని ఇతర కుల సమూహాల నుండి వచ్చిన వారి మాదిరిగానే గుర్తింపు, దృశ్యమానత మరియు గౌరవాన్ని పొందాలని నిస్సందేహంగా కోరుతుందని మేము గట్టిగా నమ్ముతున్నాము. మా సంఘాలు మరియు వ్యక్తుల గురించి సమాచారాన్ని ప్రదర్శించే విధానంలో ప్రాథమిక మార్పును మేము తీవ్రంగా కోరుకుంటున్నాము – చారిత్రక అన్యాయం యొక్క భాగస్వామ్య అనుభవాలను మరియు మా విభిన్న వ్యక్తిగత సంఘాల యొక్క విభిన్నమైన, అమూల్యమైన గుర్తింపులను శ్రద్ధగా గుర్తించే మార్పు. ఇంకా, గూగుల్ వంటి అంతర్జాతీయ సెర్చ్ ఇంజన్లు 'దళిత' అనే పదాన్ని ప్రాధాన్యతనిస్తూ, ప్రధానంగా నిర్దిష్ట కుల గుర్తింపులను సమర్థవంతంగా కప్పివేసే మరియు తుడిచిపెట్టే విధంగా ఉపయోగించడం ద్వారా ప్రపంచవ్యాప్తంగా కృత్రిమ 'కుల వివక్ష'ను కొనసాగించే అవకాశం గురించి మేము తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నాము. ఇది భారతీయ సమాజం యొక్క ప్రపంచ అవగాహనకు దారితీస్తుంది, ఇది క్లిష్టమైన సూక్ష్మభేదం లేనిది, షెడ్యూల్డ్ కులాలలోని గొప్ప వైవిధ్యాన్ని గుర్తించడంలో విఫలమవుతుంది మరియు హానికరమైన స్టీరియోటైప్‌లను బలోపేతం చేస్తుంది. కాబట్టి, ఈ లోతుగా సమస్యాత్మకమైన పద్ధతిని సరిదిద్దడానికి తక్షణ మరియు నిర్దిష్ట చర్యలు తీసుకోవాలని మేము మిమ్మల్ని తక్షణమే కోరుతున్నాము. మేము అధికారికంగా మరియు గౌరవంగా ఈ కీలకమైన చర్యలను అభ్యర్థిస్తున్నాము: గూగుల్ సెర్చ్ ఇంజన్: షెడ్యూల్డ్ కులాల వ్యక్తుల నిర్దిష్ట కుల అనుబంధాలను ప్రాధాన్యతనిస్తూ మరియు ప్రముఖంగా ప్రదర్శించడానికి మీ అల్గోరిథంలు మరియు సమాచార పునరుద్ధరణ ప్రక్రియలను సవరించాలని మేము మిమ్మల్ని వేడుకుంటున్నాము, ముఖ్యంగా వారి ముఖ్యమైన విజయాలు, ముఖ్యమైన రచనలు మరియు ప్రముఖ పాత్రలను నివేదించేటప్పుడు. ప్రింట్ మీడియా మరియు ఎలక్ట్రానిక్ మీడియా: షెడ్యూల్డ్ కులాలకు చెందిన వ్యక్తుల నిర్దిష్ట కుల పేర్లను స్థిరంగా ఉపయోగించమని, అవసరమైన సందర్భాన్ని అందించడానికి మరియు ఖచ్చితమైన ప్రాతినిధ్యాన్ని నిర్ధారించుకోవడానికి విలేకరులు, సంపాదకులు మరియు నిర్మాతలను స్పష్టంగా ప్రోత్సహించే సమగ్ర సంపాదకీయ మార్గదర్శకాలను అభివృద్ధి చేయాలని మేము మిమ్మల్ని గట్టిగా కోరుతున్నాము. సామాజిక న్యాయం, చారిత్రక సందర్భం మరియు వివక్ష యొక్క సామూహిక అనుభవాల యొక్క విస్తృత సమస్యలను చర్చించడానికి 'దళిత' అనే పదం సంబంధితంగా ఉన్నప్పటికీ, నిర్దిష్ట కులం తెలిసిన మరియు సంబంధితమైన వ్యక్తి యొక్క ఏకైక గుర్తింపుగా దీనిని ఉపయోగించకూడదుసోషల్ మీడియా ప్లాట్‌ఫారమ్‌లు: వ్యక్తులు వారి నిర్దిష్ట కుల గుర్తింపులతో ఖచ్చితంగా గుర్తించడానికి మరియు మీ ప్లాట్‌ఫారమ్‌లలో ఈ గుర్తింపుల గౌరవప్రదమైన మరియు ఖచ్చితమైన ప్రాతినిధ్యాన్ని చురుకుగా ప్రోత్సహించడానికి స్పష్టమైన లక్షణాలు మరియు సమాజ మార్గదర్శకాలను అమలు చేయాలని మేము అభ్యర్థిస్తున్నాము. షెడ్యూల్డ్ కులాలకు చెందిన వారితో సహా అన్ని వ్యక్తుల నిర్దిష్ట కుల గుర్తింపులను గుర్తించడం మరియు గౌరవించడం కేవలం ఖచ్చితత్వానికి సంబంధించిన విషయం కాదని మేము గట్టిగా విశ్వసిస్తున్నాముబీ ఇది నిజంగా సమానమైన, న్యాయమైన మరియు సమ్మిళిత సమాజాన్ని పెంపొందించడానికి ఒక ప్రాథమిక అవసరం. ఇది ఆత్మగౌరవాన్ని నిలబెట్టడం, ఖచ్చితమైన ప్రాతినిధ్యాన్ని నిర్ధారించడం మరియు మన దేశం యొక్క గొప్ప మరియు బహుముఖ వైవిధ్యాన్ని జరుపుకోవడం. ఈ క్లిష్టమైన సమస్యకు సత్వర మరియు సానుకూల ప్రతిస్పందనను మేము ఆసక్తిగా ఎదురుచూస్తున్నాము మరియు మీ ప్రభావవంతమైన వేదికలలో షెడ్యూల్డ్ కులాల వ్యక్తుల యొక్క మరింత సమానమైన, ఖచ్చితమైన మరియు గౌరవప్రదమైన చిత్రణను నిర్ధారించే దిశగా కాంక్రీటు మరియు అర్థవంతమైన దశలను చూడటానికి ఎదురుచూస్తున్నాము. భవదీయులు, మాలా రవీందర్ బౌద్ధ నాగ అధ్యక్షులు సమతా సైనిక్ దళ్ – తెలంగాణ రాష్ట్రం సంప్రదింపు నం: 9441352365

చిరునామా: ప్లాట్ నం.72, సురభి ఎస్టేట్,
భారత్ పెట్రోల్ బంక్ వెనుక,
చిల్కూర్ బాలాజీ టెంపుల్ రోడ్, చిల్కూర్,
మొయినాబాద్, రంగారెడ్డి జిల్లా తెలంగాణ రాష్ట్రం

# చలివేంద్రం ప్రారంభించిన ఇంచార్జ్ ఈవో పి ఆర్ డి జివి అరవింద రెడ్డి




నేటి శుభోదయ ( ఏపీ బ్యూరో చంద్ర) ( పామూరు/ కనిగిరి): వేసవి కాలం దృష్ట్యా పామూరు మండల మరియు పట్టణ ప్రజలకు దాహార్తిని తీర్చేందుకు చలివేంద్రాలను పామూరు గ్రామపంచాయతీ కార్యదర్శి ఇన్చార్జిఒపిఆర్డి జీవీ అరవింద రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పట్టణ ప్రజలకు మౌలిక వసతులు కల్పించడంలో గ్రామపంచాయతీ ముందుంటుందని ఆమె అన్నారు. ఇప్పటికే శానిటేషన్, కాలువల పరిశుభ్రత, మంచినీటి సౌకర్యం పూర్తిస్థాయిలో అందిస్తున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు టిడిపి నాయకులు, పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు

## గ్రామ పంచాయితీ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తా

ఇంఛార్జ్ పంచాయితీ కార్యదర్శి గుంటుపల్లి.గోపీ శ్రీనివాస్



నేటి శుభోదయ (ఏపీ బ్యూరో చంద్ర) ( వింజమూరు/ ఉదయగిరి): గ్రామ పంచాయితీని మరింతగా అభివృద్ధి పథంలో నడిపించే దిశగా నిరంతరం శక్తి వంచన లేకుండా కృషి చేస్తానని వింజమూరు పంచాయితీ ఇంఛార్జ్ ఎగ్జిక్యూటివ్ అధికారి గుంటుపల్లి గోపీ శ్రీనివాస్ పేర్కొన్నారు.ఇప్పటివరకు ఇక్కడ పని చేస్తున్న శివకుమార్ గతంలో వేరే మండలంలో పనిచేస్తున్న సమయంలో ఎదుర్కొన్న పలు ఆరోపణలతో సస్పెండ్ అయిన విషయం అందరికీ తెలిసిందే.ఈ నేపథ్యంలో స్థానిక మండల పరిషత్ అభివృద్ధి అధికారి కార్యాలయంలో ఈఓపీఆర్డీగా విధులు నిర్వహిస్తున్న గోపీ శ్రీనివాస్ జిల్లా ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు వింజమూరు మేజర్ గ్రామ పంచాయితీ కార్యదర్శిగా అదనపు బాధ్యతలను చేపట్టారు.ఈ క్రమంలో సర్పంచ్ నల్లగొండ్ల సుజన,జూనియర్ అసిస్టెంట్ శ్రీనివాసులు మరియు కార్యాలయం సిబ్బంది గోపీ శ్రీనివాస్ కు అభినందనలతో కూడిన శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ సందర్భంగా ఇంఛార్జ్ ఈఓ గోపీ శ్రీనివాస్ మాట్లాడుతూ గ్రామ పంచాయితీ పరిధిలో శానిటేషన్,తాగునీటి వనరులు,విద్యుత్ సౌకర్యాలు, అంతర్గత రోడ్లు,డ్రైనేజీ తదితర మౌళిక సౌకర్యాలపై ప్రధానంగా దృష్టిని కేంద్రీకరించడం జరుగుతుందన్నారు.గ్రామాన్ని స్వచ్ఛత వైపు నడిపిస్తామన్నారు. ఇందులో భాగంగా ప్రతి ఒక్కరూ కూడా ఇప్పటికే గ్రామ పంచాయితీ అందజేసి ఉన్న డస్ట్ బిన్ లలో తడిచెత్త పొడి చెత్తలను వేరుచేసి ప్రతినిత్యం ఆయా ప్రాంతాలకు విచ్చేసే హరిత రాయబారులకు అందించిన పక్షంలో వాటిని యార్డుకు తరలిస్తామన్నారు.అదే విధంగా గ్రామ పంచాయితీ అభివృద్ధికి ప్రధాన ఆదాయ వనరుగా భావించే ఇంటి పన్నులను ప్రజలు సకాలంలో చెల్లించి పంచాయితీ అభ్యున్నతికి తోడ్పాటును అందించాలని విజ్ఞప్తి చేశారు.సర్పంచ్ మరియు గ్రామ నేతలను సమన్వయం చేసుకుంటూ సిబ్బంది సహాయ సహకారములతో గ్రామ పంచాయితీని అభివృద్ధి రంగంలో అగ్రశ్రేణిగా తీర్చిదిద్దేందుకు పాటు పడతానని ఇంఛార్జ్ ఈఓ గోపీ శ్రీనివాస్ తెలియజేశారు.

# చలివేంద్రాలు, వైద్య శిబిరాలు ప్రారంభించిన అధికారులు, టిడిపి నాయకులు








నేటి శుభోదయ ( ఏపీ బ్యూరో చంద్ర) ( కనిగిరి /పామూరు): స్వచ్ఛ ఆంధ్ర స్వర్ణాంధ్ర కార్యక్రమంలో భాగంగా మూడవ శనివారం పామూరు మండలంలోని అన్ని గ్రామ పంచాయతీల్లో శానిటేషన్, చలివేంద్రాలు, వైద్య శిబిరాలను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో ఎల్ బ్రహ్మయ్య, మండల ప్రత్యేక అధికారి బి శ్రీనివాసరావు, ఇంచార్జ్ ఈవో పి ఆర్ డి జి వి అరవిందరెడ్డి, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ యాదాల రమేష్, పామూరు మండల టిడిపి అధ్యక్షులు పువ్వాడి వెంకటేశ్వర్లు, కనిగిరి ఏఎంసీ చైర్మన్ యారవ రమా శ్రీనివాస్, టిడిపి సీనియర్ నాయకులు సయ్యద్ అమీర్ బాబు,బిజెపి అధ్యక్షులు కొండిశెట్టి రమణయ్య, స్వయంకృషి సేవా సంస్థ అధ్యక్షులు షేక్ నాయబ్ రసూల్, టిడిపి నాయకులు కోటిరెడ్డి, పందిటి హరీష్, పంచాయతీ కార్యదర్శి నాగేశ్వరరావు, జూనియర్ అసిస్టెంట్ రత్నకుమార్,బిల్ కలెక్టర్ కృష్ణవేణి,ఓగూరి ఏడుకొండలు, ఎన్ సాంబయ్య, ఎంపీడీవో కార్యాలయ సిబ్బంది, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# మరుగుదొడ్లు నిర్మించండి మహాప్రభో

## వేడుకుంటున్న మహిళలు



నేటి శుభోదయ( ఏపీ బ్యూరో చంద్ర) ( ఉదయగిరి/నెల్లూరు) : నియోజకవర్గ కేంద్రమైన ఉదయగిరిలోని ప్రభుత్వ కార్యాలయాల సముదాయంలో మరుగుదొడ్లు నిర్మించండి మహాప్రభో అంటూ ప్రజలు అధికారులను పాలకులను వేడుకుంటున్నారు. సబ్ రిజిస్టార్ కార్యాలయం, సబ్ ట్రెజరీ కార్యాలయం, తాసిల్దార్ కార్యాలయం, భారత్ సంచార్ నిగం లిమిటెడ్ కార్యాలయం ఇన్ని కార్యాలయాల సముదాయంలో మరుగుదొడ్లు లేకపోవడం అత్యంత దారుణమైన విషయమని ప్రజలు అంటున్నారు. ప్రతినిత్యం 200 మందికి పైచిలుకు ఈ కార్యాలయాలను సందర్శిస్తూ ఉంటారు వారిలో సగాని కి పైగా మహిళలు కూడా ఉంటారు. పాఠశాలల ప్రారంభ సమయంలో అనేక ధృవపత్రాల కోసం విద్యార్థులు సైతం తాసిల్దార్ కార్యాలయానికి వందల సంఖ్యలో వస్తారు. అత్యవసరగా కాలకృత్యాలు తీర్చుకోవాలంటే ఎక్కడికి వెళ్లాలో అర్థం కాని పరిస్థితి. బస్టాండులో ఉన్న పంచాయతీ మరుగుదొడ్లు కూడా కొన్ని సందర్భాలలో మూసి ఉంచటంతో బాత్రూం కి వెళ్లాలంటే యుద్ధం చేయాల్సినంత పని ఏర్పడుతుంది. మహిళల ఆత్మ గౌరవాన్ని దృష్టిలో ఉంచుకొని పాలకులు అధికారులు తక్షణం స్పందించి మరుగుదొడ్ల నిర్మాణానికి శ్రీకారం చుట్టాలని ప్రజలు కోరుతున్నారు.

## పేదింటి ఆడపడుచు వివాహానికి ఆర్థిక సాయం అందించారు

### మంచాల వ్యవసాయ సహకార సంఘం చైర్మన్ వెదిరె హన్మంత్ రెడ్డి



ఇబ్రహీంపట్నం మే 18 (నేటి శుభోదయ): మంచాల.మండలం.ఆరుట్ల గ్రామంలో.నీరు.పెద్ది కుటుంబానికి చెందిన.గిరమోని. సుగుణమ్మ.కూతురు.వివాహానికి 5000వేల. రూపాయలు. ఆర్థిక. సాయం. చేసిన.మంచాలవ్యవసాయ.సహకార.సంఘం. చైర్మన్.వెదిరె.హన్మంత్.రెడ్డి. నగదును.గిరమోని. సుగుణమ్మకు. అందజేసిన.కాంగ్రెస్ పార్టీ.మంచాల.మండలంకిసాన్ సెల్.అధ్యక్షుడు.కావాలి.బుగ్గ రాములు. ముదిరాజ్. ఆరుట్ల.మాజీ ఎంపీటీసీ.కావాలి.శ్రీనివాస్.ముదిరాజ్.సీనియర్.నాయకులు.మాధగోని జంగయ్య. గౌడ్.ఈ. కార్యక్రమంలో. బి.జె.పి.పార్టీ.మంచాల.మండలం అధ్యక్షుడు.సుకం.రాజు.ముదిరాజ్ యూత్.కాంగ్రెస్. నాయకులు.జలమోని.శ్రీనివాస్.ముదిరాజ్.బస్సు.వంశీ.ముదిరాజ్.తదితరులు.పాల్గొన్నారు

## పూలబాట పుస్తకాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్సీ గోరటి వెంకన్న..




ఇబ్రహీంపట్నం మే 18 (నేటి శుభోదయ): రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం మండలం నాగన్ పల్లి గ్రామానికి చెందిన ఏ దుల్ల బాల్ రా జ్ రచించిన పూలబాట శతకాన్ని హైదరాబాదులోని రవీంద్రభారతిలో ప్రజాకవి గోరేటి వెంకన్న తెలుగు సాహిత్య అకాడమీ అధ్యక్షులు నామోజు బాలా చారి , మరియు ఇతర ప్రముఖుల చేతుల మీదుగా అనంత సాహిత్య సాంస్కృత వేదిక ద్వితీయ వార్షికోత్సవంలో భాగంగా పూలబాట శతకాన్ని ఆవిష్కరించడం జరిగింది . తన చిన్ననాటి గురువు అభినవ దాశరధి బిరుదాంకితులు శ్రీ దోరవేటి చెన్నయ్య ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరగడం తనకు ఆనందాన్ని ఇచ్చిందని బాలరాజు గ అన్నారు ఆయనను మల్కాపురం ఎంపీటీసీ చిట్టెంపల్లి శ్రీనివాసరావు మరియు ప్రభుత్వ ఉపాధ్యాయులు ఏదుల్ల ధన్ రాజ్ మరియు తోటి ఉపాధ్యాయ మిత్రులు కవులు అభినందించారు..

## పిసి తండ మేగవత్ రాందాస్ నాయక్.కుమార్తె వివాహ వేడుకల్లో

### పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ నాయకులు



ఇబ్రహీంపట్నం మే 18( నేటి శుభోదయ): మంచాల మండలం. తుర్క యంజా ల.ఎస్.ఎస్ గార్డెన్ లో జరిగిన పటేల్.చెర్వుతండకు చెందిన మేగవత్ రాందాస్ నాయక్ కుమార్తె వివాహ.వేడుకల్లో పాల్గొని నూతన దంపతులు మాధురి భారత్ కుమార్ నుఆశీర్వదించిన కాంగ్రెస్.పార్టీ మంచామండలం.కిసాన్ సెల్ అధ్యక్షుడు కావాలి బుగ్గరాములు ముదిరాజ్ ఆరుట్లమాజీ ఎంపీటీసీ కావాలి శ్రీనివాస్.ముదిరాజ్.సీనియర్ నాయకులు కావాలి శ్రీనివాస్ ముదిరాజ్(హెూటల్) పంబాల బుగ్గరాములు మాధగోని జంగయ్య.గౌడ్ పటేల్ చెర్వు తండా కాంగ్రెస్ పార్టీ నాయకులు మేగవత్ రఘు నాయక్ మేగవత్ లక్ష్మణ్ నాయక్మేగవత్ అర్జున్ నాయక్ తదితరులు పాల్గొన్నారు

## నూతన వధూవరులు ఆకాష్-అమృతవర్షలను

# ఆశీర్వదించిన శెట్టి రంగారావు



మహబూబాబాద్,(నేటి శుభోదయ): మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని పీఎస్ఆర్ కన్వెన్షన్ హాలులో ఆదివారం జరిగిన ఆకాష్-అమృతవర్షల ఆదర్శ వివాహానికి మున్నూరుకాపు సంఘం రాష్ట్ర కార్యదర్శి, కాంగ్రెస్ ఖమ్మం జిల్లా నాయకులు శెట్టి రంగారావు తన మిత్రులు పుల్లారెడ్డి, అనంతుల నర్సింహారావు, శ్రీనివాస్



రెడ్డిలతో కలిసి హాజరయ్యారు. సీపీఎం మహబూబాబాద్ జిల్లా కార్యదర్శి సాదుల శ్రీనివాస్-నాగమణి దంపతుల ఏకైక కుమారుడు ఆకాష్ ఆదర్శ వివాహం బొమ్మ వెంకటేశ్వర్లు -రోజా దంపతుల ఏకైక కూతురు అమృతవర్షతో ఆదివారం ఉదయం జరిగింది.సీపీఎం పొలిట్ బ్యూరో సభ్యులు బీ.వీ.రాఘవులు ఈ ఆదర్శ వివాహాన్ని జరిపించారు.ఈ సందర్భంగా రంగారావు, పుల్లారెడ్డి, నర్సింహారావు, శ్రీనివాస్ రెడ్డిలు నూతన వధూవరులు ఆకాష్ -అమృతవర్షలను ఆశీర్వదించి,వారి తల్లితండ్రులు సాదుల శ్రీనివాస్-నాగమణి, బొమ్మ వెంకటేశ్వర్లు -రోజా, కుటుంబ సభ్యులకు శుభాకాంక్షలు తెలిపారు.

## మోటమర్రి సబ్ స్టేషన్ పరిదిలో

## విద్యుత్ సరఫరాలో అంతరాయం




రాథోడ్.(నేటి శుభోదయ): బోనకల్ మే 18:- మండల పరిధిలోని మోటమర్రి సబ్ స్టేషన్ నందు విద్యుత్ సరఫరాలో అంతరాయం జరుగును ది 18,19,20( ఆది,సోమ,మంగళ) వారంలో సబ్స్టేషన్ లో ఆటోమేషన్,మరియు మెయింటెనెన్స్, మరమ్మత్తుల నిర్వహణ ఉన్నందువల్లన. ఆళ్లపాడు, గోవిందపురం(ఎ) రాయన్నపేట, మోటమర్రి. పై తెలుపబడిన గ్రామలకు ఉదయం 07:00 గం"ల నుండి ఉదయం 10:00 గం"ల వరకు మరియు సాయంత్రం 04:00 గం"ల నుండి 06:00 గం"ల వరకు వరసుగా మూడు రోజులు విద్యుత్ సరఫరా నిలిపివేయబడును.కావున విద్యుత్ వినియోగదారులు సహకరించగలని.వైరా విద్యుత్ శాఖ ఏడిఈ. కిరణ్ తెలియజేశారు.

## చిన్నారులను ఆశీర్వదించిన మితికేలా, ముత్యాల



నేటి శుభోదయ (ఏపీ బ్యూరో చంద్ర) ( కనిగిరి/సిఎస్ పురం): ఆదివారం ఒంగోలు పట్టణంలో జరిగిన బొట్ల వారి పంచల వేడుకలో పాల్గొని చిన్నారులను ఆశీర్వదించిన ప్రకాశం జిల్లా టీయూసీ అధ్యక్షులు మితికేలా గురవయ్య, ఓం శ్రీ పరాశక్తి తల్లి కోచింగ్ సెంటర్ ట్రైనర్ జాతీయ అవార్డు గ్రహీత ముత్యాల నరేష్ రెడ్డి. ఈ కార్యక్రమంలో పలువురు గ్రామస్తులు పాల్గొన్నారు

# ఇంజనీరింగ్ కళాశాల ల ఫీజుల పెంపు ఆలోచనను ప్రభుత్వం విరమించుకోవాలి

### విద్యార్థుల శాపంగా మారిన రాష్ట్ర ప్రభుత్వం నిర్ణయాలు ప్రశ్నార్ధకంగా మారనున్న ఇంజనీరింగ్ విద్యార్థుల భవిష్యత్తు : ఏఐఎస్ఎఫ్




ఖమ్మం,(నేటి శుభోదయ): ఇంజనీరింగ్ ఫీజుల పెంపు ఆలోచనను ప్రభుత్వం విరమించుకోవాలని ఏఐఎస్ఎఫ్ జాతీయ కార్యవర్గ సభ్యులు ఇటికాల రామకృష్ణ ప్రభుత్వం డిమాండ్ చేశారు స్థానిక ఖమ్మం గిరి ప్రసాద్ భవన్ లో ఆదివారం ఏఐఎస్ఎఫ్ ముఖ్య కార్యకర్తల సమావేశం జిల్లా అధ్యక్షులు మడుపల్లి లక్ష్మణ్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ 2025 - 2026 విద్యా సంవత్సరం గాను రాష్ట్ర ప్రభుత్వం పెంచనున్న ఫీజులు పెంపుతో విద్యార్థుల భవిష్యత్తు ప్రశ్నార్ధకంగా మారనుంది. అన్నారు ఆడిటు నివేదికల ఆధారంగా ఏఫ్ఆర్సి ఇంజనీరింగ్ ఫీజులు నిర్ణయిస్తుంది దీనిని ఆసరాగా చేసుకుని రాష్ట్రంలో కొన్ని ప్రైవేట్ కళాశాలలో తాము ఇష్టానుసారంగా కొత్త కోర్సులు ప్రవేశపెట్టి విచ్చలవిడిగా ఫీజులు దండుకునే పనిలో పడ్డాయి విద్యను ప్రాథమిక హక్కుగా గుర్తించాల్సిన అవసరం ఉంది అన్నారు ఇంజనీరింగ్ విద్యను పూర్తిగా కార్పొరేటీ కరణ ప్రైవేటీకరణ వ్యాపారీకరణ కమర్షియలైజేషన్ చేస్తూ ప్రతి ఏటా 35 నుంచి 75 శాతం వరకు ఫీజులు పెంచుకుంటూ పోతే పేద మధ్యతరగతి అనగారిన వర్గాలకు ఇంజనీరింగ్ విద్య అందరి ద్రాక్షగా మారుతుంది. అని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు పేద మధ్యతరగతి విద్యార్థులు ఉన్నత విద్యను ప్రధానంగా ఇంజనీరింగ్ విద్యను ప్రభుత్వమే బాధ్యత తీసుకొని ఇంజనీరింగ్ విద్యను పేద విద్యార్థులకు అందుబాటులో ఉంచి ప్రైవేట్ ఇంజనీరింగ్ కళాశాలలో ఫీజుల నియంత్రణపై ప్రభుత్వం చట్టం చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఇంజనీరింగ్ కాలేజీల ఫీజు నిర్ణయాలను పునఃపరిశీలించి సమీక్షించాల్సిన అవసరం ఉంటుంది అన్నారు. ఇంజనీరింగ్ కాలేజీలు రాష్ట్రవ్యాప్తంగా ఫీజు రియింబర్స్మెంట్ స్కాలర్షిప్స్ పై ఆధారపడినటువంటి కళాశాలలో చాలా ఉన్నాయి. ఇంజనీరింగ్ ఫీజుల అక్రమ దొనేషన్లను నియంత్రించకుండా ప్రభుత్వం ఉన్నత విద్యా మండలి చోద్యం చూస్తున్నదన్నారు. రాష్ట్ర ప్రభుత్వానికి సమర్పించిన ఆడిట్ తనిఖీల రిపోర్టును బహిర్గతం చేసి తప్పుడు నివేదికలు ఇచ్చిన కళాశాలలపై చర్యలు తీసుకోవడంలో ప్రభుత్వం అలసత్వం ప్రదర్శిస్తుందన్నారు. ఎలాంటి సౌకర్యాలు లేనటువంటి ఇంజనీరింగ్ కళాశాల పైన తగు చర్యలు తీసుకోవాలని ఏఐఎస్ఎఫ్ అఖిల భారత విద్యార్థి ఫెడరేషన్ గా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాం లేనియెడల రాష్ట్రవ్యాప్తంగా అధిక డొనేషన్లు తీసుకుంటున్న ఇంజనీరింగ్ కళాశాలలపై ఆందోళన నిర్వహిస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సహాయ కార్యదర్శి శివ నాయక్, జిల్లా నాయకులు గోపి, ప్రతాప్, రాకేశ్, పవన్, నరేందర్, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# ఆర్జీ.1 ఏరియాలో ఘనంగా "మెగా జాబ్ మేళా"

### అధిక సంఖ్యలో పాల్గొన్న నిరుద్యోగ యువతకు చక్కటి ఉద్యోగ అవకాశాలు.

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, మే 18, (నేటి శుభోదయ): గోదావరిఖని మరియు పరిసర ప్రాంత నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశములు కల్పించుటకు సింగరేణి కాలరీస్ కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో "మెగా జాబ్ మేళా" కార్యక్రమం జవహార్ లాల్ నెహ్రు స్టేడియం నందు భారి ఎత్తున నిర్వహించటం జరిగింది. ఇట్టి కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా రామగుండం శాసనసభలు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్, హర్కర వేణుగోపాల్ రావు ప్రభుత్వ సలహా దారు, సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్



బలరాం, డి.సత్యనారాయణ రావు డైరెక్టర్ (ఇ.అండ్.యం), డైరెక్టర్ (ప్లానింగ్ అండ్ ప్రాజెక్ట్), (పా) కె.వెంకటేశ్వర్లు, కే. రాజ్ కుమార్, ప్రధాన కార్యదర్శి, ఐయన్.టి.యు.సి, ఆర్జీ.1 ఏరియా ఉపాధ్యక్షులు



సదానందం, పెద్ది నర్సింహులు సియంఓఏఐ జనరల్ సెక్రటరి మరియు రఘుపతి జియం హెచ్.ఆర్.డి, ఆర్జీ.1,2,3 జియం లు డి.లలిత్ కుమార్, సుధాకర్ రావు, బండి వెంకటయ్య హాజరై జ్యోతిప్రజ్వలన చేసి మెగా జాబ్ మేళాను ప్రారంభించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథి రామగుండం శాసనసభలు మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్ మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాల కల్పనలో భాగంగా తెలంగాణా రాష్ట్ర డిప్యూటి సిఎం మల్లు భట్టి విక్రమార్క ఆదేశానుసారం సింగరేణి సంస్థ సి, ఎం.డి ఎన్.బలరాం సూచనల మేరకు రామగుండం ఏరియా 1,2,3 ఆద్వర్యంలో "మెగా జాబ్ మేళా" కార్యక్రమాన్ని ఈ రోజు ఎంతో ఘనంగా నిర్వహించటం జరిగిందని తెలిపారు. హైదరాబాదుకు చెందిన సుమారు 100 ప్రైవేటు కంపెనీలు పాల్గొనగా సుమారు 8000 వేల పై చిలుకు నిరుద్యోగులు పాల్గొనగా ఇందులో 3000 మందిని ఎంపిక చేసి ఉద్యోగ ఉత్తర్వులను అందజేయడం జరిగిందని తెలిపారు. నిరుద్యోగ యువతకు ఇదోక చక్కటి అవకాశం అని దూర ప్రాంతాలకు వెళ్లి ఉద్యోగాల కోసం తిరిగే అవసరం లేకుండా ఉన్న ఊరిలో చదువుకు తగిన అవకాశాలు దొరకటం ఒక అదృష్టం అని తెలిపారు. ఈ జాబ్ మేళాకు యువత ఎంతో ఉత్సాహంగా ఉదయం 6 గంటల నుండే ఇంటర్వ్యూలకు హాజరైనారు అభ్యర్థుల కు ఇబ్బందులు తలెత్తకుండా కూలర్లు, మజ్జిగా, చల్లటి నీరు, స్నాక్స్, టి తోపాటు మధ్యాహ్న భోజనం ఏర్పాట్లు చేసినందుకు సింగరేణి యాజామన్యాన్ని ప్రత్యేకంగా అభినందించారు. తదనతరం ఇంటర్వ్యు ఆధారంగా సెలక్ట్ అయిన వారికి ముఖ్య అతిథుల చేతుల మీదుగా ఉద్యోగ ఉత్తర్వులను అందజేశారు. ఉద్యోగ ఉత్తర్వులను అందుకున్న వారి కుటుంబాలు కుడా ఎంతో సంతోశానికి గురయ్యారు, ఈ అవకాశం కల్పించిన సింగరేణి సంస్థకు ఎల్లప్పుడూ రుణపడి ఉంటారని తెలిపారు. ఈ సందర్భంగా సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్ బలరాం మాట్లాడుతూ సింగరేణి సంస్థ ద్వారా మొదటిసారిగా నిరుద్యోగుల కు ఉపాది కల్పన కోసం తిలక్ నగర్ నందు స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్ ద్వారా వివిధ కోర్సులను నిర్వహించి 100 మందికి పైగా ఉద్యోగ ఉపాది అవకాశాలు కుడా ఇదివరకే కల్పించటం జరిగిందని తేలిపారు. ఆలాగే వోల్వో ఆపరేటర్ శిక్షణ ఇచ్చి మరో 150 మంది అభ్యర్థులకు ఉపాది కల్పించడం జరిగినది. దీనివలన సంస్థలో పని చేసే ఉద్యోగులకే కాక పరిసర ప్రాంత మరియు ప్రాభావిత గ్రామాల నిరుద్యోగులకు ఇది వారికి జీవోనోపాది అవుతుందని ఉద్యోగాలు చేస్తున్న అభ్యర్థులను అభినందిచారు. ఈ కార్యక్రమంలో యస్.ఓ.టు జిఎం గోపాల్ సింగ్, డిజియం పర్సనల్ కిరణ్ బాబు, నోబెల్ ఎడ్యుకేషన్ ఎంపవర్మెంట్ సురేష్, ఏఐటియుసి బ్రాంచి సెక్రటరీ అరెల్లి పోశం ఇతర అధికారులు, నాయకులు, వివిధ యూనియన్ ప్రతినిధులు, భారి ఎత్తున అభ్యర్థులు, వారి కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# ధనవంతులకు ఎంట్రీ సామాన్యులకు నో ఎంట్రీ

### సామాన్య వాళ్లు అర్చన టోకెన్ కు నో పూజ

### ధనవంతులకు టోకెన్ లేకపోయినా ప్రత్యేక పూజ

### ఆలయ అర్చకులు వ్యక్తులను బట్టే పూజలు

### ఖమ్మం శ్రీ స్తంభాద్రి లక్ష్మీనరసింహస్వామి దేవాలయంలో పరిస్థితి

ఖమ్మం,(నేటి శుభోదయ): ఖమ్మం నగరంలోని శ్రీ స్తంభాద్రి లక్ష్మీనరసింహస్వామి ఆలయంలో ధనవంతులకు ఎంట్రీ, సామాన్యులకు నో ఎంట్రీ లాగా అర్చకులు వ్యవహారం చేస్తున్నారనే ఆరోపణలు సర్వత వినిపిస్తున్నాయి. సామాన్యులు స్వామివారి దర్శనం కోసం ఎక్కడో నుంచి ఇక్కడకు వస్తూ ఉంటారు. అర్చన పూజ చేయిపించు కుందామని అర్చన టోకెన్ తీసుకున్న కూడా ఆలయ అర్చకులు మాత్రం తూతు మంత్రంగా సామాన్య వాళ్లకు పూజ చేస్తున్నారనే అపవాదు లేకపోలేదు. అదే ధనవంతులకు మాత్రం అర్చన టోకెన్ లేకపోయినా వాళ్లని లోపలికి పంపించి ఘనంగా ప్రత్యేక పూజలు నిర్వహిస్తారనే ఆరోపణలు ఎదుర్కొంటున్న విషయం తెలిసిందే. ధనవంతులకు ఇస్తున్న విలువ సామాన్యులకు ఇవ్వలేక పోతున్నారనే ఆలయ అర్చకులపై భక్తులు తీవ్ర స్థాయిలో విరుచుకుపడుతున్నారు. ఆలయ అర్చకులు వ్యక్తులను బట్టి లోపలికి పంపించి పూజలు చేస్తూ సామాన్యుల సంబంధించి విలువలను దెబ్బ తీస్తున్నారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి. ఈ ఆలయం ధనవంతుల ఆలయమం గా మారుస్తున్న ఆలయ అర్చకులు. ఇప్పటికైనా దీనికి సంబంధించిన అధికారులు వెంటనే స్పందించి సామాన్యుల విలువలు తీయకుండా చూడాలని సామాన్య ప్రజలు , భక్తులు ముక్తకంఠంతో వేడుకుంటున్నారు.

## పేదల పక్షపాతి ఎలమంచి సీతారామయ్య.....!

### సిపిఐఎం ఆధ్వర్యంలో ఎలమంచి సీతారామయ్య 18 వ వర్ధంతి సభ




భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / భద్రాచలం, మే 18, (నేటి శుభోదయ): పేద బడుగు బలహీన వర్గాల పక్షపాతి ఎలమంచి సీతారామయ్య అని సిపిఐ ఎం భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కార్యదర్శివర్గసభ్యులు యం.బినర్సారెడ్డి,జిల్లా కమిటీ సభ్యులు బండారు శరత్ బాబు అన్నారు. ఆదివారం ఎలమంచి సీతారామయ్య 18 వ వర్ధంతి సందర్భంగా స్థానిక చందర్రావుభవన్ లో సిపిఐ ఎం ఆధ్వర్యంలో ఘనంగా వర్ధంతి సభను నిర్వహించారు ఈ సందర్భంగా సీతారామయ్య చిత్రపటానికి పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఎం బి నర్సారెడ్డి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం బండారు శరత్ బాబు మాట్లాడుతూ రైతు కుటుంబంలో జన్మించిన సీతారామయ్య కార్మికుల పక్షపాతిగా అనేక పోరాట నిర్వహించారని గుర్తు చేశారు. పార్టీకి మొదటి తరం నాయకులుగా పిలిచే బండారు చందర్రావు ఎలమంచి సీతారామయ్య టీవీఆర్ చంద్రం బిఎస్ రామయ్య లు మూల స్తంభాలుగా భద్రాచలం నియోజవర్గంలో పార్టీని విస్తరింప చేశారని అన్నారు. పార్టీని వీడాలని నక్సలైట్లు అనేకసార్లు సీతారామయ్యను బెదిరించిన కుటుంబ సభ్యులపై దాడి చేసిన నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి నా ప్రాణాలను విడుస్తాను గాని పార్టీని ప్రజా పోరాటాలను విడిచేది లేదని సీతారామయ్య తెగేసి చెప్పారని శరత్ బాబు అన్నారు. దుమ్ముగూడెం మండలంలో ఏ పేదవాడికి కష్టం వచ్చినా గుర్తుకొచ్చే పెద్దాయన సీతారామయ్య అని అటువంటి అమరవీరుడి చరిత్రలను నేటితరం యువత తెలుసుకోవాలని అన్నారు. ఎలమంచి సీతారామయ్య స్వతాగా రైతు అయినప్పటికీ వ్యవసాయ కూలీల పక్షాన పోరాటాలు చేసి కూలి రేట్లు పెంచేందుకు కృషి చేశారని అనేక సందర్భాలలో సీతారామయ్య కూలీల పక్షాన నిలబడటాని జీవించుకోలేని భూస్వాములు సీతారామయ్యను అనేక విధాలుగా ఇబ్బందులకు గురి చేసే ప్రయత్నాలు చేశారని గుర్తు చేశారు ప్రజా పోరాటాలను ఉదృతం చేయటమే సీతారామయ్య వంటి అమరవీరులకు మనం ఇచ్చే నిజమైన నియవాలని ఆయన ఆశయ సాధనకు ప్రతి కార్యకర్త కృషి చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమంలో పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు పారెల్లి సంతోష్ కుమార్ డి సీతాలక్ష్మి పట్టణ కమిటీ సభ్యులు కుంజా శ్రీనివాస్ ఎస్ అజయ్ కుమార్ సంద్ర భూపేంద్ర డివైఎఫ్ఐ పట్టణ కార్యదర్శి దారిశెట్టి సతీష్ బాబు రవి తదితరులు పాల్గొన్నారు

## రూ.450 కోట్లతో నాలుగు రైల్వే ఓవర్ బ్రిడ్జిల నిర్మాణం

### కేంద్ర ప్రభుత్వం నుంచి లభించిన పరిపాలన ఆమోదం



### ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ వెల్లడి

ఉంగుటూరు, ఏలూరు(నేటి శుభోదయ): ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో కేవలం ఒక్క ఉంగుటూరు నియోజకవర్గంలోనే నాలుగు రైల్వే ఓవర్ బ్రిడ్జిల నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం నుంచి పరిపాలన ఆమోదం లభించిందని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలిపారు. ఉంగుటూరు, చేబ్రోలు వద్ద రైల్వే ఓవర్ బ్రిడ్జిలు నిర్మించనున్న ప్రదేశాలను ఎమ్మెల్యే పత్సమట్ల ధర్మరాజు, టిడిపి జిల్లా అధ్యక్షుడు గన్ని వీరాంజనేయులుతో కలిసి ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఎంపీ పుట్టా మహేష్ కుమార్ మీడియా సమావేశంలో మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వంతో నిరంతరం పర్యవేక్షించడం వల్ల రాష్ట్రంలోనే మొదటి సారి ఉంగుటూరు నియోజకవర్గంలో నాలుగు రైల్వే ఓవర్ బ్రిడ్జిల నిర్మాణం చేపడుతున్నట్లు ఎంపీ తెలిపారు. భీమడోలు, కైకరం, చేబ్రోలు, ఉంగుటూరు వద్ద రూ. 450 కోట్ల అంచనా వ్యయంతో ఆర్ఓబిల నిర్మాణం ఆరేడు నెలల్లో ప్రారంభమవుతుందని ఎంపీ పేర్కొన్నారు. వీటి నిర్మాణం వల్ల రైల్వే ట్రాక్ ల వద్ద గంటల తరబడి నిరీక్షించే సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని ఎంపీ వెల్లడించారు. రానున్న నాలుగేళ్లలో మిగిలిన రైల్వే సమస్యల పరిష్కారానికి తన వంతు కృషి చేస్తున్నట్లు ఎంపీ స్పష్టం చేశారు. రైల్వే సమస్యలు పరిష్కరించాలని అడిగిన వెంటనే సహకరిస్తున్న ప్రధాని నరేంద్ర మోడీ, రైల్వే శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ కు ఎంపీ కృతజ్ఞతలు తెలిపారు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ నాయకత్వంలో ఏలూరు పార్లమెంట్ నియోజకవర్గం పరిధిలో అభివృద్ధి పనులకు అవసరమైన నిధుల మంజూరుకు శక్తి వంచన లేకుండా కృషి చేసినట్లు ఎంపీ పేర్కొన్నారు. ఎమ్మెల్యే ధర్మరాజు , టిడిపి జిల్లా అధ్యక్షుడు గన్ని వీరాంజనేయులు నియోజకవర్గంలో చేపట్టాల్సిన అభివృద్ధి పనులపై నిరంతరం చర్చిస్తున్నారని ఎంపీ తెలిపారు. ఉంగుటూరు నియోజకవర్గం అభివృద్ధికి తనవంతు సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని ఎంపీ హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే ధర్మరాజు మాట్లాడుతూ ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలే కాకుండా ఇతరత్రా అభివృద్ధి పనులను ఎంపీ మహేష్ కుమార్ సహకారంతో కృషి చేస్తున్నట్లు తెలిపారు. టిడిపి జిల్లా అధ్యక్షుడు గన్ని వీరాంజనేయులు మాట్లాడుతూ ప్రజల నమ్మకాన్ని వమ్ము చేయకుండా ఎంపీ మహేష్ కుమార్ పనిచేస్తున్నారని తెలిపారు.



## రహదారి కబ్జాకు పాల్పడుతున్న వ్యక్తులపై చర్యలు తీసుకోవాలి

మంథని రూరల్, మే-18,(నేటి శుభోదయ): మంథని మండలంలోని గుంజపడుగు గ్రామంలో తప్పుడు ధృవీకరణ పత్రంతో రిజిస్ట్రేషన్ చేపించుకొని రహదారి కబ్జాకు పాల్పడుతున్న వ్యక్తిపై చర్యలు తీసుకోవాలని గుంజపడుగు అంబేద్కర్ మాల మహానాడు కమిటి సభ్యులు డిమాండ్ చేశారు. నలమాసు రాజీరు అర గుంట భూమిని కొనుగోలు చేయగా అతని చిన్న కుమారుడు శ్రీనివాస్ తప్పుడు ధృవీకరణ పత్రంతో గోదావరిఖని నివాసి తిరుపతికి రెండు గుంటల భూమిని రిజిస్ట్రేషన్ చేపించారన్నారు. వెంకటేశం అనే వ్యక్తి తిరుపతి వద్ద రెండు గుంట భూమిని కొనుగోలు చేశానని తన వద్ద రిజిస్ట్రేషన్ దస్తావేజులు ఉన్నావని దారిని కబ్జా చేస్తూ మల సంఘం జెండా గద్దెను కూల్చివేశారని ఆరోపించారు. ఈ విషయంపై అధికారుల దృష్టికి తీసుకెళ్లి వినతి పత్రాలు సమర్పించినప్పటికి పట్టించుకోలేదని మాల సంఘం నాయకులు వాపోయారు. తప్పుడు ధృవీకరణ పత్రంతో రిజిస్ట్రేషన్ చేపించుకొని రహదారిని కబ్జా చేసిన విషయంపై విచారణ చేపట్టాలన్నారు. రెండు గుంటల స్థలం రిజిస్ట్రేషన్ చేపి ంచుకోవడానికి ఏ ఆదారాలతో ధృవీకరణ పత్రం జారీ చేశారో పంచాయతి కార్యదర్శి చెప్పాలన్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి ప్రభుత్వ నిధులతో



# సమాజ ఉన్నతిలో విశ్రాంత సైనికులు భాగస్వామ్యులు కావాలి

**గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము**

**విశ్రాంత ఆర్మీ సైనికులతో సమావేశమైన ఎమ్మెల్యే..**

**ఆర్మీ కుటుంబం నుంచి వచ్చిన నాకు వారి కష్టాలు తెలుసు**



గుడివాడ, మే 18 ( అజయ్ నారగాని – నేటి శుభోదయ ): దేశ సేవ చేసి రిటైరైన సైనికులు సమాజ ఉన్నతిలో భాగస్వామ్యం చేసేలే వారికి ఉద్యోగ అవకాశాలు కల్పించాలని కూటమి ప్రభుత్వానికి విజ్ఞప్తి చేస్తానని గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పేర్కొన్నారు. ఆదివారం రాజేంద్రనగర్ లోని ఆయన



స్వగృహంలో పలువురు విశ్రాంత సైనికులు ఎమ్మెల్యే రామును కలిశారు. అనంతరం ఎమ్మెల్యే రాము విలేకరులతో మాట్లాడుతూ నా తండ్రి వెంకటేశ్వరరావు ఆర్మీలో పని చేశారని,ఆర్మీ కుటుంబం నుండి వచ్చిన నాకు రిటైరైన తర్వాత వారి కష్టాలు తెలుసన్నారు. దేశరక్షణలో విశేష సేవలు అందించి,ధైర్యానికి ప్రతి రూపాలైనా సైనికులను మనమందరం ప్రత్యేకంగా గౌరవించుకోవాలన్నారు. కఠిన శ్రమతో కూడిన శిక్షణ పొంది ప్రాణాలు సైతం లెక్కచేయకుండా విధులు నిర్వహించి, రిటైరైన సైనికుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం చర్యలు తీసుకునేలా, వారి సమస్యలను సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్తానన్నారు. విశ్రాంత సైనికులు సమాజ ఉన్నతిలో భాగస్వామ్యులు అయ్యేలా, ఉద్యోగ అవకాశాలు కల్పించాలని సీఎం చంద్రబాబుకు విజ్ఞప్తి చేస్తానని ఎమ్మెల్యే రాము పేర్కొన్నారు.. సమావేశంలో పలువురు ఆర్మీ విశ్రాంత సైనికులు పాల్గొన్నారు.

# ఎస్సై పేరుతో రూ.70 వేలు బురిడీ




విజయవాడ, మే 18 ( అజయ్ నారగాని – నేటి శుభోదయ ) బాపులపాడు మండలం వీరవల్లికి చెందిన ఓ వ్యక్తిని సైబర్ తరహా నేరగాళ్లు బురిడీ కొట్టించారు. మాయ మాటలు చెప్పి రూ.70 వేల నగదు ఫోన్ పే ద్వారా అపహరించారు. ఆర్నేపల్లి రంగారావు వీరవల్లి లో సిమెంట్, ఇనుము వ్యాపారం నిర్వహిస్తుంటారు. శుక్రవారం సాయంత్రం ఈయనకు గుర్తుతెలియని నంబరు నుంచి ఫోన్ వచ్చింది. తాను ఏఎస్ఐ ఆనందరావునని, ఎస్ఐకి అత్యవసరంగా రూ.70వేలు నగదు కావాలని, సాయంత్రం తిరిగి ఇచ్చేస్తానని చెప్పమన్నారని అడి గాడు. దీంతో రంగారావు ఇది నిజమేనని నమ్మి తన ఫోన్ పేలో నగదు లేక పోవడంతో తన అల్లుడు డోకల శ్రీహరికి చెప్పి నగదు వేయించారు. సాయంత్రమైనా నగదు పంపించకపోవడం, ఏఎస్ఐగా చెప్పిన వ్యక్తి ఫోన్ స్విచ్ఛాఫ్ చేసి ఉండడంతో అనుమానం వచ్చి విచారించగా అసలు ఆ పేరుతో పోలీస్ స్టేషన్లో ఎవరూ లేరని తెలిసింది. దీంతో మోసపోయినట్లు గ్రహించిన బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. ఫోన్ పే ద్వారా నగదు వెళ్లిన బ్యాంకు ఖాతా హైదరాబాద్లోని సనత్ నగర్లో ఉన్నట్లు గుర్తించారు.

# ఆప్కాబ్ చైర్మన్ పదవితో గన్ని వీరాంజనేయులుకు సముచిత స్థానం

**ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ వెల్లడి**

**గన్ని వీరాంజనేయులును స్వయంగా కలిసి అభినందించిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్**





భీమడోలు, ఏలూరు ,**(నేటి శుభోదయ):** ఆప్కాబ్ చైర్మన్ గా నియమించడం ద్వారా తెలుగుదేశం పార్టీ అధిష్టానం గన్ని వీరాంజనేయులుకు సముచిత స్థానం కల్పించిందని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలిపారు. ఏలూరు జిల్లా భీమడోలులోని నివాస గృహంలో టీడీపీ జిల్లా అధ్యక్షుడు వీరాంజనేయులును ఆదివారం స్వయంగా



కలిసిన ఎంపీ పుట్టా మహేష్ కుమార్ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎంపీ పుట్టా మహేష్ కుమార్ మాట్లాడుతూ పొత్తు ధర్మాన్ని పాటిస్తూ తన సీటును గన్ని వీరాంజనేయులు త్యాగం చేశారని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ గుర్తు చేశారు. సార్వత్రిక ఎన్నికల్లో తనతో పాటు పార్లమెంటు పరిధిలోని ఏడుగురు కూటమి ఎమ్మెల్యే అభ్యర్థుల విజయంలో గని వీరాంజనేయులు కీలక పాత్ర పోషించారని ఎంపీ తెలిపారు. ఆప్కాబ్ చైర్మన్ పదవి ద్వారా గన్ని వీరాంజనేయులు పార్టీకి చేసిన సేవలకు తగిన గుర్తింపు లభించిందని ఎంపీ పేర్కొన్నారు. అనంతరం గన్ని వీరాంజనేయులుకు పుష్పగుచ్చాలు అందజేసి, శాలువాలు కప్పి సన్మానించి ఎంపీ అభినందించారు.

# మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ ఆధ్వర్యంలో వృద్ధురాలికి వీల్ చైర్ వితరణ



యాడికి మే 18 మండల రిపోర్టర్ బండారు బాలకృష్ణ ( నేటి శుభోదయం తెలుగు దినపత్రిక ): మండల పరిధిలోని సంత మార్కెట్ వీధిలోని దుర్గమ్మ అనే వృద్ధురాలు ఇటీవల పక్షవాతానికి గురై మంచానికే పరిమితమైన వృద్ధురాలి కుటుంబ సభ్యులు మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ సభ్యులు ఆలూరు చంద్రశేఖర్ రెడ్డి ని సంప్రదించగా ఆయన తక్షణమే స్పందించి తమ ఫౌండేషన్ తరపున వృద్ధురాలికి ఓ వీల్ చైర్ ను అందజేశారు.. దుర్గమ్మ కుటుంబ సభ్యులు మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ వారికి ధన్యవాదాలు తెలియజేస్తూ వారు చేసే ఉచిత సేవలలో అనాధల అంత్యక్రియలు, అత్యవసర సమయంలో రక్తం అందజేయడం లాంటి సేవలను కొనియాడారు.ఈ కార్యక్రమంలో మే ఐ హెల్ప్ యు ఫౌండేషన్ సభ్యులు ఆలూరు చంద్రశేఖర్ రెడ్డి, బండారు బాలకృష్ణ మరియు వైద్య సిబ్బంది లాల్ మహమ్మద్ తదితరులు పాల్గొన్నారు...

# హైదరాబాద్‌లో భారీ అగ్నిప్రమాదం

## పీఎం, తెలుగు రాష్ట్రాల సీఎంల తీవ్ర దిగ్భ్రాంతి




హైదరాబాద్,**(నేటి శుభోదయ):** ( మాధవరావు యెగినాటి, నేటి శుభోదయ తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ ) ::: భాగ్యనగరంలో తీవ్ర విషాదం నెలకొంది. పాతబస్తీలో ఆదివారం జరిగిన అగ్నిప్రమాదంలో 17 మంది మృతిచెందారు. భవనంలో ఏసీ కంప్రెషర్ పేలడంతోనే ఈ ప్రమాదం సంభవించింది. ఘటనాస్థలంలోనే ముగ్గురు మృతి చెందగా ఆస్పత్రిలో చికిత్స పొందుతూ మరో 14 మంది మృతిచెందారు. మలక్‌పేట యశోద, ఆపోలో డీఆర్డీవో ఆస్పత్రుల్లో క్షతగాత్రులకు చికిత్స అందిస్తున్నారు. ఈ ప్రమాదం ఘటనపై పలువురు ప్రముఖులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేస్తున్నారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ, తెలుగు రాష్ట్రాల ముఖ్యమంత్రులు రేవంత్‌రెడ్డి, నారా చంద్రబాబు నాయుడు, ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, కేంద్రమంత్రులు కిషన్‌రెడ్డి, బండి సంజయ్ కుమార్, మంత్రి పొన్నం ప్రభాకర్, టీపీసీసీ అధ్యక్షులు మహేష్‌కుమార్ గౌడ్, మాజీ మంత్రులు కేటీఆర్, హరీష్‌రావు, పలువురు నేతలు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.

### కేంద్రం పరిహారం

గుల్జర్‌హౌస్ అగ్నిప్రమాదంపై ప్రధానమంత్రి నరేంద్రమోదీ తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. మృతుల కుటుంబాలకు అండగా ఉంటామని చెప్పారు. సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్ వేదికగా ట్వీట్ చేశారు. గుల్జర్‌హౌస్ అగ్నిప్రమాద బాధితులకు కేంద్ర ప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా ప్రకటించింది. మృతుల కుటుంబాలకు రూ.2లక్షల చొప్పున, క్షతగాత్రులకు రూ.50వేల చొప్పున కేంద్రప్రభుత్వం ఎక్స్‌గ్రేషియా ప్రకటించింది.

### అగ్నిప్రమాదంపై సీఎం రేవంత్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి

పాతబస్తీ అగ్నిప్రమాదంపై తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. సహాయక చర్యలు ముమ్మరం చేయాలని అధికారులకు ఆదేశాలు జారీ చేశారు. క్షతగాత్రులకు సరైన వైద్య సేవలు అందేలా చూడాలని సీఎం రేవంత్‌రెడ్డి సూచించారు.

### క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలి : సీఎం చంద్రబాబు

గుల్జర్‌హౌస్ అగ్నిప్రమాదంపై ఏపీ సీఎం నారా చంద్రబాబు నాయుడు దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నానని అన్నారు.ఈ మేరకు సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్ వేదికగా సీఎం చంద్రబాబు ట్వీట్ చేశారు.

### గుల్జర్‌హౌస్ అగ్నిప్రమాదంపై కలచివేసింది : పవన్ కల్యాణ్

గుల్జర్‌హౌస్ అగ్నిప్రమాదం కలచివేసిందని ఏపీ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ అన్నారు. ప్రమాదంలో 17 మంది మృతిచెందడం బాధాకరమని చెప్పారు. బాధిత కుటుంబాలను తెలంగాణ ప్రభుత్వం ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు. క్షతగాత్రులకు మెరుగైన వైద్యం అందించాలని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కోరారు. ఈ మేరకు సోషల్ మీడియా మాధ్యమం ఎక్స్ వేదికగా పవన్ కల్యాణ్ ట్వీట్ చేశారు.

### బాధిత కుటుంబాలకు మంత్రి పొన్నం ప్రభాకర్ పరామర్శ

అగ్నిప్రమాద ఘటనస్థలాన్ని మంత్రి పొన్నం ప్రభాకర్ పరిశీలించారు. అధికారులతో మాట్లాడి ప్రమాద వివరాలు తెలుసుకున్నారు. బాధిత కుటుంబాలను మంత్రి పొన్నం ప్రభాకర్ పరామర్శించి ధైర్యం చెప్పారు. అగ్నిప్రమాద ఘటనాస్థలికి మంత్రి పొన్నం, ఫైర్ డీజీ నాగిరెడ్డి చేరుకుని పరిశీలించారు. అధికారులతో మాట్లాడి ప్రమాద వివరాలను మంత్రి పొన్నం ప్రభాకర్ తెలుసుకున్నారు. బాధిత కుటుంబాలను పరామర్శించారు. అగ్నిప్రమాదం సీఎం రేవంత్ ఆరా తీశారని అన్నారు. సహాయక చర్యల్లో ఎలాంటి జాప్యం జరగలేదని అన్నారు. ప్రమాదం జరిగిన 15 నిమిషాలకే ఫైర్ సిబ్బంది చేరుకున్నారని తెలిపారు. ఈ ఘటనపై ఎవరూ రాజకీయం చేయొద్దని అన్నారు.బాధిత కుటుంబాలను ఆదుకుంటామని మంత్రి పొన్నం ప్రభాకర్ హామీ ఇచ్చారు.

### గుల్జర్‌హౌస్ అగ్నిప్రమాదం బాధాకరం : మహేష్‌గౌడ్

గుల్జర్‌హౌస్ అగ్నిప్రమాదం బాధాకరమని టీపీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ అన్నారు. మృతుల కుటుంబాలకు తన ప్రగాఢ సానుభూతి తెలిపారు.మృతుల కుటుంబాలకు ప్రభుత్వం అండగా ఉంటుందని మహేష్ కుమార్ గౌడ్ చెప్పారు.

# ఎంపీ గా గెలిపిస్తే మంత్రి శ్రీధర్ బాబు పైననే అనుచిత వ్యాఖ్యలా...?

## ఎంపీ వంశీ కృష్ణ పై మంథని కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ నాయకుల ఆగ్రహం




మంథని, మే-18 (నేటిశుభోదయ దినపత్రిక): మంథని పట్టణ కేంద్రంలోని మంత్రి క్యాంపు ఆఫీస్ లో కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ మంథని మండల అధ్యక్షులు మంథని రాకేష్ అధ్యక్షతన జరిగిన విలేకరుల సమావేశం లో ఎస్సి సెల్ డివిజన్ అధ్యక్షులు మంథని సత్యం, దళిత నాయకులు మాట్లాడుతూ... ఈ నెల 15వ తేదీన మంథని నియోజకవర్గం లోని కాళేశ్వరం దేవస్థానం వద్ద ఫ్లెక్సీలలో ఎంపీ ఫోటో లేదని ప్రోటోకాల్ పాటించలేదని మా నాయకులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు పైన ఆయన సతీమణి శైలజా రామయ్యర్ దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రెటరీ ల పైన అనుచిత వ్యాఖ్యలు చేసిన పెద్దపల్లి పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ బేషరతుగా మా మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అదేవిధంగా మంథని నియోజకవర్గ ప్రజలకు క్షమాపణలు చెప్పాలని కాంగ్రెస్ పార్టీ ఎస్సి సెల్ నాయకులు ఎంపీ ని డిమాండ్ చేశారు.గత పార్లమెంట్ ఎన్నికల ముందు మంథని నియోజకవర్గం లోని దళిత నాయకుల తో ఎన్నికల్లో పని చేయించుకుని గద్దెనెక్కినంక మాల మాదిగ లలో చిచ్చు పెట్టే విధంగా వ్యవహరిస్తూ టిఆర్ఎస్, బిజెపి పార్టీలకు చెందిన కొంతమంది దళితుల నాయకులను మరియు కొంతమంది పెయిడ్ ఆర్టిస్టులను పెట్టుకొని మా ప్రియతమ నాయకుడిని మంత్రి పదవి నుంచి బర్తరఫ్ చేయాలని డిమాండ్ చేస్తూ వాళ్లతో వివిధ ఏరియాలలో ప్రెస్ మీట్లు పెట్టించి ఒక ఎంపీ గా మీరు దిగజారే చర్యలకు పాల్పడుతున్నారని అన్నారు. పెద్దపల్లి ఎంపీ ఈ మంథని నియోజకవర్గానికి మీరు ఎంపీగా గెలిచి ఏం వెలగబెట్టారో అది ముందు చెప్పాలని మా నాయకుడు శ్రీధర్ బాబు దళితుల అభివృద్ధి కొరకు ఎస్సీ ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను రాష్ట్రం లోని మంథని నియోజకవర్గంలోని ప్రతీ గ్రామం లో వినియోగిస్తూ దళితుల అభివృద్ధి కోసం అహర్నిశలు కృషి చేస్తూ ఎస్సీ,ఎస్టీ ల కాలనీలు అభివృద్ధి చేస్తుంటే నీవు ఒక దళిత ఎంపీ గా గెలిచి నాటినుండి ఏ ఒక్క దళిత కాలనీని సందర్శించినావా...? మా నాయకుణ్ణి భర్తరఫ్ చేయాలని పెయిడ్ ఆర్టిస్టులతో ప్రెసమీట్ లు పెట్టించినంత మాత్రనా మా నాయకుణ్ణి అనగదొక్కలని చూస్తే దళిత సమాజ కోర్టు లో నిన్ను దోషిగా నిలబెడతాం అని హెచ్చరిస్తున్నాం. ఇంకొక్క సారి మా నాయకుని పై అనుచిత వ్యాఖ్యలు చేస్తే పుట్టగాతులుండవ్ గుర్తుంచుకో అని హెచ్చరించారు.ఈ కార్యక్రమం లో కాంగ్రెస్ పార్టీ ఎస్సీ సెల్ నాయకులు చంద్రు రాయమల్లు,బూడిద తిరుపతి, తోకల మల్లేష్,నాగేల్లి జానీ, ఎరుకల మధు,ఆర్ల నారాయణ కన్నూరిబాపు,రోడ్డ రాజేశ్వరరావు, అక్కపాక సదయ్య,మంథని కిష్టయ్య,బూడిద రంజిత్, జనగామ కృష్ణ, ఖానాపూర్ మాజీ సర్పంచ్ దొరగొర్ల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# హైదరాబాద్‌లో కొత్త కార్పొరేట్ కార్యాలయాన్ని ప్రారంభించిన గోల్డ్‌మెడల్ ఎలక్ట్రికల్స్




హైదరాబాద్ **(నేటి శుభోదయ):** హైదరాబాద్, 18 మే 2025 : భారతదేశంలోని ప్రముఖ ఫాస్ట్ మూవింగ్ ఎలక్ట్రికల్ గూడ్స్ కంపెనీలలో ఒకటైన గోల్డ్‌మెడల్ ఎలక్ట్రికల్స్ ఇటీవల హైదరాబాద్‌లో తమ కొత్త కార్పొరేట్ కార్యాలయం , ప్రత్యేక షోరూమ్‌ను ప్రారంభించింది. ఈ అత్యాధునిక సౌకర్యాన్ని గౌరవనీయులైన తెలంగాణ ప్రభుత్వ రోడ్లు – భవనాలు, సినిమాటోగ్రఫీ మంత్రి శ్రీ కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి గారు ప్రారంభించారు. హైదరాబాద్‌లోని ప్రముఖ వాణిజ్య కేంద్రమైన జాంబాగ్ రోడ్డులో వ్యూహాత్మకంగా ఏర్పాటు చేసిన గోల్డ్‌మెడల్ కార్యాలయం, కొఠారి ల్యాండ్‌మార్క్ భవనంలోని ఐదు అంతస్తులకు విస్తరించి ఉంది. 70,000 చదరపు అడుగులకు పైగా విస్తరించి ఉన్న ఈ కేంద్రంలో ఆధునిక కార్యాలయ స్థలాలు, గిడ్డంగి సామర్థ్యం తో పాటుగా గోల్డ్‌మెడల్ యొక్క విస్తృత శ్రేణి మాడ్యులర్ స్విచ్‌లు, హోమ్ ఆటోమేషన్ సొల్యూషన్స్, విద్యుత్ ఆదా చేసే ఎల్ఈడి లైట్లు, అధిక-నాణ్యత కలిగిన ఫ్యాన్‌లు, లీనమయ్యే మ్యూజిక్ ప్లేయర్‌లు మరియు మరిన్నింటిని ప్రదర్శించే ప్రీమియం షోరూమ్ ఉన్నాయి. ఉత్పత్తులను ప్రదర్శించడంతో పాటు, గోల్డ్‌మెడల్ బృందంతో కలవడానికి మరియు సంభాషించడానికి సందర్శకులకు ఆధునిక మరియు సౌందర్యపరంగా ఆహ్లాదకరమైన వాతావరణాన్ని ఈ షోరూమ్ అందిస్తుంది. కొత్త కార్యాలయం ప్రారంభం గురించి గోల్డ్‌మెడల్ ఎలక్ట్రికల్స్ డైరెక్టర్ శ్రీ ప్రవీణ్ జైన్ మాట్లాడుతూ, "దక్షిణ భారతదేశ విద్యుత్ రంగంలో చాలా కాలంగా విశ్వసనీయమైన సంస్థగా గోల్డ్‌మెడల్ వెలుగొందుతుంది. హైదరాబాద్‌లో పూర్తి స్థాయి కార్పొరేట్ కార్యాలయాన్ని ఏర్పాటు చేయడం మా చిరకాల కోరిక. మేము కొత్త ఆర్థిక సంవత్సరాన్ని ప్రారంభించిన వేళ, దీనిని సాధ్యం చేసుకోవటం మాకు సంతోషంగా ఉంది. ఈ కొత్త కార్యాలయం రాబోయే కాలంలో మరింత వృద్ధి , విజయానికి వేదికగా నిలుస్తుందని మేము విశ్వసిస్తున్నాము" అని అన్నారు. గోల్డ్‌మెడల్ త్వరలో ప్రారంభించబోయే అత్యాధునిక సిపివిసి తయారీ కేంద్రానికి కూడా హైదరాబాద్ వేదికగా నిలువనుంది. చందన్‌వెల్లిలో 10 ఎకరాల స్థలంలో విస్తరించి ఉన్న ఈ ఫ్యాక్టరీ నిర్మాణం పూర్తి స్థాయిలో వేగవంతంగా జరుగుతోంది. సంవత్సరాంతానికి ఇక్కడ కార్యకలాపాలను ప్రారంభించనున్నారు. ఈ ప్రాజెక్టుకు తెలంగాణ రాష్ట్ర పారిశ్రామిక మౌలిక సదుపాయాల సంస్థ మద్దతు ఇస్తూ , పారిశ్రామిక ప్రాంతాల అభివృద్ధి పథకం ద్వారా మౌలిక సదుపాయాలను అందిస్తుంది. దక్షిణ భారతదేశంలో గోల్డ్‌మెడల్ కార్యకలాపాల వృద్ధిలో హైదరాబాద్‌లోని కొత్త కార్పొరేట్ కార్యాలయం మరో ముందడుగు. ఇది ఆవిష్కరణ, వృద్ధి మరియు ప్రాంతీయ అభివృద్ధికి గోల్డ్‌మెడల్ నిబద్ధతను పునరుద్ఘాటిస్తుంది.

# కరువులో గ్రామీణ కూలీలకు ఉపాధి హామీ చట్టం ఆసరాగా ఉండాలి

**కేంద్రంలో బిజెపి ప్రభుత్వం ఉపాధి హామీ చట్టాన్ని తీసివేసే కుట్ర మానుకోవాలి**

**వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పి అంజయ్య**



ఇబ్రహీంపట్నం మే 18 (నేటి శుభోదయ): యాచారం మండల పరిధిలో నానక్ నగర్ గ్రామంలో ఉపాధి హామీ కూలీల దగ్గరికి పోయి వారి సమస్యలు తెలుసుకొని మాట్లాడుతున్న వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు పి అంజయ్య ఉపాధి హామీ చట్టాన్ని తీసివే కుట్రలో భాగంగా బీజేపీ కేంద్ర ప్రభుత్వ ఉపాధి హామీ చట్టానికి 2 లక్షల 50 వేల కోట్ల నుండి 86 వేల కోట్లకు రూపాయల బడ్జెట్ తగ్గించింది . ఎర్రటి ఎండలో పని చేస్తున్న 2 నెలల నుండి కూలి డబ్బులు రాకా పోవడం వలన తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. గతంలో లాగా ప్రతి వారం డబ్బులు ఇవ్వక పోవడం సమ్మర్ అలావెన్స్ లు రద్దు చేయటం పే స్లిప్పులు ఇవ్వడం లేదు.పని ప్రదేశలలో కనీస సౌకర్యాలు కల్పించడం లేదు నీళ్లు ఇవ్వడం లేదు 2సార్లు ఫొటో తీసే విధానం లాంటివి ఉపాధి హామీలో అనేక మార్పులు చేర్పులు చేసి కూలీలను పొమ్మనలేక పొగ పెట్టె పద్ధతులో కేంద్ర బిజెపి ప్రభుత్వం వ్యహరిస్తుంది ఎలాంటి పనులు లేని సమయంలో దేశంలో కొట్లాది మంది కూలీల వలసలు నివారించడం కోసం ఎర్రజండా పోరాట ఫలితంగా వచ్చిన ఉపాధి హామీ చట్టాన్ని కూలీలకు దూరం చేయాలని కుట్ర అనుకోవాలని అన్నారు అదేవిధంగా ఫీల్డ్ అసిస్టెంట్లకు రెండు నెలల జీతం ఇవ్వాలని మే 30న రాష్ట్రవ్యాప్తంగా కలెక్టర్ ఆఫీసుల ముందు జరిగే మహా ధర్నాకు పెద్ద ఎత్తున ఉపాధి హామీ కూలీలు తరలిరావాలని కోరారు ఈ కార్యక్రమంలో జి ఎం పి ఎస్ జిల్లా నాయకులు బార్ల మల్లేష్ రామ్ రెడ్డి పాపయ్య తదితరులు పాల్గొన్నారు

# పాతబస్తీ అగ్ని ప్రమాద ఘటన పట్ల మాజీ ఎంపీ నామ దిగ్భ్రాంతి

## ప్రమాద బాధిత కుటుంబాలను ప్రభుత్వం ఆదుకోవాలి



హైదరాబాద్, ఖమ్మం,(నేటి శుభోదయ): హైదరాబాద్ పాత బస్తీలోని మీర్ చౌక్ వద్ద ఆదివారం ఉదయం చోటుచేసుకున్న అగ్నిప్రమాదం దురదృష్టకరమని బిఆర్ఎస్ మాజీ లోక్ సభ పక్ష నేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు మీడియా కు ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ ఘటనలో 17 మంది అమాయకులు ప్రాణాలు కోల్పోవడం బాధాకరమన్నారు. మృతుల కుటుంబాలకు నామ తన ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. గాయపడిన వారికి మెరుగైన వైద్య సేవలు అందించాలని అలాగే వారు త్వరగా కోలుకోవాలని నామ ఆకాంక్షించారు.

## మున్నేరు - పాలేరుకు లింక్ కెనాల్ కు రూ.162.54కోట్లు విడుదల

### వృధాగా సముద్రంలోకి పోతున్న వరద నీటిని రూపాయి ఖర్చు లేకుండా గ్రావిటీ కెనాల్ ద్వారా మళ్లింపు

### ముఖ్యమంత్రి, ఇరిగేషన్ శాఖ మంత్రి కి ప్రత్యేక కృతజ్ఞతలు

### రెవెన్యూ హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



హైదరాబాద్, ఖమ్మం,(**నేటి శుభోదయ):** వృధాగా సముద్రంలోకి వెళ్తున్న మున్నేరు వాగు వరద నీటిని గ్రావిటీ కెనాల్ ద్వారా పాలేరు రిజర్వాయర్ కు మళ్లించడానికి మున్నేరు -పాలేరు లింక్ కెనాల్ కు రాష్ట్ర ప్రభుత్వం రూ.162.54 కోట్లు విడుదల చేసిందని రెవెన్యూ, హౌసింగ్ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి తెలిపారు. ఇందుకు సంబంధించి జీవో నెంబర్ 98 ని విడుదల చేయడం జరిగిందని తెలిపారు. సముద్రంలోకి పోయే వరద నీటిని రూపాయి ఖర్చు లేకుండా గ్రావిటీ ద్వారా మళ్లించాలన్న ఆలోచన ఈ రాష్ట్రాన్ని పదేళ్లు ఏలిన ప్రభుత్వానికి రాలేదని అన్నారు. తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలోని ఇందిరమ్మ ప్రభుత్వం తీసుకున్న తాజా నిర్ణయం వల్ల వృధాగా పోతున్న వరద నీటిలో సుమారు 10 టిఎంసిల వరద నీటిని పాలేరు రిజర్వాయర్ కు మళ్లించవచ్చని తెలిపారు. దీనివల్ల ఈ రిజర్వాయర్ పరిధిలో 2.54 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ జరుగుతుందని ఇందులో ఒక్క పాలేరు నియోజకవర్గంలోనే 1.30 లక్షల ఎకరాల ఆయకట్టు స్థిరీకరణ జరుగుతుందని తెలిపారు. పాలేరు లింక్ కెనాల్ కు నిధులు విడుదల చేసిన గౌరవ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి అలాగే ఇరిగేషన్ శాఖ మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి కి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నాను అని తెలిపారు. సూర్యాపేట, మహబూబాబాద్, ఖమ్మం జిల్లాలకు తాగునీరు, డోర్నకల్ నియోజకవర్గం పరిధిలో పది చెరువులకు సాగునీరు ఉపయోగపడుతుందని తెలిపారు. ప్రతీ ఏటా వర్షాకాలంలో వస్తున్న వరద నీరు వృధా కాకుండా ఒడిసి పట్టాలనే సంకల్పంతో మున్నేరు నుంచి పాలేరుకు లింక్ కెనాల్ ను మంజూరు చేయించుకోవడం జరిగిందని తెలిపారు. నిర్దేశించిన గడువులోగా ఈ ప్రాజెక్టును పూర్తి చేస్తామని వెల్లడించారు.

## స్కూళ్ల రీఓపెన్ రోజే పుస్తకాలు, యూనిఫామ్

### జూన్ 6 నుంచి 19 వరకూ బడిబాట

### షెడ్యూల్ రిలీజ్ చేసిన స్కూల్ ఎడ్యుకేషన్ డిపార్ట్మెంట్

హైదరాబాద్, (**నేటి శుభోదయ):** తెలంగాణ రాష్ట్రంలో వచ్చే నెల 12న స్కూళ్ల రీ ఓపెన్ రోజునాడే పిల్లలకు పుస్తకాలు, యూనిఫామ్ అందించాలని సర్కారు నిర్ణయించింది. ప్రభుత్వ బడుల్లో ఎన్ రోల్ మెంట్ పెంపు కోసం జూన్ 6 నుంచి 19 వరకు ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కా ర్యక్రమాన్ని నిర్వ హిస్తున్నట్టు ప్రకటించింది. ఈ మేరకు షెడ్యూల్ రిలీజ్ చేసింది. వచ్చే నెల 6న గ్రా మసభలు నిర్వహించాలి. దీంట్లో మహిళా సంఘాలు, అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీలు, స్కూల్ టీచర్లు, హెడ్మాస్టర్, పేరెంట్స్, ఓల్డ్ స్టూడెంట్లు ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. అంగన్ వాడీ పిల్లలను సర్కారు ప్రైమరీ స్కూల్లలో చేర్పించేలా ప్లాన్ చేయాలని, ఐదో తరగతి పూర్తయిన స్టూడెంట్లను ఆరో తరగతిలో చేర్పించేలా చర్యలు తీసుకోవాలని ఆదేశాలు జారీచేశారు. 6న గ్రామ సభ నిర్వహించి, ఎన్ రోల్ మెంట్ కార్య క్రమాన్ని ప్రారంభించాలి. దీంట్లో మహిళా సంఘాలు, పేరెంట్స్, ఓల్డ్ స్టూడెంట్లు పాల్గొనేలా చూడాలి. 7న ప్రతీ ఇంటిని సందర్శించి, బడీడు పిల్లలను గుర్తించాలి. వీఈఆర్ అప్ డేట్ చేయాలి. 8 నుంచి 10వరకు కరపత్రాలతో ఇంటింటి ప్రచారం నిర్వహించాలి. అంగన్ వాడీ కేంద్రాలను సందర్శించాలి. డ్రాప్ ఔట్ పిల్లలను గుర్తించి బడిలో చేర్పించాలి. ప్రత్యేక అవసరాలు ఉన్న పిల్లలను గుర్తించి అందుబాటులో ఉన్న భవిత కేంద్రాల్లో చేర్పించాలి. 12న స్కూల్ రీఓపెన్ ను గ్రాండ్ గా నిర్వహించాలి. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల ఆధ్వర్యంలో చేపట్టిన పనులను ప్రజా ప్రతినిధులతో ప్రారంభించాలి. విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు, నోటు పుస్తకాలు, యూనిఫామ్ లను అందించాలి. ఇదే రోజు పేరెంట్ టీచర్ మీటింగ్ (పీటీఎం) నిర్వహించాలి. దీనికి ప్రజాప్రతినిధులను ఆహ్వానించాలి. 13న ప్రైమరీ బడుల్లో సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమం, హైస్కూళ్లలో బాల సభ నిర్వహించాలి. 16న ఎఫ్ ఎల్ ఎన్ అండ్ ఎల్ ఐ పి దినోత్సవం నిర్వహించాలి. 19న బడిబాట ముగింపు సందర్భంగా విద్యార్థులకు క్రీడా పోటీలు నిర్వహించాలి.

## ఆపరేషన్ సింధూర్ తో భారత సైన్యం సత్తా పాకిస్తాన్ కి అర్థమైంది

### ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ వెల్లడి

### దెందులూరులో ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తో కలిసి తిరంగా ర్యాలీలో పాల్గొన్న ఎంపీ పుట్టా మహేష్ కుమార్



దెందులూరు, ఏలూరు ,(**నేటి శుభోదయ):** ఆపరేషన్ సింధూర్ పేరుతో ఉగ్రవాద శిబిరాలను మట్టుపెట్టిన భారత సైన్యం సత్తా ఏమిటో పాకిస్తాన్ కు అర్థమైందని ఏలూరు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ తెలిపారు. ఆపరేషన్ సిందూర్ విజయవంతంతో భారత సైన్యాన్ని కీర్తిస్తూ దెందులూరులో ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ ఆధ్వర్యంలో ఆదివారం చేపట్టిన తిరంగా ర్యాలీకి ఎంపీ పుట్టా మహేష్ కుమార్ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. దెందులూరు ఎన్టీఆర్ విగ్రహం వద్ద నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు నిర్వహించిన తిరంగా ర్యాలీలో ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తో కలిసి ఎంపీ పుట్టా మహేష్ కుమార్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ పుట్టా మహేష్ కుమార్ మాట్లాడుతూ









ప్రాణాలను సైతం ఫణంగా పెట్టి ఉగ్రవాదుల ఏరివేత చేపట్టిన భారత సైన్యానికి యావత్తు దేశ ప్రజలు మద్దతుగా నిలిచారని తెలిపారు. యుద్ధభూమిలో వీర మరణం పొందిన మురళీనాయక్ దేశభక్తిని చాటి చెప్పి, ప్రజల మనసుల్లో చెరగని ముద్ర వేసుకున్నారని ఎంపీ పేర్కొన్నారు. తిరంగా ర్యాలీలో పాల్గొని విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి ఎంపీ పుట్టా మహేష్ కుమార్ కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం మాజీ సైనికులకు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తో కలిసి శాలువాలు కప్పి సన్మానించారు.



## జొన్నల కొనుగోలు కేంద్రాన్ని సందర్శించిన ఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి



సంగారెడ్డి జిల్లా: మే 18,(**నేటి శుభోదయ):** శ్రీనాథ్ చారి.. కల్హేర్ మండలం కేంద్రంలో నీ జొన్నల కేంద్రాన్ని సందర్శించిన నారాయణఖేడ్ శాసనసభ్యులు డాక్టర్ పట్లోళ్ల సంజీవరెడ్డి .అనంతరం వారు రైతులతో మాట్లాడుతూ రైతులు పండించిన పంటలను చివరి గింజ వరకు కొనుగోలు చేస్తామని రైతులకు హామీ ఇవ్వడం జరిగింది మరియు జొన్నల తూకం విషయంలో ఏలాంటి తప్పులు జరగకుండా చూసుకోవాలని రైతులకు అన్యాయం జరగకుండా చూసుకోవాలని అధికారులకు ఎమ్మెల్యే సూచించారు రైతులకు అన్ని విధాలుగా జొన్నల కోనుగోలు కేంద్రాలలో సదుపాయాలు చూసుకోవాలని అధికారులకు సూచించారు.ఈ కార్యక్రమంలో నరసింహారెడ్డి మాజీ సి డి సి చైర్మన్, వీర్ శెట్టి, జిత్తు రెడ్డి, మల్డొడ్డి తుకారాం,దేవిదాస్, జ్ఞానేశ్వర్ పాటిల్, రైతులు, వ్యవసాయ అధికారులు,తదితరులు ఉన్నారు.

# "ఇచ్చిన హామీలు అమలు చేయాల్సిందే

### ఉగ్రవాదం, మతోన్మాదం ఎప్పటికైనా ప్రమాదమే

### సిపిఐ నేత బాగం హేమంత రావు





ఖమ్మం,(**నేటి శుభోదయ):** కాంగ్రెస్ ఎన్నికలకు ఇచ్చిన ప్రతి హామీని అమలు చేయాలని సిపిఐ జాతీయ సమితి సభ్యులు భాగం హేమంతరావు డిమాండ్ చేశారు. హామీల అమలు కోసం తెలంగాణ రాష్ట్ర ప్రజలు ఎదురు చూస్తున్నారని ఇప్పటికే జాప్యం జరిగిందన్న భావన, అసంతృప్తి ప్రజల్లో పెరుగుతుందని ఆయన అన్నారు. ఖమ్మం 40వ డివిజన్ మహాసభకు అధ్యక్ష వర్గంగా బానాల వీరబాబు, శివచరణ్ లు వ్యవహరించారు. మహాసభకు ముఖ్య అతిథిగా హాజరైన హేమంతరావు మాట్లాడుతూ గత ప్రభుత్వం పదేళ్ల పాటు ప్రజా సమస్యలను పరిష్కరించడంలో విఫలం చెందిందని ప్రజలు మార్పు కోరుతూ కాంగ్రెస్ పార్టీకి -అధికారం అప్పగించారన్నారు. అధికార మార్పిడి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలను అమలు చేయాలని ప్రజలు కోరుకుంటున్నారని ముఖ్యంగా నూతన రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్లు, పింఛన్ల పెంపు కోసం ప్రజలు ప్రభుత్వం వైపు చూస్తున్నారన్నారు. భూ భారతిని కూడా ఎటువంటి లోపాలకు తావివ్వకుండా నిర్వహించాలన్నారు. ఉగ్రవాదం, మతోన్మాదం దేశానికి ఎప్పటికైనా ప్రమాదమేనని హేమంతరావు స్పష్టం చేశారు. ఉగ్రవాద నిర్మూలనకు సంబంధించి సిపిఐ పూర్తి మద్దతునిస్తుందని అదే సమయంలో మతోన్మాద చర్యలను సైతం తీవ్రంగా ఖండిస్తుందని ఆయన తెలిపారు. జమ్ము కశ్మీర్ ఘటన తర్వాత మోడీ ప్రభుత్వం యుద్ధానికి ఎందుకు తెర లేపిందో ఆ తర్వాత ఎందుకు యుద్ధం నుంచి విరమించుకున్నదో అర్థం కావడం లేదని కానీ బిజెపి మాత్రం యుద్ధానికి ఉగ్రవాద చర్యలకు మతం రంగు పూస్తుందని ఆయన తెలిపారు. గతంలో అలీన దేశంగా భారత్ ఒక ప్రత్యేకతను సంతరించుకున్నదని కానీ ఇప్పుడు ట్రంప్ చేతిలో మోడీ కీలుబొమ్మగా మారి భారత దేశ "అస్థిత్వానికే ప్రమాదం తెచ్చిపెడుతున్నారని హేమంతరావు ఆరోపించారు. భారత్, పాకిస్తాన్ మధ్య యుద్ధానికి సంబంధించి చేసిన వ్యాఖ్యలపై కనీసం ఖండన ఇచ్చే స్థితిలో ఎన్డీఏ ప్రభుత్వం లేదని ఆయన తెలిపారు. భారత్ వ్యతిరేక నిర్ణయాలు - తీసుకుంటున్న ట్రంప్ ముందు సాగిలపడటమంటే భారతదేశ ఆత్మభిమానాన్ని దెబ్బతీయడమేనన్నారు. సుదీర్ఘ పోరాట చరిత్ర కలిగిన భారత కమ్యూనిస్టు పార్టీ 100వ సంవత్సరంలోని అడుగిడిందని శత వసంత సంబురాలను వాడవాడలా - నిర్వహించాలన్నారు. ఈ సభలో సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి దండి సురేష్, రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్ మహ్మద్ -మౌలానా, నగర కార్యదర్శి ఎస్కే జానిమియా, కార్పొరేటర్ బిజి క్లెమెంట్ తదితరులు ప్రసంగించగా రాష్ట్ర సమితి సభ్యులు -జమ్ముల జితేందర్రెడ్డి, యర్రాబాబు, ఏపూరి లతాదేవి, కొండపర్తి గోవిందరావు, సిద్దినేని కర్ణకుమార్, జిల్లా కార్యవర్గ సభ్యులు మహ్మద్ సలాం, పోటు కళావతి, తాటి వెంకటేశ్వరరావు, తోట రామాంజనేయులు, మేకల శ్రీనివాస్, పగడాల మల్లేష్, పట్టణ నాయకులు గాదె లక్ష్మి నారాయణ, యానాలి సాంబశివరెడ్డి, నూనె శశిధర్, ఏనుగు గాంధీ, తాటి నిర్మల, వరదా నర్సింహారావు, -యాకూబ్, మాలకొండయ్య, మాజీ కౌన్సిలర్ మేకల పుల్లయ్య, వల్లపు వీరన్న, ఆడెపు అశోక్, బానాల భారతమ్మ, బానాల -రాములు, పాకాలపాటి నాగరాజు, మహేష్ బాబు తదితరులు పాల్గొన్నారు.

## తోటల చెరువుపల్లి లోఘనంగా జరిగిన శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం





నేటి శుభోదయ (ఏపీ బ్యూరో చంద్ర) (వరికుంటపాడు/ ఉదయగిరి): ఉదయగిరి నియోజకవర్గం వరికుంటపాడు మండలంలోని తోటల చెరువుపల్లి గ్రామంలో దాతలు, గ్రామస్తుల సహకారంతో నిర్మించిన శ్రీ ఆంజనేయ స్వామి విగ్రహ ప్రతిష్ట మహోత్సవం ఆదివారం వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా వేద పండితులు, హెూమాలు పూజలు, అభిషేకాలు నిర్వహించి విగ్రహ ప్రతిష్ట చేశారు. ఈ కార్యక్రమంలో తోటల చెరువుపల్లి గ్రామస్తులు పాల్గొన్నారు

## హైదరాబాద్- వైజాగ్ వయా ఖమ్మం మీదుగా

## ఈ హైవే ఎక్కితే జస్ట్ 8 గంటల్లోనే





హైదరాబాద్, ఖమ్మం, నేటి శుభోదయ ( మాధవరావు యెగినాటి, నేటి శుభోదయ తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ ) ::: ఆంధ్రప్రదేశ్ - తెలంగాణను కలుపుతూ కేంద్రం నిర్వహిస్తున్న నిర్మిస్తున్న గ్రీన్‌ఫీల్డ్ ఎక్స్ప్రెస్ హైవే త్వరలోనే ప్రారంభానికి సిద్ధమవుతోంది. ఈ రహదారికి 365 బి జీ అని నామకరణం చేశారు. ఆగస్టు 15 నాటికి ఈ హైవేను ప్రారంభించాలని శరవేగంగా ఏర్పాటు చేస్తున్నారు. ఖమ్మం - దేవరపల్లి మధ్య 162 కిలోమీటర్ల మేర నిర్మిస్తున్న ఈ రహదారి మిగిలిన వాటికంటే పూర్తి భిన్నమైనది. పచ్చటి పొలాల మధ్యలో నుంచి ప్రకృతిని ఆస్వాదిస్తూ ప్రయాణం సాగించవచ్చు. ఈ గ్రీన్ ఫీల్డ్ హైవే పూర్తయితే హైదరాబాద్ నుంచి విశాఖపట్నం మధ్య 125 కిలోమీటర్ల దూరం తగ్గుతుంది. మూడేళ్ల క్రితం ఖమ్మం నుంచి ప్రస్తుత తూర్పుగోదావరి జిల్లాలోని దేవరపల్లి వరకు గ్రీన్ ఫీల్డ్ ఎక్స్ప్రెస్ రహదారి నిర్మాణం చేపట్టారు. దేవరపల్లి - తల్లాడ జాతీయ రహదారి డైమండ్ జంక్షన్?/ రెండు కిలోమీటర్ల దూరంలో గ్రీన్ ఫీల్డ్ హైవే ప్రారంభమవుతుంది. 162 కిలోమీటర్ల దూరం ఉన్న నాలుగు వరుసల గ్రీన్ ఫీల్డ్ హైవే ను పచ్చటి పొలాల మధ్యలో ఏర్పాటు చేస్తున్నారు.4609 కోట్ల రూపాయలతో నిర్మించే ఈ రహదారి కోసం 31 గ్రామాల్లో 1996 ఎకరాలను కేంద్ర ప్రభుత్వం సేకరించింది. ఖమ్మం - దేవరపల్లి గ్రీన్ ఫీల్డ్ జాతీయ రహదారిని హైదరాబాద్ - విశాఖపట్నం దూరం తగ్గించేందుకు ప్రధానంగా నిర్మిస్తున్నారు. హైదరాబాద్ నుంచి విశాఖపట్నం వెళ్లాలంటే 676 కిలోమీటర్లు సుమారు 12 గంటల పాటు ప్రయాణించాలి. ప్రధానంగా విజయవాడ మీదుగా వెళ్లాల్సి ఉంటుంది. ఈ కొత్త రహదారి పూర్తయితే విజయవాడ వెళ్లకుండానే సుమారు 125 కిలోమీటర్ల దూరం తగ్గుతుంది. 8 గంటల్లోనే విశాఖ నుంచి హైదరాబాద్ చేరుకోవచ్చు. అలా నాలుగు గంటలు ఆదా అవుతుంది.

## ఏకే గ్రూప్ రియల్ ఎస్టేట్ చైర్మన్ ఎండి అన్వర్ ఖాన్ ఘనంగా జన్మదిన వేడుకలు.....



చేవేళ్ల నియోజకవర్గం మే 18 (**నేటి శుభోదయ):** మొయినాబాద్ మున్సిపాలిటీ లో ఆదివారం నాడు ఏకే గ్రూప్ రియల్ ఎస్టేట్ చైర్మన్ ఎండి అన్వర్ ఖాన్ జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు యువజన సంఘాల నాయకులు పూలమాల శాలువాతో ఘనంగా సత్కరించారు ఈ కార్యక్రమంలో ఆలిండియా అంబేద్కర్ యువజన సంఘము తెలంగాణ రాష్ట్ర ఉపాధ్యక్షులు బేగరి రాజు, ఏకే గ్రూప్ సభ్యులు ఎండి నూర్ భాయ్, ఎండి షకిల్, యండి అంజాద్ భాయ్, రాఫిక్ భాయ్, ఖాదీర్ భాయ్, గ్రూప్ సభ్యులు పాల్గొన్నారు

## అనుమతులు ఒకచోట నిర్వహణ మరొక చోట

### మామూళ్ల మత్తులో ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ అధికారులు





నేటి శుభోదయ (ఏపీ బ్యూరో చంద్ర) ( ఉదయగిరి): రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ఆలోచించి ఆచితూచి ప్రజల దగ్గర నుంచి ఫిర్యాదులు రాకుండా నిర్వహించేలా తగు జాగ్రత్తలు తీసుకొని మద్యం పాలసీ విడుదల చేసింది. కానీ మద్యం దుకాణాలు పాడుకున్నా ఎం బి గుత్తేదారులు ప్రభుత్వం కన్నుకప్పి అనుమతి ఒకచోట ఉంటే వ్యాపారం మరొకచోట చేస్తూ లాభాలు గడిస్తున్నారు. తమకేది పట్టనట్టు గుత్తేదారులు ఇచ్చే మామూళ్ల మత్తులో ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ అధికారులు జోగుతున్నారు. ఇందుకు ఉదాహరణ ఉదయగిరి మండలం గండిపాలెం లో వెలసిన ఎం ఆర్ ఎస్ బ్రాందీ షాపు . ప్రభుత్వం బెల్టు షాపులు నిర్వహించటం నేరమని చెబుతున్నప్పటికీ ఉదయగిరి సర్కిల్ పరిధిలో లెక్కకు మించి బెల్టు షాపులు ఉన్నాయని చెప్పటంలో అతిశయోక్తి కాదు. ఇటీవల ఉదయగిరి మండలం వెంకటరావుపల్లి గ్రామంలో పార్లమెంటు సభ్యులు శాసనసభ్యులు ఉన్న సభలోనే మహిళలు తమ గ్రామంలో బెల్ట్ షాపు తొలగించాలి అంటూ విన్నవించుకున్నారు. శాసనసభ్యులు గట్టి ఆదేశాలు జారీ చేసినప్పటికీ బెల్టు షాపుల జోలికి అధికారులు వెళ్లలేదని సదర మహిళలు అంటున్నారు. ప్రజల దగ్గర వేతనాలు తీసుకునే ప్రభుత్వ అధికారులు ఆత్మ విమర్శ చేసుకొని అనధికారికా బెల్ట్ షాపులపై బ్రాందీ షాపులపై చర్యలు తీసుకోవాలని మండల ప్రజలు కోరుతున్నారు. ప్రస్తుతం ఉదయగిరి ఎక్సైజ్ అండ్ ప్రొహిబిషన్ సిఐ గా విధులు నిర్వహిస్తున్న అధికారి తాను కూడా విలేకరిని అని చెప్పుకోవటం హాస్యాస్పదంగా ఉందని సీఐ ఉద్యోగం ఉన్నప్పటికీ విలేఖరి అని చెప్పుకోవడం ఏమిటో ఎవరికి అర్థం కావడం లేదని పలువురు అంటున్నారు.

## ప్రజలకు మెరుగైన వైద్యం అందించాలి

### హెల్త్ క్యాంపు ను సందర్శించిన ఎమ్మెల్యే సంజీవరెడ్డి



సంగారెడ్డి జిల్లా: మే 18,(నేటి శుభోదయ ప్రతినిధి శ్రీనాథ్ చారి):..సిర్గాపూర్ మండల పరిధిలోని రూప్ల తండాలో గత కొద్ది రోజులుగా చికెన్ గున్యా లక్షణాలతో తండావాసులు బాధపడుతున్నారని అట్టి విషయం గమనించిన ఖేడ్ ఎమ్మెల్యే సంజీవరెడ్డి లి వెంటనే స్పందించి జిల్లా వైద్య అధికారికి గాయత్రిదేవి ఫోన్ చేసి తండాలో వెంటనే హెల్త్ క్యాంపును ఏర్పాటు చేసి రోగులకు సరైన వైద్యం అందించాలని ఎమ్మెల్యే తెలిపారు. ఆదివారం నాడు నారాయణఖేడ్ ఎమ్మెల్యే తండాకు ప్రత్యక్షంగా వెళ్లి హెల్త్ క్యాంపు సందర్శించి రోగుల యొక్క ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు అలాగే తండావాసులకు భయాందోళనలకు గురికావద్దని అండగా ఉంటామని భరోసా ఇవ్వడం జరిగింది రోగులు పూర్తిగా కోలుకునే వరకు వైద్య సేవలు తాండాలు పూర్తిస్థాయిలో అందించాలని వైద్య అధికారికి సూచించారు.

## ఏఐవైఎఫ్ జాతీయ సమితి సభ్యులుగా నానబాల



ఖమ్మం,(**నేటి శుభోదయ):** అఖిల భారత యువజన సమాఖ్య (ఏఐవైఎఫ్) జాతీయ సమితి సభ్యులుగా ఖమ్మం జిల్లా ఏఐవైఎఫ్ కార్యదర్శి నానబాల రామకృష్ణ ఎన్నికయ్యారు. తిరుపతిలో ఈనెల 15 నుంచి 18 వరకు జరిగిన జాతీయ మహాసభలో ఈ ఎన్నిక జరిగింది. జాతీయ మహాసభలకు ఖమ్మం జిల్లా నుంచి ప్రతినిధులుగా శ్రీనాథ్రెడ్డి, ఎం. ఉపేందర్, కొల్లి రవి, గనపారపు ఉపేందర్ హాజరయ్యారు. నానబాల రామకృష్ణ మాట్లాడుతూ దేశ జనాభాలో సగ భాగం కలిగిన యువతను పాలక వర్గాలు విస్మరిస్తున్నాయని ఉపాధి, ఉద్యోగ అవకాశాలు లేక యువశక్తి నిర్వీర్యమవుతుందన్నారు. యువజన ఉద్యమాలే సమాజ దిశ దశను మారుస్తాయన్న నేపథ్యంలో బలమైన యువజన ఉద్యమ నిర్మాణం కోసం కృషి చేయనున్నట్లు తెలిపారు.

## గుడివాడ ఎమ్మెల్యే వెనిగండ్ల రామును మర్యాదపూర్వకంగా కలిసిన బండిరామకృష్ణ



గుడివాడ, మే 18 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ): కృష్ణాజిల్లా కో-ఆపరేటివ్ మార్కెటింగ్ సొసైటీ చైర్మన్‌లి గా ఎన్నికైన సందర్భంగా వెనిగండ్ల రామును బండి రామకృష్ణ మర్యాదపూర్వకంగా కలిశారు. అనంతరం ఇరువురు కూటమి ప్రభుత్వ అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలపై కొద్దిసేపు రాము తో, బండి రామకృష్ణ బూరగడ్డ శ్రీకాంత్ ముచ్చటించారు. పార్లమెంట్ ఎన్నికల నిర్వహణ కన్వీనర్ గా బండిరామకృష్ణ తనదైన శైలిలో కృషిచేసి కూటమి నాయకుల విజయానికి రామకృష్ణ చేసిన కృషిని ఎమ్మెల్యే కొనియాడుతూ సమర్ధుడికి రైతులకు సేవ చేసే అవకాశం కలగడం పట్ల వారు హర్షం వ్యక్తం చేసి రామకృష్ణ కు అభినందనలు తెలిపారు. తమ సహకారం ఎప్పుడూ ఉంటుందని రైతు సంక్షేమం కొరకు కృషి చేయాలని కోరారు. రామకృష్ణ కృతజ్ఞతలు తెలియజేసి కూటమి ప్రభుత్వానికి వన్నె తెచ్చేలా రైతులకు సేవలందించేందుకు నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో గుడివాడ నియోజవర్గ జనసేన ఇంచార్జ్ బూరగడ్డ శ్రీకాంత్, పట్టణ ఉపాధ్యక్షులు వేమూరి త్రినాథ్, గుండు వెంకటరావు, సోమరౌతు కనకదుర్గ, మరియు మచిలీపట్నం నాయకులు గడ్డం రాజు,కొండ మేస్త్రి, కోటి, మైఖేల్, కోన ఏడుకొండలు తదితరులు పాల్గొన్నారు.

## పలు వివాహ వేడుకల్లో పాల్గొన్న ఆకుపాటి



నేటి శుభోదయ ( ఏపీ బ్యూరో చంద్ర) ( పామూరు/ సిఎస్ పురం): సి ఎస్ పురం పట్టణం లో జరిగిన బండారు కళ్యాణ్ బాబు,నాగమణి ల వివాహ వేడుక, మిట్టపాలెం నారాయణస్వామి ఆలయంలో జరిగిన రావూరి మోహన్,సౌజన్యల వివాహ వేడుకలో పాల్గొని దంపతులను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపిన ప్రకాశం జిల్లా ఎంపీటీసీల సంఘం అధ్యక్షులు డాక్టర్ ఆకుపాటి వెంకటేష్ మరియు మిత్రులు



## జిల్లాలో జనసేన పార్టీ బలోపేతమే లక్ష్యం

సేవా కార్యక్రమాలతో ప్రజల్లోకి బలంగా వెళ్దాము

ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను



విజయవాడ, మే 18 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ): విజయవాడ సెంట్రల్ నియోజకవర్గం 36వ డివిజన్ శారదా కాలేజ్ సెంటర్లో జన సేన పార్టీ నాయకులు రుద్ర శేఖర్ నాయుడు ఆధ్వర్యంలో జెండా దిమ్మ ఆవిష్కరణ, మజ్జిగ చలివేంద్రం ప్రారంభోత్సవం కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జనసేన పార్టీ ఎన్ టీ ఆర్ జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభాను హాజరయ్యారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి ఉదయభాను మాట్లాడుతూ జనసేన పార్టీ బలోపేతమే లక్ష్యంగా క్షేత్రస్థాయిలో పనిచేయాలని ప్రతి ఒక్క జన సైనికుడికి పిలుపునిచ్చారు. డివిజన్ స్థాయిలో జనసేన పార్టీ లక్ష్యాలను, సిద్ధాంతాలను ప్రజల్లోకి బలంగా తీసుకు వెళ్లడం, పార్టీకి ఆకర్షితులుగా ఉన్న వారిని




పార్టీలో చేర్చడానికి కృషిచేయాలన్నారు. కూటమిలో భాగ్యస్వామ్యమైనందుకు ప్రతి ఒక్క కార్యకర్త ప్రజా సమస్యల పరిష్కారం కొరకు అధికారుల వద్దకు వెళ్లి సమస్యలు పరిష్కరించాలని సూచించారు. పార్టీలో కార్యకర్తగా ఉంటూ రుద్ర శేఖర్ నాయుడు పార్టీ బలోపేతం కోసం ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ప్రజలకు సేవా కార్యక్రమాలు అమలు చేస్తూ ప్రజల వద్దకి జనసేన పార్టీ నాయకులు కార్యకర్తలు బలంగా వెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో సెంట్రల్ నియోజకవర్గ సమన్వయకర్త బొల్లిశెట్టి వంశీ కృష్ణ , జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి అమ్మిశెట్టి వాసు , నగర ఉపాధ్యక్షులు కామల్ల సోమనాథ%శీ% , జగ్గయ్యపేట మున్సిపాలిటీ వైస్ చైర్మన్ తుమ్మల ప్రభాకర్ రావు , జనసేన పార్టీ కార్పొరేటర్లు మహదేవపు అప్పాజీ , మరుపిళ్ల రాజేష్ , సెంట్రల్ ఆంధ్ర జోన్ కో కన్వీనర్ కొప్పిరెడ్డి సూర్య నారాయణమూర్తి (ఎస్ ఎన్ మూర్తి) , కృష్ణా పెన్నా రీజియన్ కోఆర్డినేటర్ మల్లెపు విజయలక్ష్మి , జనసేన పార్టీ సీనియర్ నాయకులు అజయ్ ఠాకూర్ వర్మ , డాక్టర్ కొండవీటి సంతోష్ కృష్ణ , విజయవాడ నగరానికి చెందిన పలువురు డివిజన్ అధ్యక్షులు, జన సైనికులు, వీరమహిళలు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.




## నేడు ఆకుపాటి ఆధ్వర్యంలో నందనవనంలో జరగనున్న అన్నదాన కార్యక్రమం




నేటి శుభోదయ ( ఏపీ బ్యూరో చంద్ర) ) కనిగిరి/ హనుమంతుని పాడు): కనిగిరి నియోజకవర్గం హనుమంతునిపాడు మండలం నందనవనం గ్రామంలో వెలసివున్న శ్రీశ్రీశ్రీ నాగ పరివార సమేత పోలేరమ్మ తిరుణాల మహోత్సవం సందర్భంగా పామూరు పట్టణ కాపు నాయకులు, ప్రముఖ రియల్ ఎస్టేట్ వ్యాపారి ఆకుపాటి రమణయ్య, రాములమ్మ దంపతుల ఆధ్వర్యంలో ప్రతి ఏటా భక్తులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. ఆ క్రమంలో నేడు ఆలయ ప్రాంగణంలో భక్తులకు భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆకుపాటి దంపతులు తెలిపారు. ఈ కార్యక్రమంలో కుటుంబ సభ్యులు బంధువులు మిత్రులు పాల్గొన్నారు

## చలివేంద్రమును ప్రారంభించిన డాక్టర్ ఉగ్ర, చుంచు కొండయ్య



నేటి శుభోదయ( ఏపీ బ్యూరో చంద్ర) (కనిగిరి /పామూరు): కనిగిరి నియోజకవర్గం పామూరు మండలం కంబాలదిన్నె గ్రామంలో వేసవి దృష్ట్యా గ్రామస్తులకు మంచి నీటిని అందించేందుకు చలివేంద్రమును ప్రారంభించిన కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, మోపాడు రిజర్వాయర్ చైర్మన్ చుంచు కొండయ్య.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ డాక్టర్ ఉగ్ర సారధ్యంలో కనిగిరి నియోజకవర్గం లో అభివృద్ధి సంక్షేమం వేగంగా జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పామూరు మండల తెలుగు రైతు అధ్యక్షులు మన్నం రమణయ్య, పలువురు టిడిపి నాయకులు పాల్గొన్నారు

## మాదిరెడ్డి మాల కొండారెడ్డిని పరామర్శించిన డాక్టర్ ఉగ్ర, యారవ



నేటి శుభోదయ (ఏపీ బ్యూరో చంద్ర) (కనిగిరి/పామూరు): మండలంలోని డివి పల్లి గ్రామానికి చెందిన మాదిరెడ్డి మాల కొండారెడ్డి ఇటీవల అనారోగ్యానికి గురి కావడం జరిగింది. ఈ సందర్భంగా కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్ర నరసింహారెడ్డి, కనిగిరి ఏఎంసీ చైర్మన్ యారవ రమా శ్రీనివాస్ లు మాలకొండ రెడ్డిని పరామర్శించి, ఆరోగ్య వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఆయన త్వరగా కోలుకోవాలని వారు ఆకాంక్షించారు.

## కనిగిరి ఏఎంసి చైర్మన్ యారవ రమా శ్రీనివాస్ కు వివాహ ఆహ్వాన పత్రికను అందించిన రామిశెట్టి



నేటి శుభోదయ (ఏపీ బ్యూరో చంద్ర) ( కనిగిరి/పామూరు) : ఈనెల 21వ తేదీన వరికుంటపాడు వద్ద వెలసి ఉన్న శ్రీ గోదాదేవి పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో జరగనున్న రామిశెట్టి వారి వివాహ వేడుకలకు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించాలని కోరుతూ వివాహ ఆహ్వాన పత్రికను కనిగిరి ఏఎంసి చైర్మన్ యారవ రమా శ్రీనివాస్ కు అందించిన జనసేన నాయకులు రామిశెట్టి సునీల్, యలమందల రహిముల్లా, తదితరులు

## గట్లా వారి వివాహ వేడుకలో పాల్గొన్న డాక్టర్ ఉగ్ర, యారవ



నేటి శుభోదయ )ఏపీ బ్యూరో చంద్ర) (కనిగిరి /పామూరు): మండలంలోని డివి పల్లి గ్రామంలో జరిగిన గట్లా వారి వివాహ వేడుకలో పాల్గొని వధూవరులను ఆశీర్వదించి వివాహ శుభాకాంక్షలు తెలిపిన కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్క ఉగ్ర నరసింహారెడ్డి, కనిగిరి ఏఎంసీ చైర్మన్ యారవ రమా శ్రీనివాస్. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు టిడిపి నాయకులు పాల్గొన్నారు



# ఇల్లందు లో నేను చెప్పిందే చట్టం

### చట్టం కూడా నాకు చుట్టమే అందుకే నాకు నచ్చింది చేస్తా ప్రభుత్వ రోడ్డు ని కూడా కబ్జా చేస్తా ౧- అధికార పార్టీ నాకు అండగా ఉందినే ధీమా

ఖమ్మం, ఇల్లందు, **(నేటి శుభోదయ):** ఇల్లందు మున్సిపాలిటీ పరిధిలో అధికార పార్టీ అక్రమాలకు అడ్డు అదుపు లేకుండా



పోతుంది. గత ప్రభుత్వ హయాంలో రజకుల సంక్షేమం కోసం స్థానిక మాజీ ఎమ్మెల్యే హరిప్రియ నాయక్ అప్పుడున్న తన ఎమ్మెల్యే నిధుల నుంచి కొంత డబ్బులు వెచ్చించి రజక భవన్( ధోబి ఘాట్ ) నిర్మించడం జరిగింది . అది కూడా అసంపూర్తిగా పనులు నిర్మాణం జరిగి తర్వాత ఎన్నికలు రావడం ఎన్నికల్లో హరిప్రియ నాయక్ ఓడిపోవడం పనులు ఎక్కడ అక్కడికి కుంటుపడిపోయిన పరిస్థితి నెలకొంది. దోబి ఘాటుకి ప్రక్కన ఖాళీ స్థలం దాని వెనకాల మున్సిపాలిటీ సిసి రోడ్డు రెండిటిని కలుపుకొని అధికార పార్టీకి సంబంధించిన ఒక ప్రబుద్ధుడు ఏకంగా పహరి గోడ నిర్మాణం చేస్తున్న నామ మాత్రపు చర్యలకే మున్సిపాలిటీ అధికారులు పరిమితం అవుతున్నారనే అనడానికి నిదర్శనం. ఎవరైనా అక్కడ వెళ్లి నిరసన వ్యక్తం చేసి అధికారుల దృష్టికి తీసుకెళ్లినప్పుడు వారి సిబ్బందిని పంపించి పనులు ఆపేస్తున్నారు. తప్ప తర్వాత ఎలాంటి నిర్మాణాలకు కూడా ఆపట్లేదు.





తక్షణమే నిర్మాణం చేసిన గోడను కూల్చి మాకు తగిన న్యాయం చేయాలని చెప్పి రజక సంఘం నాయకులు డిమాండ్ చేస్తున్నారు. అదే కాకుండా గతంలో సింగరేణి ఓసి ఏర్పాటు కోసం ఈ ప్రాంతంలో ఉన్న ఇల్లులను కొంత తొలగించడం జరిగింది . ఇల్లులు తొలగించిన దాని కన్నా ముందు ఎవరైతే అధికార పార్టీకి సంబంధించిన ఒక ప్రబుద్ధుడు నిర్మాణం చేస్తున్నాడో అక్కడ ప్రభుత్వం నిర్మించిన సిమెంటు రోడ్డు కూడా ఉన్నది. రోడ్డుని కూడా వదలకుండా నేనే రాజు నేనే మంత్రి అన్న విధంగా ఇల్లందులో కొంతమంది అధికార పార్టీకి సంబంధించిన వ్యక్తుల ప్రోత్బలంతోనే ఏలాంటి ఆధారాలు లేకుండా ప్రభుత్వ భూమిలో కూడా నిర్మాణం చేస్తున్నాడు. తక్షణమే ప్రభుత్వ అధికారులు చర్య తీసుకొని అతనిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఇలాంటి ప్రభుత్వ స్థలాలను కానీ రోడ్లను కానీ ఆక్రమించే వారి పైన కఠిన చర్యలు తీసుకుంటే తప్ప ఈ విధానాలు ఎట్టి పరిస్థితుల ఆగవు. ఇదే కాకుండా అనేక ప్రాంతాలలో అక్రమ నిర్మాణాలు జరిపిస్తున్న అధికారులు తూతూ మంత్రంగా పర్యవేక్షిస్తున్నారు తప్ప ఎలాంటి చర్యలు తీసుకోవట్లేదు అని కొంతమంది మున్సిపల్ అధికారుల యొక్క చేతివాటమే దీంట్లో ప్రధాన పాత్ర కూడా ఊహాగానాలు వినిపిస్తున్నాయి. ఆ చేతివాటం చూపించే అధికారులు పైన కూడా శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని ప్రభుత్వాన్ని రజక సంఘాలు





డిమాండ్ చేస్తున్నాయి. చర్యలు తీసుకుంటాం అక్రమ నిర్మాణం చేపట్టిన విషయం మా దృష్టికి రావడం జరిగింది. తక్షణమే మా సిబ్బందిని పంపించి నిర్మాణ ఆపిచ్చడం జరిగింది . అదే కాకుండా వారి దగ్గర ఏమైనా ఆధారాలు ఉన్నాయో తక్షణమే తీసుకురావాలని దీనిపైన సమగ్ర విచారణకు రెవెన్యూ డిపార్ట్మెంట్ కూడా లేఖలు పంపించడం జరిగింది. రెవిన్యూ డిపార్ట్మెంట్ నుంచి వచ్చిన వివరణ ఆధారంగా ఆ వ్యక్తి పైన శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని ఇల్లందు మున్సిపల్ కమిషనర్ చింత శ్రీకాంత్ వివరించారు.

### మాకు న్యాయం చేయాలి

ప్రభుత్వం మాకు ఏదైతే కేటాయించిన ధోబి ఘాట్ స్థలం యొక్క పూర్తి హక్కులు మా సంఘానికి ఉంటాయి . మా రజక సంఘం కు రాసిన విధంగా ఒక వ్యక్తి మా స్థలంలో పహరి గోడ నిర్మాణం చేస్తున్నారు తక్షణమే నిర్మాణాన్ని కూల్చివేసి మాకు అన్ని విధాలుగా ప్రభుత్వం అండగా నిలవాలని ప్రభుత్వాన్ని అధికారులకు విజ్ఞప్తి చేస్తున్నాం అని రజక సంఘం నాయకులు కృష్ణ అభ్యర్థించారు.

# నేడు సిపిఎం నేత కామ్రేడ్ పుచ్చలపల్లి సుందరయ్య వర్ధంతి

ఖమ్మం, హైదరాబాద్, నేటి శుభోదయ ::: ( మాధవరావు యెగినాటి, నేటి శుభోదయ , తెలంగాణ రాష్ట్ర కోఆర్డినేటర్ ) ::: పుచ్చలపల్లి సుందరయ్య (1913 %-% 1985) ప్రముఖ కమ్యూనిస్టు నాయకుడు. తెలంగాణా రైతాంగ సాయుధ పోరాట వీరుడు, స్వాతంత్ర్య సమర యోధుడు. కమ్యూనిస్టు గాంధీగా పేరొందిన సుందరయ్య తెలుగునాట కమ్యూనిస్టు ఉద్యమ నిర్మాతలలో ప్రముఖుడు. కులవ్యవస్థను నిరసించిన ఇతను అసలు పేరు పుచ్చలపల్లి సుందరరామిరెడ్డి లోని రెడ్డి అనే కులసూచికను తొలగించుకున్నాడు. సహచరులు ఇతనును "కామ్రేడ్ పి.ఎస్." అని పిలిచేవారు. ఇతను నిరాడంబరతతో ఆదర్శ జీవితం గడిపాడు. స్వాతంత్ర్య సమరంలోని అనేక ఉద్యమాల్లో పాల్గొన్నాడు. సుందరయ్య భార్య కూడా సీపీఐ-ఎంలోని ముఖ్య నాయకురాలు. తెలంగాణ ప్రజల పోరాటం - దాని పాఠాలు, విశాలాంధ్రలో ప్రజారాజ్యం వంటి పుస్తకాలు, నివేదికలు రాశాడు. పార్లమెంటు సభ్యునిగా సుదీర్ఘ కాలం పనిచేశాడు, ఆ సమయంలో పార్లమెంటుకు కూడా సైకిల్ మీద వెళ్ళేవాడు. ఒక మహాసభ సందర్భంగా సభా ప్రాంగణంలో మలవిసర్జన చేస్తున్న వ్యక్తులను ఇది తగదని తెలిపిన వినకపోవడంతో తానే స్వయంగా చేతులతో ఎత్తి మలవిసర్జన దూరంగా పడవేసిన మహోన్నత వ్యక్తి పుచ్చలపల్లి సుందరయ్య.

### జననం విద్యాభ్యాసం

పుచ్చలపల్లి సుందరయ్య, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా విడవలూరు మండలం, అలగానిపాడు గ్రామంలో ఒక భూస్వామ్య కుటుంబంలో 1913, మే 1 న జన్మించాడు. తండ్రి వెంకటరామిరెడ్డి, తల్లి శేషమ్మ. తల్లిదండ్రులు ఇతనికు సుందరరామిరెడ్డి అని పేరు పెట్టారు. ఆరేళ్ళ వయసులో తండ్రి మరణించాడు. ప్రాథమిక విద్యను వీధిబడిలోనే పూర్తిచేసాడు. తరువాత అక్కయ్య వాళ్ళ ఇంటివద్ద ఉంటూ తిరువళ్ళూరు, ఏలూరు, రాజమండ్రి, మద్రాసు లలో చదివాడు. ఇతనిని "కమ్యూనిస్టు గాంధీ" అంటారు. పార్లమెంటు భవనంలో చప్రాసీల సైకిళ్లతోపాటు ఇతని సైకిలు కూడా స్టాండులో ఉండేది. రాష్ట్ర విధానసభలోనూ అదే సైకిలును ఉపయోగించాడు. పెళ్ళి చేసుకున్న తర్వాత సంతానం కలిగితే తన ప్రజాసేవకు ఆ బంధాలు, బాంధవ్యాలు అడ్డుతగులుతాయని పెళ్ళికాగానే కుటుంబ నియంత్రణ శస్త్రచికిత్స చేయించుకొన్నాడు. తండ్రి నుంచి వంశపారంపర్యంగా లభించిన ఆస్తిని నిరుపేద ప్రజలకు పంచివేశాడు.1985, మే 19న మద్రాసులోని అపోలో ఆస్పత్రిలో పుచ్చలపల్లి కన్నుమూశాడు. హైదరాబాద్ భాగ్‌లింగంపల్లిలో ఆయన పేరుతో గ్రంథాలయం, ఆడిటోరియం, పార్కు ఏర్పాటయ్యాయి. గాంధీజీ నిరాడంబరత, ప్రకాశం వంటి ప్రజా సాన్నిహిత్యం, పటేలు వంటి పట్టుదల, నెహ్రూ వంటి రాజకీయ పరిణతి సుందరయ్యలో ఉన్నాయని పాతతరం నాయకులు వర్ణిస్తారు.

### రాజకీయాలు, కమ్యూనిస్టు ఉద్యమం.

గాంధీజీ నాయకత్వం పట్ల ఆకర్షితుడై, సుందరయ్య 1930లో తన 17వ యేట ఉన్నత పాఠశాల రోజుల్లోనే స్వాతంత్ర్యోద్యమంలో పాల్గొన్నాడు. సైమన్ కమిషన్ వ్యతిరేక ప్రదర్శనలలోను, ఉప్పు సత్యాగ్రహం లోను, సహాయ నిరాకరణోద్యమం లోను పాల్గొని కారాగార శిక్ష అనుభవించాడు. అతనిని నిజామాబాద్, బోర్స్టల్ స్కూలులో ఉంచారు. ఆ సమయంలో అతనికి కమ్యూనిస్టులతో పరిచయం ఏర్పడింది. విడుదల అయినాక తన స్వగ్రామంలో వ్యవసాయ కార్మికులను సంఘటితం చేయడానికి కృషి చేశాడు. అమీర్ హైదర్ ఖాన్ స్ఫూర్తితో సుందరయ్య భారతీయ కమ్యూనిస్టు




పార్టీలో చేరాడు. అప్పటికి ఆ పార్టీ నిషేధంలో ఉంది. 1930 దశకంలో దినకర్ మెహతా, సజ్జద్ జహీర్, ఇ.ఎం.ఎస్. నంబూద్రిపాద్, సోలీ బాట్లివాలా వంటి ప్రముఖ కమ్యూనిస్టు నేతలు కాంగ్రెస్ సోషలిస్టు పార్టీ జాతీయ కార్య నిర్వాహక వర్గం సభ్యులుగా ఉండేవారు. సుందరయ్య కూడా వీరితో చేరి, క్రమంగా కాంగ్రెస్ సోషలిస్టు పార్టీ కార్యదర్శి అయ్యాడు. అమీర్ హైదర్ ఖాన్ అరెస్టు తరువాత దక్షిణాదిలో కమ్యూనిస్టు ఉద్యమాన్ని నిర్మించే బాధ్యతను పార్టీ కేంద్ర కమిటీ సుందరయ్యకు అప్పగించింది. ఈ సమయంలోనే కేరళకు చెందిన నంబూద్రిపాద్, కృష్ణ పిళ్ళై వంటి నాయకులు కాంగ్రెస్ సోషలిస్టు పార్టీనుండి కమ్యూనిస్టు పార్టీలోకి మారారు. సుందరయ్య ఆంధ్ర ప్రాంతంలో కమ్యూనిస్టు శాఖను ప్రారంభించాడు. ఇతర రాష్ట్రాలలో కమ్యూనిస్టు శాఖల ప్రారంభానికి కూడా స్ఫూర్తినిచ్చాడు. 1936లో అఖిల భారత కిసాన్ సభ ప్రారంభించిన వారిలో సుందరయ్య ఒకడు. ఆ సభకు సంయుక్త కార్యదర్శిగా కూడా ఎన్నికయ్యాడు. రెండవ ప్రపంచ యుద్ధం సమయంలో బ్రిటీషు ప్రభుత్వం కమ్యూనిస్టు పార్టీని నిషేధించినపుడు, 1939 నుండి 1942 వరకు, నాలుగేళ్ళు అజ్ఞాతంలో గడిపాడు. 1943లో కమ్యూనిస్టు పార్టీపై నిషేధం ఎత్తివేశారు. బొంబాయిలో మొదటి పార్టీ కాంగ్రెస్ జరిగింది. తరువాత రెండవ పార్టీ కాంగ్రెస్ కలకత్తాలో జరిగింది. రెండుసార్లు కేంద్ర కమిటీ సభ్యునిగా సుందరయ్య ఎన్నికయ్యాడు. కలకత్తా సమావేశంలో పార్టీ సాయుధ పోరాటంను సమర్థిస్తూ తీర్మానం చేసింది. దీనిని "కలకత్తా థీసిస్" అంటారు. అప్పటి సాధారణ కారదర్శి బి.టి.రణదివే ఈ తీర్మానాన్ని బలంగా సమర్థించాడు. తత్ఫలితంగా కమ్యూనిస్టు కార్యకర్తలు ఆయుధాలను సమకూర్చుకోవడం ప్రారంభించారు. త్రిపుర, తెలంగాణ, తిరువాన్కురు ప్రాంతాలలో సాయుధ పోరాటాలు జరిగాయి. వీటిలో అత్యంత ప్రముఖమైనది తెలంగాణా సాయుధ పోరాటం

### తెలంగాణా పోరాటం

ఈ విధంగా తలెత్తిన పోరాటాలలో నిజాం పాలన కాలంలో సాగిన తెలంగాణా సాయుధ పోరాటం ఒక ముఖ్యమైన ఘట్టం. ఆ పోరాటానికి ముఖ్యమైన నాయకులలో సుందరయ్య ఒకడు. ఆ పోరాటం చివరి దశలో 1948 నుండి 1952 వరకు సుందరయ్య అజ్ఞాతంలో గడిపాడు. 1952 లో ప్రత్యేక పార్టీ సమావేశంలో మళ్ళీ కేంద్ర కమిటీ సభ్యునిగా ఎన్నికయ్యాడు. పార్టీ అత్యున్నత స్థాయి సంఘమైన "పొలిట్ బ్యూరో" సభ్యునిగా కూడా ఎన్నికయ్యాడు. విజయవాడలో జరిగిన మూడవ పార్టీ కాంగ్రెసులోను, పాలక్కాడ్‌లో జరిగిన నాలుగవ పార్టీ కాంగ్రెసులోను కూడా కేంద్ర కమిటీ సభ్యునిగా ఎన్నికయ్యాడు. తరువాత అమృత్‌సర్‌లో జరిగిన ఐదవ పార్టీ కాంగ్రెస్‌లో సెంట్రల్ ఎక్జిక్యూటివ్ కమిటీకి సభ్యునిగా ఎన్నికయ్యాడు. ఈ సమయంలోనే పార్టీలో అంతర్గత విభేదాలు తీవ్రస్థాయికి చేరుకున్నాయి. 1962 లో చైనా భారతదేశం యుద్ధం సందర్భంగా, పార్టీ నాయకత్వంలో ఎస్.ఎ. డాంగే వర్గం భారత ప్రభుత్వాన్ని సమర్థించింది. అంతే కాకుండా చైనా, రష్యా విభేదాలు తలెత్తిన నేపథ్యంలో డాంగే వర్గం రష్యాకు అనుకూలమైన పంథాను సమర్థించింది. అయితే పి.సి.జోషి, రణదివే వంటి నాయకుల వర్గం ఈ విధానాన్ని రివిజనిస్టు మార్గంగా భావించింది. డాంగే వర్గాన్ని లెఫ్టిస్టులనీ, రణదివె వర్గాన్ని రైటిస్టులనీ అన్నారు. లెఫ్టిస్టు వర్గంలో ఉన్న ప్రముఖ నాయకుడైన సుందరయ్య అమృత్‌సర్ సమావేశం సమయంలో పార్టీ నాయకత్వంలో అధికుల (డాంగే వర్గం) దృక్పథాన్ని వ్యతిరేకిస్తూ, తన బాధ్యతలన్నింటికీ రాజీనామా చేశాడు. 1962 నవంబరులో, చైనా యుద్ధం సమయంలో సుందరయ్యను అరెస్టు చేశారు. "తెలంగాణా ప్రజల పోరాటం - దాని పాఠాలు" అన్న నివేదికలో సుందరయ్య అప్పటి పరిస్థితులనూ, పార్టీ విధానాలనూ, పోరాట క్రమాన్నీ విశదంగా విశ్లేషించాడు. సుందరయ్య తయారు చేసిన ఈ నివేదికను భారతీయ కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) 1972 డిసెంబరు నెలలో విడుదల చేసింది.

### కమ్యూనిస్టుల విభజన

పైన చెప్పిన విభేదాల ఫలితంగా అక్టోబరు-1964 నవంబరులో జరిగిన 7వ పార్టీ కాంగ్రెస్‌లో భారతీయ కమ్యూనిస్టు పార్టీ చీలిపోయింది. అందులో లెఫ్టిస్టులనబడేవారు భారతీయ కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) పేరుతో క్రొత్త పార్టీగా ఏర్పడ్డారు. ఆ పార్టీకి సుందరయ్య సాధారణ కార్యదర్శిగా ఎన్నికయ్యాడు. ఈ సమావేశం జరిగిన కొద్ది కాలంలోనే భారత జాతీయ కాంగ్రెసు పాలనలో ఉన్న భారత దేశ ప్రభుత్వం అనేక "సి.పి.ఐ-ఎమ్" నాయకులను అరెస్టు చేసింది. సుందరయ్య కూడా అలా అరెస్టయిన వారిలో ఒకడు. 1966 మే వరకు నిర్బంధంలో ఉన్నాడు. 1975-1977 కాలంలో ఇందిరా గాంధీ ప్రభుత్వం అత్యవసర పరిస్థితి (ఎమర్జెన్సీ)ని ప్రకటించినపుడు అరెస్టును తప్పించుకోవడానికోసం సుందరయ్య అజ్ఞాతంలోకి వెళ్ళాడు. 1976 వరకు సుందరయ్య సి.పి.ఐ-ఎమ్ పార్టీ సాధారణ కార్యదర్శిగా అవిచ్ఛిన్నంగా కొనసాగాడు. 1976 లో, ఎమర్జెన్సీ కొనసాగుతున్న సమయంలో, పార్టీలో పొడసూపుతున్న "రివిజనిస్టు" భావాలను వ్యతిరేకిస్తూ సుందరయ్య సాధారణ కార్యదర్శి పదవికి, పొలిట్ బ్యూరో సభ్యత్వానికి రాజీనామా చేశారు. చట్ట సభలలో ప్రాతినిధ్యం 1952 లో సుందరయ్య మద్రాసు నియోజిక వర్గం నుండి పార్లమెంటు రాజ్యసభకు ఎన్నికయ్యాడు. పార్లమెంటులో కమ్యూనిస్టు వర్గానికి నాయకుడయ్యాడు. తరువాత రాష్ట్ర శాసనసభకు ఎన్నికై, 1967 వరకు శాసన సభా సభ్యునిగా కొనసాగాడు. మళ్ళీ కొంత కాలం విరామం తరువాత 1978 లో శాసన సభకు ఎన్నికై, 1983 వరకు శాసన సభ సభ్యునిగా ఉన్నాడు. తను మరణించే సమయానికి సుందరయ్య ఆంధ్ర ప్రదేశ్‌లో పార్టీ సాధారణ కార్యదర్శి, కేంద్ర కమిటీ సభ్యుడు. అతని భార్య లీల సుందరయ్య కూడా సి.పి.ఐ.-ఎమ్ పార్టీలో ఒక ముఖ్య నాయకురాలు.

# ప్రధాని మోదీతో లోకేష్ భేటీ

### యువగళం కాఫీ టేబుల్ బుక్ ఆవిష్కరణ



న్యూఢిల్లీ, **(నేటి శుభోదయ):** ఆంధ్రప్రదేశ్ విద్యా, ఐటీ, ఎలక్ట్రానిక్స్, ఆర్టీజీ శాఖల మంత్రి నారా లోకేష్ , భార్య బ్రాహ్మణి, కుమారుడు దేవాన్ష్‌తో కలిసి న్యూఢిల్లీలో ప్రధాన మంత్రి నరేంద్ర మోదీని మర్యాదపూర్వకంగా కలిశారు. ప్రధాన మంత్రి 'యువగళం' కాఫీ టేబుల్ బుక్ ని ఆవిష్కరించి, మొదటి ప్రతిని అందుకున్నారు. ప్రధానితో జరిగిన ఈ సమావేశం లోకేష్ కుటుంబానికి ముఖ్యమైన, మరపురాని భేటీగా కలకాలం నిలిచిపోతుంది . 2024 ఎన్నికలకు ముందు టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన చారిత్రాత్మకమైన 3,132 కిలోమీటర్ల పాదయాత్ర విశేషాలను ఈ కాఫీ టేబుల్ బుక్ లో పొందుపరిచారు. యువగళం పాదయాత్ర ఆంధ్రప్రదేశ్‌లో ఎన్డీఏ కూటమి చారిత్రాత్మక విజయానికి బాటలు వేసింది. పుస్తకాన్ని ఆవిష్కరించిన ప్రధాన మంత్రి, పుస్తకంపై సంతకం చేసి లోకేష్‌కు మరపురాని జ్ఞాపకంగా అందించారు. ఈ సందర్భంగా లోకేష్ కుటుంబాన్ని ప్రధాని ఆశీర్వదించారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ప్రధాని ఆశీస్సులు, మార్గదర్శకత్వం కావాలని లోకేష్ కోరారు. రాష్ట్ర పురోగతికి ప్రధానమంత్రి అందించిన నిరంతర మద్దతుకు కృతజ్ఞతలు తెలిపారు. అంతేకాకుండా, జాతీయ భద్రత, దేశాభివృద్ధిలో కీలక పాత్ర పోషించిన ప్రధానమంత్రి బలమైన నిర్ణయాత్మక నాయకత్వానికి లోకేష్ కృతజ్ఞతలు తెలిపారు. 2047 వికసిత్ భారత్ లక్ష్యానికి చేరుకోవడంలో ఆంధ్రప్రదేశ్ తమ వంతు సహకారం అందించేందుకు దిశా నిర్దేశం చేయాల్సిందిగా ప్రధానిని లోకేష్ కోరారు.



## రావూరి మోహన్ సౌజన్య ల వివాహ వేడుకలో పాల్గొన్న సోమిశెట్టి శ్రీను మిత్రులు



నేటి శుభోదయ ( ఏపీ బ్యూరో చంద్ర) ( కనిగిరి /పామూరు): పామూరు పట్టణానికి చెందిన ఆర్యవైశు ్యలు రావూరి సుబ్బారావు, మీనాక్షమ్మ ల కుమారుడు రావూరి మోహన్, సౌజన్యల వివాహ వేడుకలు ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీ మిట్టపాలెం నారాయణస్వామి ఆలయంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ వివాహ వేడుకలకు హాజరై నూతన దంపతులను ఆశీర్వదించిన టిడిపి యువ నాయకులు సోమిశెట్టి శ్రీనివాసులు మరియు మిత్రులు

## గుత్తి వారి నిశ్చితార్థపు వేడుకలో పాల్గొన్న బోయళ్ళ నారాయణరెడ్డి



నేటి శుభోదయ (ఏపీ బ్యూరో చంద్ర) (కనిగిరి/పామూరు): బాలాజీ జ్యువెలరీస్ అధినేత గుత్తి రాజా కుమార్తె నిశ్చితార్థపు వేడుకలు వరికుంటపాడు లోని శ్రీ గోదాదేవి పద్మావతి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి ఆలయంలో ఆదివారం వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకల కు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించిన టిడిపి నాయకులు, సిఎస్ పురం మండల మాజీ సింగిల్ విండో చైర్మన్ బోయళ్ళ నారాయణరెడ్డి. ఈ కార్యక్రమంలో కొండా నరసింహులు పలువురు పామూరు పట్టణ ప్రముఖులు పాల్గొన్నారు

## కమనీయం శ్రీ సీతారాముల కళ్యాణం



పులిచెర్ల, మే 18,(నేటి శుభోదయ) : పులిచెర్ల మండలం దేశిరెడ్డిగారిపల్లెలో శ్రీ సీతారాముల వారి విగ్రహ సంప్రోక్షణ, మహా కుంభాభిషేకం అత్యంత వైభవంగా నిర్వహించారు. ఉత్సవాలలో భాగంగా తొలి రోజు శుక్రవారం వాస్తు పూజ నిర్వహించి ధ్వజరోహణం, కలసస్థాపన. లక్ష్మీ గణపతి నవగ్రహ లఘు హోమం జరిపారు,రెండవ రోజు శనివారం మహా కుంభాభిషేకం నిర్వహించి,అర్చనలు జరిపి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం సీతారాముల వారి కల్యాణోత్సవం అంగరంగ వైభవంగా జరిపారు. ఆలయ ప్రధాన అర్చకులు రాజశేఖర దీక్షితులు, సోమశేఖర్ దీక్షితులు, స్కంద, బాలాజీ, మల్లేష్ భరద్వాజ్ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులకు అన్న ప్రసాద వితరణ గావించారు. పెద్ద ఎత్తున భక్తులు కళ్యాణోత్సవాన్ని కనులారా తిలకించి పులకించారు.

## టిడిపిలోనే కార్యకర్తలకు గుర్తింపు



పులిచెర్ల, మే 18,(నేటి శుభోదయ) : తెలుగుదేశం పార్టీలోనే కార్యకర్తలకు తగిన గుర్తింపు లభిస్తుందని టిడిపి నాయకులు పురుషోత్తం చౌదరి, అన్సర్ భాష అన్నారు. పుంగనూరు నియోజకవర్గ టిడిపి ఇంచార్జ్ చల్లా రామచంద్రారెడ్డి ఆదేశాల మేరకు టిడిపి నాయకులు కల్లూరులో తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ టిడిపి సభ్యత్వ నమోదు ఉచిత బీమా సౌలభ్యం ఉన్నదని తద్వారా కార్యకర్తలకు అండగా పార్టీ ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## నందిపేటలో విస్తృతంగా కార్డన్ సెర్చ్



నిజామాబాద్ జిల్లా ప్రతినిధి: చిలుక విజయకుమార్: మే 18 (నేటి శుభోదయ) నందిపేట: ఆదివారం సాయంత్రం నందిపేటలో "కట్టడి ముట్టడి" పేరిట, పోలీసులు భారీగా కార్డన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించారు. అర్మూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు నేతృత్వంలో 80 మంది పోలీసుల బలగంతో ఈ తనిఖీలు చేపట్టారు.





రాజ్‌నగర్ దుబ్బ,ఎన్‌టీఆర్ కాలనీల్లో ఇంటింటికీ వెళ్లి నివాసితుల వివరాలు సేకరించారు.కిరాయిదారులు, కొత్తగా వచ్చినవారిపై ప్రత్యేకంగా దృష్టి పెట్టారు. అనుమానాస్పదంగా కనిపించిన నలుగురిని అదుపులోకి తీసుకున్నారు. వాహనాల పత్రాలు,డ్రైవింగ్ లైసెన్స్‌లు,బీమా డాక్యుమెంట్లు చెక్ చేశారు. పత్రాలు లేని 52 వాహనాలను పోలీసులు సీజ్ చేసినట్టు ఎస్ఐ చిరంజీవి తెలిపారు. ప్రజల భద్రత కోసమే ఈ తనిఖీలు నిర్వహించినట్టు అధికారులు పేర్కొన్నారు.

## పౌరసరఫరాల శాఖ మంత్రిని మర్యాదపూర్వకంగా కలిసిన వేణుగోపాల్ రెడ్డి




పులిచెర్ల, మే 18,(నేటి శుభోదయ) : తెనాలి పర్యటనలో ఉన్న జనసేన పార్టీ పీఏసీ చైర్మన్, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి శ్రీ నాదెళ్ళ మనోహర్ ని పుంగనూరు జనసేన పార్టీ నాయకులు శ్రీ వేణు గోపాల్ రెడ్డి ఆదివారం మర్యాద పూర్వకంగా కలిసి పుంగనూరు నియోజకవర్గం లో పార్టీని పూర్తి స్థాయిలో బలోపేతం గురించి చర్చించి గ్రామాల్లో ఉన్న సమస్యలను ఆయనకు తెలియచేయడం జరిగింది దానికి ఆయన స్పందిస్తూ పార్టీ అధ్యక్షులు శ్రీ పవన్ కల్యాణ్ కూడా పుంగనూరు నియోజకవర్గం పైన ప్రత్యేక శ్రద్ధ వహించిమని తెలియజేశారు, మీరు పుంగనూరు నియోజక వర్గంలో పార్టీని మరింత బలోపేతం చేయండి దానికి మీకు పార్టీ మరింత సహకారం అందిస్తుందని తెలియజేస్తూ దగ్గరలో పుంగనూరు పర్యటనకు వస్తానని హామీ ఇవ్వడం జరిగింది అంతేకాకుండా ప్రభుత్వ పథకాలు అర్హులకు అందేలాగా చూడాలని సూచించారు , ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు శివ కుమార్ రెడ్డి, చిత్తూరు జిల్లా పోగ్రామ్స్ కమిటీ సభ్యులు చైతన్య రాయల్, నరేంద్ర రెడ్డి,నారాయణ రెడ్డి, రూరల్ అధ్యక్షుడు విరూపాక్షి,పట్టణ అధ్యక్షుడు నరేష్ రాయల్, సోమల మండల అధ్యక్షుడు నాగ భూషణ్, హరి నారాయణ, రఘు, పాముల హరి, చిన్నా,జావెద్, మండల ఉపాధ్యక్షుడు సుబ్రహ్మణ్యం, లు పాల్గొన్నారు.

## స్వర్ణంధ్రా, స్వచ్ఛతలో పులిగడ్డను ముందు వరసలో ఉంచుతాం

### పులిగడ్డ సర్పంచ్ దాసరి విజయకుమార్



అవనిగడ్డ, మే 18 ( అజయ్ నారగాని - నేటి శుభోదయ ): స్వర్ణంద్ర స్వచ్ఛతలో పులిగడ్డ గ్రామపంచాయతీని ఉండు వరసలో ఉంచుతామని పులిగడ్డ సర్పంచ్ దాసరి విజయకుమార్ ప్రజలతో ప్రతిజ్ఞ చేయించారు. దాసరి విజయ్ కుమార్ ఆధ్వర్యంలో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం నిర్వహించి పులిగడ్డ గ్రామపంచాయతీను శుభ్రపరచడంలో స్వచ్ఛతలో ముందుగా ఉండే విధంగా ప్రతిజ్ఞ చేయడం జరిగింది. గ్రామప్రజల సహకారంతో గ్రామాన్ని స్వచ్ఛ గ్రామంగా తీర్చిదిద్దుతానని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ మండలి వెంకటేశ్వరరావు, వైస్ ఎంపీపీ పులిగడ్డ పిచ్చేశ్వరావు, వార్డ్ మెంబర్స్ మండలి విజయలక్ష్మి, చెన్ను రమేష్, చెన్ను బాబురావు, వెల్ఫేర్ అసిస్టెంట్ వెంకటేశ్వరరావు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ భార్గవ్, మహిళా పోలీస్ నవ్య ,పంచాయతీ సిబ్బంది,గ్రామస్తులు పాల్గొన్నారు

# 'వామ్మో' ... ప్రైవేటు పంతులు వస్తున్నారు జర జాగ్రత్త

### ప్రవేట్ స్కూలు, కాలేజీలలో ఫీజులు కట్టడి చేయండి : తల్లిదండ్రుల విజ్ఞప్తి ప్రైవేటు విద్యా సంస్థలో జాయిన్ అయిన తర్వాత ఫీజుల పై ఒత్తిడి

ఖమ్మం, ఏన్కూర్,**(నేటి శుభోదయ):** స్కూలు, కాలేజీలు ప్రారంభం కాకముందే ప్రైవేటు విద్యా సంస్థల టీచింగ్, నాన్ టీచింగ్ ఫ్యాకల్టీ తల్లిదండ్రుల చుట్టూ ప్రదక్షిణ చేస్తున్నారు. మీ పిల్లల పట్ల శ్రద్ధ వహిస్తాం .మా స్కూల్లో, కాలేజీలలో ఫీజులు తక్కువగా ఉంటాయి. మా కాలేజీ ఐ స్టాండర్డ్ మైంటైన్ చేస్తుంది. మా స్కూలు, కాలేజీ లు మంచి ఫలితాలు సాధించాం. వెంటనే మీ పిల్లలు మా కాలేజీలో జాయిన్ చేయండి .అంటూ ఉ దరగొడతారు. ఆ తర్వాత ఉంటుంది అసలు సినిమా. ప్రైవేట్ కార్పొరేట్ స్కూళ్లు, కాలేజీలు అడ్డగోలు ఫీజులు వసూలు చేస్తున్నారని తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ప్రభుత్వం ఎన్ని చర్యలు తీసుకున్నప్పటికీ ప్రైవేటు విద్యా సంవత్సరం మేనేజ్మెంట్ మార్పు రాకపోగా విద్యార్థులను ఫీజుల విషయాలో మానసికంగా మనోవేదనకు గురి చేస్తున్న సంఘటన ఎన్నో ఉన్నాయి. ప్రైవేటు విద్యాసంస్థల్లో విద్యార్థుల ను బట్టి చదువులు చదివించి మానసికంగా చిత్రహింసల గురి చేస్తున్నారని విద్యార్థి సంఘాలు ఆరోపిస్తున్నాయి. ప్రైవేటు విద్యా సంస్థలోనికి చెందిన హాస్టల్లో అంత రుచికరంగా ఆహారం ఉండదని, దీనికి తోడు కడుపునిండా అన్నం కూడా సరిగా పెట్టరని , హాస్టల్లో ఉన్న విద్యార్థులకు ఎలాంటి సౌకర్యాలు కల్పించడం లేదని అనేక ఆరోపణలు వినిపిస్తున్నాయి. పైకి మాత్రమే అందంగా తయారుచేసి ఉంటాయి తప్ప సౌకర్యాలు పెద్దగా ఉండటం లేదని విద్యార్థి సంఘాలు అంటున్నాయి. కొంతమంది ప్రైవేటు విద్యా సంస్థల మేనేజ్మెంట్ రాజకీయ నాయకుల అండదండలతో అడ్డగోలుగా ఫీజులు వసూలు చేస్తున్నట్టు తెలుస్తుంది. అందుకే విద్యాశాఖ అధికారులు ప్రైవేటు విద్యా సంస్థలపై చర్యలు తీసుకోవాలంటే భయపడుతున్నారు. ఫీజు లు విషయంలో ప్రభుత్వం నియంత్రణచేస్తుందని ఎన్ని చెప్పినప్పటికీ ప్రైవేటు మేనేజ్మెంట్ నచ్చిన విధంగా ఫీజులు వసూలు చేస్తున్నారని విద్యార్థి సంఘాలు అంటున్నాయి. కార్పొరేట్ స్కూళ్ల లో అటు కాలేజీలలో లక్ష రూపాయల పైగా వసూలు చేస్తున్నారు. ఒక యూకేజీ ,ఎల్కేజీ తరగతిలో లక్షకు పైగా వసూలు చేస్తున్నారంటే అడ్డగోలు ఫీజులు విషయం ఎలా ఉందో అర్థం చేసుకోవచ్చు.. విద్యార్థుల చదువుల కోసం తల్లిదండ్రులు కొందరు భూములు అమ్మిన సందర్భాలు ఉన్నాయి. దీనికి కారణం అధిక ఫీజులు. ఇక పరీక్ష ఫీజుల విషయంలో ఆయాబోర్డు కు సంబంధించిన ఫీజు ఒకటి ఉంటే అదనపు ఫీజులు మరోలా ఉంటుంది . పరీక్ష ఫీజు ఎంత ఎవరికి తెలియని విషయం. తల్లిదండ్రులు అడిగినప్పటికీ మేనేజ్మెంట్ చెప్పకపోగా నానా రకంగా చీదరించుకుంటారు. అసలు ఫీజుల విషయంలో నియంత్రలేదని విద్యార్థుల సంఘాల నుంచి వినిపిస్తున్న మాట. ప్రైవేటు కాలేజీ స్కూళ్ల లో ట్యూషన్ ఫీజుల పేరుతో అడ్డగోలుగా దోచుకుంటున్నారు. అడ్మిషన్ సమయంలో మాత్రం మేము ఎలాంటి అదనపు ఫీజులు వసూలు చేయమంటూనే, జాయిన్ అయిన తర్వాత కొత్తరకం సినిమాను చూపిస్తారు. పైగా మేము అలా అనలేదు నీ దబాయి ఇస్తారు. ట్యూషన్ ఫీజుల పేరుతో బీటెక్ ,ఐటిఐ లాంటి కాలేజీల్లో ఇక చెప్పనవసరం లేదు ఇష్టం వచ్చిన రీతిలో అధిక ఫీజులు వసూలు చేస్తున్న సంఘటనలు ఉన్నాయి. కొన్ని ప్రవేటు స్కూలు, కాలేజీలలో క్వాలిఫైడ్ టీచర్స్ లేరని ఆరోపణలు వినిపిస్తున్నాయి. బీటెక్ లాంటి కాలేజీలలో ఎంటెక్ చేసిన స్టాఫ్ పెద్దగా ఉండరు. పైగా అప్పుడే బీటెక్ చేసిన విద్యార్థిని నీ టీచింగ్ ఫ్యాకల్టీ గా తీసుకుంటారు. దీంతో అప్పుడే బీటెక్ లో పాస్ అయిన టీచింగ్ స్టాప్ కు ఏం చెప్తున్నాడో వీరికి అర్థం కాదు. విద్యార్థులకు అర్థం కాదు.

### ఎంత కంప్లైంట్ చేసిన వృధా యే

పలానా స్కూలు ,కాలేజీలో అధిక పీజులు వసూలు చేస్తున్నారని విద్య శాఖకు సంబంధించిన బోర్డుకు కంప్లైంట్ చేసిన బూడిదలో పోసిన పన్నీరు లానే అవుతుంది. తప్ప పెద్దగా న్యాయం జరిగిన సంఘటనలు లేవు. కారణం ప్రతి ప్రైవేట్ స్కూలు కాలేజీల్లో మేనేజ్మెంట్కు రాజకీయ నాయకుల అండదండలు పుష్కలంగా ఉన్నాయని ఆరోపణలు వినిపిస్తున్నాయి. విద్య శాఖ అధికారులు స్పందించి కాలేజ్ ల పై చర్యలు తీసుకోవాలని ఉన్న రాజకీయ నాయకుల ఒత్తిళ్లకు లొంగాల్సిందే. పైగాప్రైవేట్ మేనేజ్మెంట్ రాజకీయ నాయకుల అండర్ దండలతో కంప్లైంట్ చేసిన వ్యక్తిపై కక్ష సాధింపు చర్యలు చేపడతారు.

### ప్రైవేటు విద్యాసంస్థలలో కులం పేరుతో చిన్న చూపు

ప్రైవేటు కార్పొరేట్ స్కూళ్లు, కాలేజీలలో కులం పేరుతో మేనేజ్మెంట్ విద్యార్థుల పట్ల చిన్న చూపు చూస్తున్నారని విద్యార్థి సంఘాలు ఆరోపిస్తున్నాయి. ముఖ్యంగా బీటెక్ లాంటి కాలేజీలలో ప్రాక్టికల్ మార్కులు వచ్చే సరికి మేనేజ్మెంట్ కు సంబంధించిన కులానికి చెందిన విద్యార్థులకు మార్కులు ఒకరకంగా, ఇతరుల ఎస్సీ, ఎస్టీ బీసీ విద్యార్థులకు తక్కువ మార్కులతో కనిపిస్తాయి. పైగా మేనేజ్మెంట్ కుల తత్వాన్ని పరోక్షంగా ప్రోత్సహిస్తున్నారనివిద్యార్థి సంఘాల నుంచి వినిపిస్తున్నాయి. మా స్కాలర్షిప్ అయితే కావాలి మమ్మల్ని మాత్రం చిన్న చూస్తారా అంటూ ప్రశ్నిస్తున్నారు. పైగా ఎస్సీ, ఎస్టీ ,బీసీలకు సంబంధించిన టీచింగ్ స్టాఫ్ ను ఒక రకంగా మేనేజ్మెంట్ చూస్తుందని వారికి సంబంధించిన మరోరకంగా చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

# అట్టడుగు వర్గాలను అవమానించడం వాళ్లకు ఆనవాయితీనే

### ప్రజాస్వామ్యాన్ని కాపాడేందుకు ప్రజాస్వామ్య పోరాటం

### మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్




మంథని/పెద్దపల్లి, మే-19 (నేటిశుభోదయ దినపత్రిక): మంథని నియోజకవర్గంలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీ అగ్రవర్ణాల్లోని పేదలను అవమానించడం ఆ కుటుంబానికి ఆనవాయితీగా వస్తోందని మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధూకర్ తీవ్రంగా ధ్వసమెత్తారు. ఆదివారం మంథని పట్టణంలోని రాజగృహాలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మంథనిలో రాజ్యాంగాన్ని అవమానపర్చడం అలవాటుగా మారిందన్నారు. అన్ని కులాలకు గౌరవం దక్కాలంటే రిజర్వేషన్ ఉండాలని 78ఏండ్ల క్రితమే డాక్టర్ బీఆర్ అంబేద్కర్ రాజ్యాంగం అందించారని, అయితే 78ఏండ్ల తర్వాత ఆ రాజ్యాంగాన్ని కాంగ్రెస్ పార్టీ అవమానపర్చుతోందన్నారు. దేశంలో అత్యున్నత స్థానమైన పార్లమెంట్ సభ్యుడిగా ఎన్నికైన పెద్దపల్లి ఎంపీ గడ్డం వంశకృష్ణను దుద్దిళ్ల దంపతులు అవమానపర్చారని ఆయన అన్నారు. మంథని ఎమ్మెల్యే, ఆయన సతీమణి దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యార్‌లు ఎంపీని అగౌరపర్చేలా వ్యవహరించారన్నారు. దేవాదాయ శాఖ నుంచి సరస్వతీ పుష్కరాల సందర్భంగా పలు పత్రికలు ఇచ్చిన అడ్వటైజ్‌మెంట్‌లో ఎంపీ పేరు, ఫోటో లేకపోవడం ఆయనను అవమానించడమేనన్నారు. ఇది ప్రజాస్వామ్యనికి విరుద్ధమని, ప్రజాస్వామ్యాన్ని ఖూనీ చేసినట్లేనని ఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. ఎంపీ ఏ పార్టీ అయినా తనకు సంబంధం లేదని, తనకు రాజ్యాంగమే ముఖ్యమన్నారు. నియోజకవర్గంలో రాజ్యాంగం, ఓటు విలువ తెలియక ఒక్క కుటుంబ కబంధ హస్తాల్లోమగ్గిపోతున్నారని, అలాంటి పరిస్థితిల్లో బీసీ, ఎస్సీ ఎస్టీ మైనార్టీలకు నిజమైన వెలుగులు రావన్నారు. ఏ పార్టీ అయినా వార్డు మెంబర్ నుంచి పార్లమెంట్ సభ్యుడి వరకు ఖచ్చితంగా ప్రతి ప్రభుత్వ కార్యక్రమాల్లో వారి పేర్లు ఉండాలని, వారు ఖచ్చితంగా గౌరవించబడాలని ఆయన అన్నారు. ఎవరో తనకు ఇష్టం లేదంటే ఉపేక్షించడానికి రాజ్యాంగం ఒప్పుకోదన్నారు. అయితే సంవిదాన్ బచావ్ అంటూ రాహుల్ గాంధీ రాజ్యాంగం బుక్కు పట్టుకుని దేశమంతా తిరుగుతున్నాడని, అయితే మంథనిలో ప్రజల ఓట్లతో గెలిచిన వ్యక్తి రాజ్యాంగాన్ని అవమాన పర్చుతున్నాడని, దీనికి రాహుల్ గాంధీ, ప్రభుత్వం జవాబు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. సరస్వతీ పుష్కరాల సందర్భంగా ఏర్పాటు చేసిన కటౌట్లలో అమ్మవారి ఫోటోలను కాళ్ల కింద పెట్టుకున్న వాళ్లు ఎంపీ పేరు, ఫోటో ఎందుకు పెట్టలేదన్నారు. ఎంపీని అగౌరవపర్చుతూ రాజ్యాంగాన్ని అవమానపర్చిన వారిపై రాష్ట్రపతి, లోక్‌సభ స్పీకర్, సెక్రటరీ, అసెంబ్లీ సెక్రటరీలకు ఫిర్యాదు చేస్తున్నట్లు ఆయన తెలిపారు. ఒక్క పార్లమెంట్ సభ్యుడికి అవమానం జరిగితే పార్లమెంట్ మొత్తం అవమానించబడినట్లేననే విషయాన్ని ప్రతి ఒక్కరు గుర్తించాలన్నారు. దేవాదాయ శాఖ నుంచి పత్రికలకు యాడ్ ఇచ్చి ఎంపీని అవమానించిన దేవాదాయ శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ శైలజా రామయ్యార్‌పై ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసు నమోదు చేసి విధుల నుంచి తొలగించి తగిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ విషయంలో రాహుల్ గాంధీ, ప్రభుత్వం చర్యలు తీసుకోకపోతే డిల్లీలోని ఎఐసీసీ కార్యాలయం ఎదుట ధర్నా చేస్తానని ఆయన స్పష్టం చేశారు. ఎంపీ గడ్డం వంశీకృష్ణ ఒక రాజకీయ కుటుంబం నుంచి వచ్చాడని, అలాంటి యువకుడిని గౌరవించాలే కానీ అగౌరవ పర్చవద్దన్నారు. మంథనిలో ప్రజాస్వామ్యాన్ని అవమానపర్చుతున్న నేపద్యంలో ప్రజాస్వామ్య పోరాటానికి శ్రీకారం చుట్టినట్లు ఆయన స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో తగరం శంకర్ లాల్, శంకర్ గౌడ్, జంజర్ల శేఖర్, రవీందర్, తదితరులు పాల్గొన్నారు.

# రైతును రాజు చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే



### కాళేశ్వరం నీళ్లు రాకుండా రికార్డు స్థాయిలో వర్షాకాలం వరి పంట

### రూరల్ నియోజక వర్గంలో మొదటి దశలో 3200 ఇందిరమ్మ ఇండ్లు ప్రారంభం

### ఇందిరమ్మ ఇండ్ల కోసం డబ్బులు అడిగితే నాకే ఫోన్ చేయండి......నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి

నిజామాబాద్ జిల్లా ప్రతినిధి: చిలుక విజయకుమార్: మే 18 (నేటి శుభోదయ): మండల కేంద్రంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం భవనంలో ఆదివారం నిర్వహించిన పత్రికా సమావేశంలో నిజామాబాద్ రూరల్ ఎమ్మెల్యే భూపతి రెడ్డి మాట్లాడుతూ కాళేశ్వరం నీళ్ళు రానప్పటికి రాష్ట్రంలో రికార్డ్ స్థాయిలో వానాకాలం పంట దాదాపు కోటి యాభై ఐదు లక్షల మెట్రిక్ టన్నులు,యసంగిలో ఒక కోటి ముప్పై లక్షల మెట్రిక్ టన్నులు మొత్తం రెండు కోట్ల ధాన్యం రైతులు పండించారని,దేశ చరిత్రలోనే ఇదో రికార్డ్ అని,నిజామాబాద్ జిల్లాలో 9 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం పండించడం జరిగిందని, కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు నాణ్యమైన విద్యుత్, విత్తనాలు,ఎరువులు ఇస్తూ మద్దతు ధర కల్పించడం వల్లే ఇదంతా సాధ్యమైందని, రైతును రాజును చేసిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానిదే అని అన్నారు.గతంలో బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో రైతులు ధాన్యం అమ్ముకోవడానికి అనేక ఇబ్బందులు పడ్డారని,వరి తాము కొనుగోలు చేయలేమని,వరి వేస్తే ఉరే అని సాక్ష్యాత్తు కేసీఆర్ చెప్పారని,కాంగ్రెస్ పార్టీ ఒత్తిడి వల్లే మళ్ళీ వరి కొనుగోలు చేశారని అన్నారు.సన్న వడ్ల కు 500 రూపాయల బోనస్ ఇవ్వడం వల్ల రైతులకు ఒక్కో ఎకరానికి ముప్పై వేల రూపాయల అదనపు ఆదాయం వస్తుందని,పండిన పంటను వేగంగా కొనుగోలు చేస్తూ వెంటనే డబ్బులు చెల్లిస్తున్నామని,రైతులకు దేనికి కొరత లేకుండా చూసుకుంటున్నామని మాటల్లో కాకుండా చేతల్లో రైతును రాజును చేసి చూపమని అన్నారు. పేదల సొంతింటి కల నెరవేరుస్తామని చెప్పి పేదలను మోసం చేశారని ఎక్కడ పేదలకు డబుల్ బెడ్ రూం ఇండ్లు ఇచ్చిన దాఖలాలు లేవని,డబుల్ బెడ్ రూం ఇండ్లు,వివిధ పథకాలు ఇప్పిస్తామని చెప్పి పేదల దగ్గర డబ్బులు తీసుకున్న ఘనత టిఆర్ఎస్ నాయకులకే చెల్లిందని అన్నారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన తరువాత రాష్ట్రంలో ఇళ్ళు లేని పేదలు ఉండొద్దు అనే సంకల్పంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారంతో ఇప్పటికే రూరల్ నియోజక వర్గంలో మొదటి దశలో 3200 ఇందిరమ్మ ఇండ్లు ప్రారంభం అయ్యాయని,మరో 1000 ఇండ్లు ప్రారంభం అవుతాయని, అధికారులు సూచించిన విధంగా 400 ఎస్ఎఫ్టీ నుండి 600 ఎస్ఎఫ్టీ లోపల ఇండ్లు నిర్మించుకోవాలని లబ్ధిదారులకు విడతల వారీగా నిధులు వస్తాయని,రెండవ దశలో సొంత స్థలాలు లేని పేదలకు ప్రభుత్వమే 75 గజాల స్థలం ఇచ్చి ఇళ్ళు నిర్మించి ఇస్తుందని, అసంపూర్తిగా ఉన్న ఇళ్ళ నిర్మాణాలకు కూడా ఇందిరమ్మ ఇండ్ల పథకం లో భాగంగా ప్రభుత్వ సహాయం అందుతుందని పేదలందరికీ తప్పకుండా ఇండ్లు ఇస్తామని నియోజక వర్గంలో ఇండ్లు లేని పేదలు ఉండొద్దు అనేదే తన లక్ష్యం అని,ఇందిరమ్మ ఇండ్ల పేరిట అధికారులు కానీ,తమ పార్టీ నాయకులు కానీ ఒక్క రూపాయి లంచం అడిగిన నేరుగా తనకే ఫోన్ చెయ్యాలని,పథకాల పేరిట ఎవరైనా అవినీతికి పాల్పడితే సహించేది లేదని అన్నారు. కేసీఆర్ కుటుంబం చిన్నాభిన్నం అవుతుందని, హరీష్ రావు పార్టీ మారతారని ప్రచారం జరుగుతుందని,కేటీఆర్ లండన్ కు వెళ్లగా,కూతురు కవిత సొంత పార్టీ పెట్టే ఆలోచనలో ఉన్నట్టు,కేసీఆర్ కుటుంబం లో ఆధిపత్య పోరు నడుస్తుందని,భా.రా.స లో నాయకత్వ లోపం ఉందని వారిది ముగిసిన చరిత్ర అని,పార్టీని ఏదో ఒక పార్టీలో విలీనం చెయ్యాలని కేసీఆర్ భావిస్తున్నారని వారిని ప్రజలు ఎప్పుడో మర్చిపోయారని అన్నారు.గత పదేళ్లు ఉద్యోగులను పట్టించుకోని భా.రా.స నాయకులు ఉద్యోగులను రెచ్చగొడుతున్నారని,రాష్ట్రాన్ని అప్పుల పాలు చేశారని,అభివృద్ధి పథకాలు,సంక్షేమ పథకాలకు సంబంధించి 40000 వేల కోట్ల రూపాయల బిల్లులు పెండింగ్ లో పెట్టారని,రాష్ట్రాన్ని గాడిలో పెట్టే ప్రయత్నం కాంగ్రెస్ పార్టీ చేస్తుండగా కేవలం అధికార దాహంతో ఉద్యోగులను భా.రా.స రెచ్చగొడుతున్నారని,రాష్ట్రం బాగుపడటం వారికి ఇష్టం లేదని కేవలం అధికారమే వారి లక్ష్యం అని అన్నారు.భాజపా అధికారంలో ఉన్న ఏ రాష్ట్రంలో అయిన తాము అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నారా అని ప్రశ్నించారు.త్వరలో 12500 కోట్ల రూపాయలతో ఇందిరా గిరి ఆవాస్ అనే కార్యక్రమం ద్వారా పోడు భూములు సాగు చేసుకుంటున్న గిరిజనులకు సోలార్ పంపు సెట్లు,భూముల అబివృద్ధికి ఇవ్వనున్నామని తెలిపారు.ఈ కార్యక్రమంలోమండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు ఆర్మూర్ చిన్న బాల్ రాజ్,మాజీ ఐడీసీ ఎంఎస్ చైర్మన్ మునిపల్లి సాయి రెడ్డి,సొసైటీ చైర్మన్లు మల్లిఖార్జున్,జనార్ధన్,నాయకులు చెలిమెల శ్రీనివాస్,నర్సయ్య, మిట్టాపల్లి గంగారెడ్డి,మంగిత్య నాయక్,భగవాన్ రెడ్డి,గంగారెడ్డి, ఎబ్నేజర్ తదితరులు పాల్గొన్నారు.

నవ శుభోదయ

సంపాదకీయం

# ముక్కలు కానున్న పాకిస్థాన్!

## (విశ్లేషణ)

భారతదేశం చేపట్టిన ఆపరేషన్ సిందూర్‌తో బెంబేలెత్తిపోతున్న పాకిస్తాన్‌కు నైరుతి ప్రాంతంలో బలూచిస్థాన్ లిబరేషన్ ఆర్మీ(బిఎల్ఎ) నుంచి కొత్త చిక్కులు వచ్చిపడుతున్నాయి. గత కొన్నేళ్లుగా స్వయంపాలన కోసం పోరాడుతున్న బలూచిస్థాన్ తిరుగుబాటుదారులు అదను చూసి మరీ పాక్ సైన్యంపై దాడులను ఉధృతం చేస్తున్నారు. తాడోపేడో తేల్చుకోవడానికి ఇదే తగిన సమయమని భావించినవారు మరో అడుగు ముందుకువేసి తమ ప్రాంతాన్ని బలూచిస్థాన్ రిపబ్లిక్‌గా ప్రకటించుకున్నారు. పోరాటయోధుడు మిర్ యార్ బలూచ్ నేతృత్వంలో బలూచిస్థాన్ నేతలు ఈ నెల 9న పాకిస్తాన్ నుంచి స్వాతంత్ర్యాన్ని ప్రకటించుకున్నారు. అంతేకాకుండా పాక్‌పై భారత్ చేస్తున్న దాడులకు సంపూర్ణ మద్దతు ప్రకటించడంతో పాటుగా ఆ పోరాటానికి అండగా నిలుస్తామని స్పష్టం చేశారు. మరో వైపు బలూచిస్థాన్ రిపబ్లిక్‌ను స్వతంత్ర దేశంగా గుర్తించాలని, తమ దేశాల్లో బలూచిస్థాన్ దౌత్య కార్యాలయాలను ఏర్పాటు చేసుకోవడానికి అనుమతించాలని ఐక్యరాజ్యసమితితో పాటుగా అన్ని ప్రపంచ దేశాలకు వారు విజ్ఞప్తి చేశారు కూడా. చూడడానికి ఇది ఓ మామూలు ప్రకటనగా కనిపిస్తున్నప్పటికీ దీని ప్రభావం పాకిస్తాన్ సుస్థిరతపైనా, అలాగే దక్షిణాసియా భౌగోళిక పరిస్థితులపైనా తీవ్ర ప్రభావం చూపించనుంది. ఎందుకంటే భౌగోళికంగా పాకిస్తాన్‌లో అతిపెద్ద ప్రావియన్స్ అయిన బలూచిస్థాన్ గత కొన్ని దశాబ్దాలుగా అశాంతికి నిలయంగా కొనసాగుతోంది. పాకిస్తాన్ ఫెడరల్ ప్రభుత్వం తమ వనరులను దోచుకుంటూ తమ ప్రాంత అభివృద్ధిని పట్టించుకోవడం లేదని, ఇక్కడి ప్రజలను నిరుపేదలుగా మారుస్తోందని స్థానికులు చాలా కాలంగా ఆరోపిస్తున్నారు. అందుకే తమకు స్వయం పాలనాధికారం కావాలంటూ అక్కడి వారు పోరాటం చేస్తున్నారు. అంతేకాదు ఆ ప్రాంతంలో బలవంతపు కిడ్నాప్‌లు, చట్ట వ్యతిరేక హత్యలు లాంటివి ఇటీవలి కాలంలో ఈ ప్రాంతంలో పెచ్చుమీరిపోయాయని అంతర్జాతీయ మానవ హక్కుల సంఘాల నివేదికలు చెబుతున్నాయి. వీటన్నిటినీ భరించలేని తిరుగుబాటుదారులు బలూచిస్థాన్ లిబరేషన్ ఆర్మీ (బిఎల్ఎ) పేరిట గత కొంత కాలంగా పాకిస్తాన్ సైన్యమే లక్షంగా దాడులు కొనసాగిస్తున్నారు. వీలు చిక్కినప్పుడల్లా పెద్ద సంఖ్యలో పాక్ సైనికులను మట్టుబెడుతూ పాక్ ఫెడరల్ ప్రభుత్వానికి పక్కలో బల్లెంలా తయారయ్యారు. గత మార్చిలో క్వెట్టానుంచి పెషావర్‌కు 400 మంది ప్రయాణికులతో వెళ్తున్న రైలును బిఎల్ఎ తిరుగుబాటుదారులు హైజాక్ చేయడం వారి ఉద్యమంలో ఓ మైలురాయిగా నిలిచిపోయింది. ప్రయాణికులను విడిపించడానికి పాక్ సైన్యం బ్రహ్మప్రయత్నమే చేయాల్సి వచ్చింది. పాక్ ప్రభుత్వం నిషేధిత ఉగ్రవాద సంస్థగా ముద్రవేసిన బలూచిస్థాన్ లిబరేషన్ ఆర్మీ పాకిస్తాన్‌లోని బలూచీ గిరిజన జాతుల విమోచన కోసం పోరాడుతోంది. పాకిస్తాన్‌లోని సింధీలు, పంజాబీలు నివసించే ప్రాంతాలు కొంత మేరకు అభివృద్ధి చెందినప్పటికీ వైశాల్యపరంగా దేశంలోనే అతిపెద్ద రాష్ట్రమైన బలూచీస్థాన్ మాత్రం ఇప్పటికీ అత్యంత వెనుకబడిన ప్రాంతంగానే ఉంది. రాష్ట్రంలో అపారంగాఉన్న అరుదైన ఖనిజాలు, చమురు, సహజ వాయు నిక్షేపాలు లాంటి వాటిని తరలించుకుపోతున్న ఇస్లామాబాద్ ప్రభుత్వం ఈ ప్రాంత అభివృద్ధిని ఏమాత్రం పట్టించుకోవడం లేదనే అసంతృప్తి స్థానిక ప్రజల్లో చాలా కాలంగా గూడుకట్టుకుని ఉంది. దీంతో ఈ ప్రాంతంలో చాలా కాలంగా తిరుగుబాటు ఉద్యమాలు బలపడ్డాయి. 2007లో బాలాచ్ మర్రి నాయకత్వంలో ఏర్పడిన బలూచీస్థాన్ లిబరేషన్ ఆర్మీ ఇటీవలి కాలంలో బలమైన సంస్థగా ఎదిగింది. ఇటీవలి కాలంలో బిఎల్ఎ 70కి పైగా ప్రధాన దాడులు జరిపినట్లు అంచనా. తాజాగా ఓ వైపు ఆపరేషన్ సిందూర్ పేరుతో భారత్ పాక్‌లోని ఉగ్రవాద స్థావరాలపై దాడులు కొనసాగిస్తున్న తరుణంలో పలు తిరుగుబాటు గ్రూపులు మూకుమ్మడిగా పాక్ సైన్యంపై పెద్ద ఎత్తున దాడి చేసి 16 మంది సైనికులను హతమార్చాయి. బలూచిస్థాన్‌లోని ప్రధాన నగరమైన క్వెట్టా ఇప్పుడు తిరుగుబాటుదారుల అధీనంలో ఉన్నట్లు వార్తలు వస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే బిఎల్ఎ పాకిస్థాన్ నుంచి విడిపోయి కొత్త దేశాన్ని ఏర్పాటు చేసుకున్నట్లు చేసిన ప్రకటన సంచలనం సృష్టిస్తోంది. తమకు మద్దతు ఇవ్వాల్సిందిగా ఆ సంస్థ కోరడం భారత ప్రభుత్వానికి కొంత సంకట పరిస్థితిని తెచ్చిపెట్టిందనే చెప్పాలి. ప్రత్యేక బలూచిస్థాన్ ఏర్పాటు డిమాండ్‌ను సమర్థించినట్లయితే దౌత్యపరంగా అది పాక్‌ను మరింతగా బలహీనపరిచినట్లవుతుంది. కానీ ఇరుదేశాల మధ్య ఉద్రిక్తతలు మరింత పెరిగిపోవడానికి కారణమవుతుంది. అందుకే ఈ విషయంలో భారత్ మౌనంగా ఉండడం మంచి వ్యూహమేనని చెప్పాలి. మరో వైపు చైనా వేల కోట్ల డాలర్ల పెట్టుబడులు పెడుతున్న గ్వాడార్ పోర్టు, చైనాపాక్ ఆర్థిక కారిడార్ (సిపిఇసి) బలూచిస్థాన్ ప్రాంతంలోనే ఉన్నాయి. అయితే స్వతంత్ర బలూచిస్థాన్‌ను ఏర్పాటు చేసుకుంటున్నట్లుగా తిరుగుబాటుదారులు చేసిన ప్రకటనకు ప్రపంచ దేశాల నుంచి ప్రస్తుతానికి ఎలాంటి మద్దతూ లభించకపోయినప్పటికీ తమ ఉద్యమం ఆగిపోదని, మరింత బలపడుతుందనే సందేశాన్ని మాత్రం అది ఇచ్చింది. ఒకవేళ భారతదేశం డిమాండ్ చేస్తున్నట్లుగా పాక్ ఆక్రమిత కశ్మీర్‌ను తిరిగి అప్పగించడంతోపాటుగా అటు బలూచిస్థాన్‌ను కూడా కోల్పోవలసి వచ్చినట్లయితే పాక్ ముక్కలయినట్లేనని చెప్పాలి. తమ హక్కులకోసం బలూచీలు చేస్తున్న పోరాటం న్యాయమైనదే అయినప్పటికీ వారు ఎంచుకున్న మార్గం అంత సులువైనది, ఇప్పటికిప్పుడు నెరవేరేది మాత్రం కాదనేది రాజకీయ విశ్లేషకులు అభిప్రాయం. ఒకవేళ తిరుగుబాటుదారులు తమ పోరాటంలో విజయం సాధించడమే జరిగితే దక్షిణాసియా భౌగోళిక స్వరూపమే మారిపోవడం ఖాయం.

# పాక్ బండారం బయటపెట్టేందుకు కేంద్రం ప్లాన్..

# ప్రతినిధుల బృందంలో అసద్, శశిథరూర్‌కు చోటు!

భారత్- పాక్ ఉద్రిక్తతల సమయంలో ప్రధాని నరేంద్ర మోదీ సమర్థంగా వ్యవహరించారంటూ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, పార్లమెంటు సభ్యులు శశిథరూర్ ప్రశంసించారు. ఉగ్రవాదం విషయంలో దాయాది దేశానికి స్పష్టమైన సందేశాన్ని ఇచ్చారన్నారు. సొంత పార్టీలోనే శశిథరూర్ వ్యవహార శైలిపై అసంతృప్తి వ్యక్తమైంది. శశిథరూర్ లక్ష్మణ రేఖ దాటారని పార్టీ నేతలు చెప్పుకొచ్చారు. గత కొన్నేళ్లుగా శశిథరూర్‌కు, కాంగ్రెస్ అగ్రనాయకత్వానికి మధ్య దూరం పెరిగిందనే మాట వినిపిస్తోంది. అయితే తాజాగా కేంద్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాన్ని కేరళ కాంగ్రెస్ నేతలు సమర్థించారు. యూరప్, మధ్యప్రాచ్యంతో సహా ప్రపంచవ్యాప్తంగా ఉగ్రవాదానికి పాకిస్తాన్ కొనసాగుతున్న మద్దతును బహిర్గతం చేసే లక్ష్యంతో ఏర్పాటు చేసిన భారత పార్లమెంటరీ ప్రతినిధి బృందంలో పార్టీ సీనియర్ నాయకుడు శశి థరూర్ భాగం కానున్నారనే వార్తలను కేరళ కాంగ్రెస్ శుక్రవారం స్వాగతించింది. ఈ పరిణామాలపై స్పందిస్తూ, కేరళ కాంగ్రెస్ %శ% లో పోస్ట్ చేసింది. దేశానికి ప్రపంచ స్థాయిలో విశ్వసనీయ ప్రతినిధి అవసరమని పేర్కొంది. "ప్రధానమంత్రి మోదీ, ఆయన విదేశాంగ మంత్రి అంతర్జాతీయంగా విశ్వసనీయతను కోల్పోయిన సమయంలో, దేశానికి గౌరవం ఇచ్చే స్వరం అవసరం. అందుకే బీజేపీలోని ప్రతిభ శూన్యతను గుర్తించి, దేశానికి ప్రాతినిధ్యం వహించడానికి కాంగ్రెస్ నాయకుడిని ఎంచుకున్నందుకు ప్రభుత్వాన్ని అభినందిస్తున్నాము" అని పోస్ట్ చేసింది. జమ్మూ కాశ్మీర్‌లోని పహల్గామ్‌లో ఇటీవల జరిగిన ఉగ్రవాద దాడికి ప్రతిస్పందనగా ప్రారంభించిన ఆపరేషన్ సిందూర్ తర్వాత , ఉగ్రవాదంలో పాకిస్తాన్ పాత్రను ఎత్తిచూపడానికి ప్రభుత్వం ఒక ప్రధాన దౌత్య కార్యక్రమాన్ని ప్రారంభిస్తోంది. ప్రపంచ దేశాలకు దుష్ట పాకిస్థాన్ ద్వంద నీతి ఎండ కట్టేందుకు భారత్ ప్లాన్ చేస్తోంది. ఇందులో భాగంగా భారత్ తరుపున ప్రతినిధుల బృందాన్ని అయా దేశాలకు పంపించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. ఈ ప్రణాళికలో భాగంగా దాదాపు 40 మంది ఎంపీలు పాల్గొంటారు. వారిని ఏడు ప్రాంతీయ గ్రూపులుగా విభజించనున్నారు. ప్రతి గ్రూపులో 7%-%8 మంది సభ్యులు ఉంటారు. మే 22%-%23 తేదీల నుండి ప్రారంభమయ్యే 10 రోజుల వ్యవధిలో నాలుగు నుండి ఐదు దేశాలను సందర్శిస్తారని భావిస్తున్నారు. ఒక భారత విదేశాంగ వ్యవహారాల శాఖ అధికారి కూడా ప్రతినిధులతో కలిసి ప్రయాణించనున్నారు. ఈ బృందంలో కాంగ్రెస్ ఎంపీలు శశి థరూర్, మనీష్ తివారీ, సల్మాన్ ఖుర్షీద్, అమర్ సింగ్‌లను సంప్రదించామని, వారు పాల్గొంటారని పిటిఐ పేర్కొంది. ప్రతినిధి బృందంలోని ఇతర సభ్యులలో బీజేపీ, టీఎంసీ, డీఎంకే, ఎన్‌సీపీ (ఎస్పీ), జేడీయూ, బీజేడీ, సీపీఐ (ఎం), ఏఐఎంఐఎం నాయకులు కూడా ఉన్నారు. బీజేపీ నుంచి అనురాగ్ ఠాకూర్, అపరాజిత సారంగి చేరాలని భావిస్తున్నారు. సుదీప్ బంద్యోపాధ్యాయ (టీఎంసీ), సంజయ్ ఝా




(జేడీయూ), సస్మిత్ పాత్ర (బిజెడి), సుప్రియా సూలే (ఎన్‌సిపి-ఎస్‌పి), కనిమొళి (డిఎంకె), జాన్ బ్రిట్టాస్ (సిపిఐ-ఎం), అసదుద్దీన్ ఒవైసీ (ఎఐఎంఐఎం) వంటి ఇతర ఎంపీలను పరిశీలిస్తున్నారు. సంప్రదించిన పార్టీలలో ఒకదానికి చెందిన ఒక నాయకుడు పిటిఐకి మాట్లాడుతూ, మే 22 నాటికి విదేశీ మిషన్‌కు సిద్ధంగా ఉండాలని వారికి సూచించినట్లు సమాచారం. ప్రయాణ ప్రణాళికలతో సహా తుది వివరాలను %వీజూూ% త్వరలో పంచుకుంటుందని చెప్పారు. ప్రభుత్వం ఇంకా అధికారిక ప్రకటన చేయనప్పటికీ, కేంద్ర మంత్రి కిరణ్ రిజిజు పార్టీ నాయకత్వంతో ఈ ప్రణాళిక గురించి చర్చించారని కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి జైరామ్ రమేష్ పిటిఐతో చెప్పారు. పాకిస్తాన్‌పై వచ్చిన ఆరోపణలకు మద్దతుగా విదేశాంగ మంత్రిత్వ శాఖ, హోం, పార్లమెంటరీ వ్యవహారాల మంత్రిత్వ శాఖలతో సమన్వయంతో ప్రస్తుతం వాస్తవ పత్రాలు, కేసు ఆధారాలను ప్రపంచ దేశాలకు వివరించనున్నారు. విదేశాలకు 7 ఆల్ పార్టీ ఎంపీల బృందాలను పంపించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయించింది. మే 22, 23 తేదీల్లో ప్రపంచ దేశాలకు వేర్వేరు బృందాలు వెళ్లనున్నాయి. ఇదులో భాగంగా కాంగ్రెస్ ఎంపీ శశిథరూర్ నేతృత్వంలో బృందం అమెరికాకు వెళ్లనుంది. అలాగే తూర్పు ఐరోపా దేశాలకు బైజయంత్ పాండా నేతృత్వంలోని బృందం పర్యటించనుంది. డీఎంకే ఎంపీ కనిమొళి నేతృత్వంలోని బృందం రష్యాకు, ఆగ్నేయాసియాకు వెళ్లే బృందానికి సంజయ్ ఝా నేతృత్వం వహించనున్నారు. ఇక, మిడిల్ ఈస్ట్ దేశాలకు రవిశంకర్ ప్రసాద్ నేతృత్వంలో బృందాలు వెళ్తాయి. పశ్చిమాసియా దేశాలకు సుప్రియా సూలే నాయకత్వం వహించనున్నారు. ఆఫ్రికన్ దేశాలకు శ్రీకాంత్ షిండే నేతృత్వం వహిస్తారని కేంద్ర ప్రభుత్వం ఒక ప్రకటనలో తెలిపింది. ఈ సందర్భంగా పాక్ ఉగ్రవాదం, దుశ్చర్యలను ఎండగట్టనున్నాయి భారత్ బృందాలు.

# డోనాల్డ్ ట్రంప్ సర్కార్ మరో సంచలన నిర్ణయం..

# సామాన్య భారతీయుల జేబుకు చిల్లు!

మీరు అమెరికాలో నివసిస్తూ భారతదేశంలోని మీ కుటుంబానికి డబ్బు పంపుతుంటే, ఈ వార్త మిమ్మల్ని దిగ్భ్రాంతికి గురిచేయవచ్చు! NRIలకు అమెరికా మరో బిగ్ షాక్ ఇవ్వబోతుంది. అమెరికా పార్లమెంటులో కొత్త బిల్లు ప్రవేశపెట్టేందుకు సన్నద్ధమవుతోంది డొనాల్డ్ ట్రంప్ ప్రభుత్వం. రిపబ్లిక్ పార్టీ కొత్తగా ఒక పన్ను చట్టాన్ని తీసుకురావాలని చూస్తోంది. ఇదే జరిగితే అమెరికాలోని లక్షలాది మంది భారతీయులకు పెద్ద ఎదురుదెబ్బ. అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ 'ది వన్ బిగ్ బ్యూటిఫుల్ బిల్' పేరుతో కొత్త పన్ను చట్టాన్ని తీసుకురావాలని భావిస్తున్నారు. అమెరికాలో ఉన్న విదేశీయులు, ముఖ్యంగా భారతీయులు పంపే నగదు బదిలీలపై 5 శాతం పన్ను విధించాలని ఆయన సూచించారు. ఈ కొత్త రెమిటెన్స్ పన్ను ప్రతిపాదన ప్రస్తుతం అమెరికా ప్రతినిధుల సభలో బిల్లుగా ప్రవేశపెడతారు. ఇది అమల్లోకి వస్తే, అమెరికాలో పనిచేస్తున్న %ఎ%-1బీ వీసాదారులు, గ్రీన్ కార్డు కలిగినవారు, NRI లు తాము పంపే డబ్బుపై 5 శాతం అదనపు భారం మోపాల్సి వస్తుంది. రియల్ ఎస్టేట్, విద్య, వైద్య ఖర్చుల కోసం తమ దేశానికి డబ్బు పంపే NRI లపై భారీగా భారం పడనుంది. అమెరికాలో ఉన్న భారతీయులు.. స్వదేశంలో ఉన్న తమ వారికి 11వందల 60 డాలర్లు అనగా దాదాపు రూ.లక్ష పంపిస్తే, అందులో ఐదు శాతం.. రూ.5వేలను పన్నుగా చెల్లించాలి. హెచ్-1బీ, ఎఫ్-1 లేదా జే-1 వీసాదారులు, గ్రీన్ కార్డుదారులు, తగిన గుర్తింపు పత్రాలు లేనివారు నగదు బదిలీలు చేసినప్పుడు ఈ పన్ను చెల్లించాల్సిందే..! అమెరికా పార్లమెంటులో సమర్పించబోయే ఈ కొత్త బిల్లు 389 పేజీల పొడవు ఉంది. పేజీ నంబర్ 327లో ఒక లైన్ రాసి ఉంది. అమెరికా పౌరుడు కాకపోతే, %ఖూ% వెలుపలకు పంపిన డబ్బుపై 5 శాతం పన్ను విధించడం జరుగుతుంది. ప్రపంచ బ్యాంకు తాజా నివేదిక ప్రకారం, రెమిటెన్స్ రూపంలో అత్యధికంగా ఆదాయం పొందే దేశంగా భారత్ 2008 నుంచి మొదటిస్థానంలో కొనసాగుతోంది. ప్రస్తుత ఏడాది ప్రపంచ మొత్తం రెమిటెన్స్‌లలో 14 శాతం భారత్‌కు వచ్చిందని అంచనా. అమెరికా ప్రభుత్వ నిర్ణయం, లక్షలాది మంది భారతీయ ప్రవాసులకు ఆర్థికంగా కొత్త భారంగా మారే అవకాశముంది. ఇది %చీ=×%లపై ప్రత్యక్ష ప్రభావాన్ని చూపుతుంది. అమెరికాలో దాదాపు 45





లక్షల మంది భారతీయులు నివసిస్తున్నారు. వీరిలో ఎక్కువ మంది %ఎ-1దీ% లేదా %వూ%-1 వీసాపై, గ్రీన్ కార్డ్ హోల్డర్లు ఉన్నారు. ఈ వ్యక్తులు ప్రతి నెలా ఇంటికి డబ్బు పంపుతారు. కొన్నిసార్లు వారి తల్లిదండ్రుల మందుల కోసం, కొన్నిసార్లు వారి సోదరి, సోదరుల చదువు కోసం, కొన్నిసార్లు ఎవరికైనా వివాహానికి సహాయం చేయడానికి.. ఇలా పంపించే వాటన్నింటిపై ట్రంప్ ప్రభుత్వం పన్ను విధించబోతోంది. 2023-24 సంవత్సరంలో, భారతదేశం అమెరికా నుండి 32 బిలియన్ డాలర్ల రెమిటెన్స్‌ను అందుకుంది. దీనిపై మనం 5% పన్ను విధిస్తే, భారతీయులు ఏటా దాదాపు 1.6 బిలియన్ డాలర్ల అదనపు భారాన్ని మోయవలసి ఉంటుంది. అతి ముఖ్యమైన విషయం ఏమిటంటే, మీరు రూ. 5,000 లేదా రూ. 5 లక్షలు పంపినా, ప్రతి బదిలీపై ఈ పన్ను విధించడం జరుగుతుంది. మే 26 నాటికి అమెరికా ప్రతినిధుల సభలో బిల్లు ఆమోదం పొందేందుకు సన్నాహాలు జరుగుతున్నాయి. జూలై 4 (అమెరికా స్వాతంత్ర్య దినోత్సవం) నాటికి దీనిని చట్టంగా మార్చడానికి ప్రయత్నాలు జరుగుతాయి. అంటే, అది ఆమోదం పొందితే, జూలై నుండే డబ్బు పంపడంపై 5% పన్ను ప్రారంభమవుతుంది.

# భారత్-పాక్ వివాదంలో దూరాలని

# చూస్తున్న ట్రంప్‌నకు ఇజ్రాయెల్ స్ట్రాంగ్ వార్నింగ్!

మొన్నటిదాకా భారత్-పాక్ గొడవతో తమకేమీ సంబంధం లేదన్న అమెరికా అధ్యక్షులు డొనాల్డ్ ట్రంప్, కాల్పుల విరమణ కాగానే, మాటమార్చారు. ఇదంతా తనవల్లే అంటున్నారు. ట్రంప్ వ్యాఖ్యలను భారత్ ఖండించినా, ఆయన వైఖరిలో మాత్రం మార్పు రాలేదు. క్రెడిట్ కోసం తెగ ఆరాటపడుతున్నారు. ఇటీవల సౌదీలోని రియాద్‌లో జరిగిన ఇన్వెస్ట్‌మెంట్ ఫోరమ్‌లోనూ ట్రంప్ ఇలాగే మాట్లాడారు. భారత్-పాకిస్తాన్ మధ్య కాల్పుల విరమణ తర్వాత, ట్రంప్ ప్రతిచోటా దాని క్రెడిట్ తీసుకుంటున్నారు. తన సౌదీ పర్యటన సమయంలో తన ప్రసంగంలో తనను తాను ప్రశంసించుకున్నాడు. భారత్-పాకిస్తాన్ శాంతికి ఘనతను తీసుకున్నాడు. అంతే కాదు, కాశ్మీర్ సమస్యను పరిష్కరిస్తానని కూడా ట్రంప్ అన్నారు. ఆ తరువాత అతనికి భారత ప్రభుత్వం నుండి తగిన సమాధానం వచ్చింది. అయితే తాజాగా ట్రంప్ తీరుపై అమెరికాకు అత్యంత సన్నిహిత మిత్రుడు ఇజ్రాయెల్ తిరస్కరిస్తోంది. ట్రంప్ శాంతికర్తగా ఉండటానికి ఆసక్తిగా ఉన్నారు. ఉక్రెయిన్-రష్యా యుద్ధం, హౌతీలు-సిరియా, భారత్-పాకిస్తాన్‌లో శాంతి కోసం అనేక ఒప్పందాలు, చర్చలు జరుగుతున్నాయి. హమాస్-ఇజ్రాయెల్ మధ్య కాల్పుల విరమణ తీసుకురావడానికి ఆయన హమాస్‌తో ప్రత్యక్ష చర్చలు కూడా ప్రారంభించారు. ఈ నేపథ్యంలోనే ట్రంప్ తీరుపై ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి నెతన్యాహు ఆగ్రహం వ్యక్తం చేశారు. అమెరికాకు స్పష్టమైన సందేశం ఇచ్చారు. కాల్పుల విరమణకు మధ్యవర్తిత్వం వహించడానికి అమెరికా నిరంతర ప్రయత్నాల తర్వాత, ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి బెంజమిన్ నెతన్యాహు గాజాలో ఇజ్రాయెల్ తన యుద్ధాన్ని ఆపడానికి "ఎటువంటి మార్గం" లేదని అన్నారు. బందీలను విడుదల చేయడానికి ఒప్పందం కుదిరినప్పటికీ, హమాస్ అంతమయ్యే వరకు తన ప్రచారం కొనసాగుతుందని ఆయన అన్నారు.ట్రంప్ మధ్యప్రాచ్యానికి వచ్చిన రోజున గాజాలోని రెండు ఆసుపత్రులపై ఇజ్రాయెల్ వైమానిక దాడులు చేసింది. ఇందులో కనీసం ఎనిమిది మంది మరణించారు. డజన్ల కొద్దీ గాయపడ్డారు.





నెతన్యాహు వ్యాఖ్యలు కాల్పుల విరమణ చర్చలను క్లిష్టతరం చేసే అవకాశం ఉంది. సోమవారం అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్‌నకు హమాస్ చేసిన సంజ్ఞ ద్వారా ఈ చర్చలు పునరుద్ధరించారు. హమాస్ అమెరికన్ బందీలను విడుదల చేసినప్పుడు మాత్రమే ముందడుగు పడనుంది. ట్రంప్ ప్రస్తుతం మధ్యప్రాచ్య పర్యటనలో ఉన్నారు. తన పేరుకు మరో కాల్పుల విరమణను క్రెడిట్ తీసుకోవాలని ఆశిస్తున్నారు. అదే సమయంలో, నెతన్యాహు వైఖరి ఆయనకు, ట్రంప్ కు మధ్య పెరుగుతున్న అంతరాన్ని సూచిస్తుంది. ఈ పరిణామాలను చూస్తుంటే, అమెరికా-ఇజ్రాయెల్‌కు ఈ విధంగా సహాయం చేస్తూనే ఉంటుందా లేదా దానిలో కోత విధిస్తుందా అనేది ఆసక్తికరంగా మారింది.






# బుమ్రా వద్దే వద్దు!.. కెప్టెన్‌గా ఆ ఇద్దరిలో ఒకరు బెటర్: టీమిండియా మాజీ కోచ్



భారత టెస్టు జట్టు కొత్త కెప్టెన్ అంశంపై టీమిండియా మాజీ హెడ్‌కోచ్ రవిశాస్త్రి తన అభిప్రాయం పంచుకున్నాడు. జస్‌ప్రీత్ బుమ్రా ను మాత్రం ఎట్టిపరిస్థితుల్లోనూ సారథిగా నియమించకూడదని యాజమాన్యానికి సూచించాడు. పేస్ దళ నాయకుడికి బదులు యువ ఆటగాడికి పగ్గాలు అప్పగిస్తే బాగుంటుందంటూ ఇద్దరు స్టార్ల పేర్లు చెప్పాడు.

### దిగ్గజాల వీడ్కోలు

కాగా ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ 2025-27 సీజన్ భారత్- ఇంగ్లండ్ సిరీస్‌తో మొదలు కానున్న విషయం తెలిసిందే. స్టోక్స్ బృందంతో ఐదు టెస్టుల్లో తలపడేందుకు టీమిండియా అక్కడకు వెళ్లనుంది. అయితే, ఈ కీలక పర్యటనకు ముందు కెప్టెన్ రోహిత్ శర్మ టెస్టులకు రిటైర్మెంట్ ప్రకటించాడు. ఇక దిగ్గజ బ్యాటర్ విరాట్ కోహ్లి కూడా రోహిత్ బాటలోనే సంప్రదాయ క్రికెట్‌కు వీడ్కోలు పలికాడు. ఈ క్రమంలో భారత జట్టు కొత్త కెప్టెన్, నాలుగో నంబర్‌లో బ్యాటింగ్ చేసే ఆటగాడు ఎవరన్న అంశాలు చర్చకు వస్తున్నాయి. ఈ నేపథ్యంలో ఐసీసీ రివ్యూ షోలో భాగంగా ప్రజెంటర్, బుమ్రా సతీమణి సంజనా గణేషన్‌తో రవిశాస్త్రి తన అభిప్రాయాలు పంచుకున్నాడు.

### బుమ్రానే ఫస్ట్ చాయిస్.. కానీ వద్దే వద్దు

"నా వరకైతే.. ఆస్ట్రేలియా సిరీస్ తర్వాత కచ్చితంగా జస్‌ప్రీత్ బుమ్రానే కెప్టెన్‌గా ప్రథమ ప్రాధాన్యం ఇవ్వగలిగే ఆటగాడు. అయితే, నేను జస్‌ప్రీత్ సారథి కావాలని కోరుకోవడం లేదు. ఎందుకంటే.. కెప్టెన్‌గా ఉంటే అతడిపై అదనపు భారం పడుతుంది.బౌలర్‌గానూ బుమ్రా సేవలు కోల్పోయే పరిస్థితి వస్తుంది. అతడు తన శరీరాన్ని మరీ ఎక్కువగా కష్టపెట్టకూడదు. తీవ్రమైన వెన్నునొప్పి తర్వాత ఇటీవలే బుమ్రా తిరిగి మైదానంలో అడుగుపెట్టాడు. ఐపీఎల్ ఆడుతున్నాడు.

### ఒత్తిడికి లోనయ్యే అవకాశం

అయితే, అక్కడ కేవలం నాలుగు ఓవర్ల బౌలింగ్ కోటా మాత్రమే ఉంటుంది. కానీ టెస్టుల్లో 10- 15 ఓవర్లు వేయాల్సి ఉంటుంది. ఇలా బౌలర్‌గా, కెప్టెన్‌గా అదనపు భారం పడితే అతడు తీవ్రమైన ఒత్తిడికి లోనయ్యే అవకాశం ఉంది" అని రవిశాస్త్రి పేర్కొన్నాడు.

### ఆ ఇద్దరిలో ఒకరు బెటర్

ఇక యువ ఆటగాళ్లకు కెప్టెన్సీ ఇస్తే బాగుంటుందంటూ.. "కెప్టెన్‌గా శుబ్‌మన్ సరైన వాడు అనిపిస్తోంది. అతడికి అవకాశం ఇస్తే బాగుంటుంది. అతడి వయసు 25- 26 ఏళ్ల మధ్య ఉంటుంది. సారథిగా తనను తాను నిరూపించుకుంటే.. దీర్ఘకాలం కొనసాగగల సత్తా అతడికి ఉంది.రిషభ్ పంత్‌ను పక్కన పెట్టే వీలు లేదు. నా దృష్టిలో టీమిండియా టెస్టు కొత్త కెప్టెన్లుగా వీరిద్దరిలో ఒకరే అత్యుత్తమ ఎంపిక. మరో దశాబ్దకాలం పాటు టీమిండియాకు ఆడగలరు.ఇప్పటికే ఇద్దరూ ఐపీఎల్‌లో జట్లకు కెప్టెన్లుగా వ్యవహరిస్తున్నారు.

వారికి ఆ అనుభవం కూడా పనికివస్తుంది. అందుకే గిల్, పంత్‌లలో ఒకరికి టీమిండియా కెప్టెన్‌గా అవకాశం ఇస్తే బాగుంటుంది" అని రవిశాస్త్రి అభిప్రాయపడ్డాడు. గా జూన్ 20 నుంచి టీమిండియా- ఇంగ్లండ్ మధ్య టెస్టు సిరీస్ మొదలుకానుంది. కాగా గతంలో ఇంగ్లండ్ పర్యటనలో ఓసారి భారత టెస్టు జట్టు కెప్టెన్‌గా వ్యవహరించాడు. ఇటీవల ఆస్ట్రేలియా టూర్‌లో భాగంగా బోర్డర్- గావస్కర్ ట్రోఫీలో పెర్త్, సిడ్నీ టెస్టుల్లో టీమిండియాకు సారథ్యం వహించాడు. ఈ ఐదు టెస్టుల సిరీస్‌లో పెర్త్‌లో మాత్రమే గెలిచిన భారత జట్టు.. 1-3తో ట్రోఫీని చేజార్చుకుంది.

# బాబర్ ఆజం వరల్డ్ ఎలెవన్: కోహ్లి, బుమ్రాలకు దక్కని చోటు.. ఆ ఇద్దరికి స్థానం

పాకిస్తాన్ స్టార్ బ్యాటర్, మాజీ కెప్టెన్ బాబర్ ఆజం టీ20 ఫార్మాట్లో తన అత్యుత్తమ జట్టును ప్రకటించాడు. తన వరల్డ్ ఎలెవన్‌లో తనతో పాటు టీమిండియా దిగ్గజ బ్యాటర్ విరాట్ కోహ్లి , ప్రధాన పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా లకు మాత్రం బాబర్ చోటివ్వలేదు.

టీమిండియా నుంచి ఆ ఇద్దరు

అయితే, భారత్ నుంచి మరో ఇద్దరు ఆటగాళ్లను మాత్రం బాబర్ ఆజం తన జట్టుకు ఎంపిక చేసుకున్నాడు. అంతర్జాతీయ పొట్టి ఫార్మాట్‌లో? దుమ్మురేపిన రోహిత్ శర్మతో పాటు.. టీమిండియా టీ20 జట్టు ప్రస్తుత కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్‌లకు చోటిచ్చాడు. కాగా ఇంటర్నేషనల్ టీ20 క్రికెట్‌లో రోహిత్ శర్మ అత్యధిక పరుగుల వీరుడిగా ఉన్నాడు.హిట్‌మ్యాన్ ఖాతాలో 4231 పరుగులు ఉన్నాయి. ఈ నేపథ్యంలో పవర్ హిట్టర్‌గా పేరొందిన రోహిత్‌ను బాబర్ ఆజం తన జట్టులో ఓపెనర్‌గా ఎంపిక చేసుకున్నాడు. అతడికి జోడీగా పాకిస్తాన్ కెప్టెన్ మహ్మద్ రిజ్వాన్‌కు స్థానం ఇచ్చాడు.ఇక వన్‌డౌన్‌లో పాక్‌కే చెందిన ఫఖర్ జమాన్‌ను సెలక్ట్ చేసుకున్న బాబర్.. మిడిలార్డర్‌లో ధనాధన్ దంచికొట్టే సూర్యకుమార్ యాదవ్‌ను నాలుగో నంబర్ బ్యాటర్‌గా ఎంచుకున్నాడు. అదే విధంగా ఇంగ్లండ్ విధ్వంసకర వీరుడు జోస్ బట్లర్, సౌతాఫ్రికా హార్డ్ హిట్టర్ డేవిడ్ మిల్లర్‌లను ఐదు, ఆరు స్థానాలకు ఎంపిక చేసుకున్నాడు.

ఏకైక స్పిన్నర్

ఏడో స్థానంలో సౌతాఫ్రికా పేస్ బౌలింగ్ ఆల్‌రౌండర్ మార్కో యాన్సెన్‌కు చోటు ఇచ్చిన బాబర్ ఆజం.. ఎనిమిదో స్థానానికి అఫ్గనిస్తాన్ మేటి స్పిన్నర్ రషీద్ ఖాన్‌ను ఎంచుకున్నాడు. ఇక పేస్ దళంలో ఆస్ట్రేలియా కెప్టెన్ ప్యాట్ కమిన్స్‌తో పాటు ఆసీస్‌కే చెందిన మరో ఫాస్ట్‌బౌలర్ మిచెల్ స్టార్క్‌లకు బాబర్ తన జట్టులో స్థానం ఇచ్చాడు. వీరితో పాటు ఇంగ్లండ్ పేసర్ మార్క్‌వుడ్‌ను పేస్ దళంలో చేర్చాడు. తన జట్టులో పవర్ హిట్టర్లతో పాటు విలక్షణ బౌలర్లు ఉన్నారని.. అందుకే ఈ టీమ్ సమతూకంగా ఉంటుందని బాబర్ ఆజం చెప్పుకొచ్చాడు. ఇటీవల ఓ పాడ్‌కాస్ట్‌లో మాట్లాడుతూ అతడు ఈ మేరకు వ్యాఖ్యలు చేశాడు. కాగా టీ20 ప్రపంచకప్-2024లో కనీసం గ్రూప్ దశను కూడా దాటకుండానే పాకిస్తాన్ నిష్క్రమించిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో బాబర్ ఆజంను కెప్టెన్సీ నుంచి తప్పించిన పాకిస్తాన్ క్రికెట్ బోర్డు.. వికెట్ కీపర్ బ్యాటర్ మహ్మద్ రిజ్వాన్‌ను వన్డే, టీ20 జట్ల కెప్టెన్‌గా నియమించింది. అయితే, అతడి సారథ్యంలోనూ పాక్ ఘోర పరాభవాలు చవిచూస్తోంది. ఆస్ట్రేలియా, సౌతాఫ్రికాలలో వన్డేలు గెలవడం మినహా చెప్పుకోదగ్గ విజయాలేవీ సాధించలేదు. ఇక ఇటీవల నిర్వహించిన ఐసీసీ చాంపియన్స్ ట్రోఫీ-2025లో రిజ్వాన్ బృందం ఒక్క గెలుపు కూడా లేకుండానే టోర్నీని ముగించింది. అయితే, ఈ రెండు సందర్భాల్లోనూ రోహిత్ శర్మ సారథ్యంలోని టీమిండియా ఐసీసీ ట్రోఫీలు గెలవడం విశేషం. కాగా టీ20 ప్రపంచకప్ టోర్నీలో భారత్ విజేతగా నిలిచిన తర్వాత రోహిత్, కోహ్లి అంతర్జాతీయ టీ20లకు వీడ్కోలు పలికిన విషయం తెలిసిందే. తాజాగా ఈ ఇద్దరూ టెస్టులకు కూడా రిటైర్మెంట్ ఇచ్చారు. ప్రస్తుతం ఐపీఎల్‌తో పాటు వన్డేలలోనూ కొనసాగుతున్నారు.

బాబర్ ఆజం వరల్డ్ ఎలెవన్:

రోహిత్ శర్మ, మహ్మద్ రిజ్వాన్, ఫఖర్ జమాన్, సూర్యకుమార్ యాదవ్, జోస్ బట్లర్, డేవిడ్ మిల్లర్, మార్కో యాన్సెన్, రషీద్ ఖాన్, ప్యాట్ కమిన్స్, మిచెల్ స్టార్క్, మార్క్‌వుడ్.




# ఆర్సీబీని గెలిపిస్తాం కదా!..
# అంతా కోహ్లి మయం.. ఆ ప్రభావం ఉండదు




టీమిండియా దిగ్గజ బ్యాటర్ విరాట్ కోహ్లి కి ఉన్న క్రేజ్ గురించి ప్రత్యేకంగా చెప్పాల్సిన పనిలేదు. అంతర్జాతీయ క్రికెట్‌లో సచిన్ టెండుల్కర్ (100) తర్వాత అత్యధిక శతకాలు బాదిన ఆటగాడిగా కోహ్లి (82) కొనసాగుతున్నాడు. ఇక టీ20 ప్రపంచకప్-2024 తర్వాత అంతర్జాతీయ పొట్టి ఫార్మాట్‌కు రిటైర్మెంట్ ప్రకటించిన ఈ రికార్డుల రారాజు.. ఇటీవలే టెస్టు ఫార్మాట్‌కు కూడా వీడ్కోలు పలికాడు. ప్రస్తుతం ఐపీఎల్‌తో పాటు.. టీమిండియా తరఫున వన్డేల్లోనూ కొనసాగుతున్నాడు కోహ్లి.

అంతా కోహ్లి మయం..

ఈ క్రమంలో ఇటీవల వ్యక్తిగత పని పూర్తి చేసుకొని తిరిగొస్తుండగా మైదానంలో ఒక అభిమాని ఎందుకు టెస్టులకు రిటైర్మెంట్ తీసుకున్నావని కోహ్లిని అడిగాడు. ఇందుకు స్పందిస్తూ 'ఆర్సీబీని గెలిపిస్తాం కదా' అని కోహ్లి జవాబిచ్చాడు. ఈ సీజన్‌లో బెంగళూరుకు టైటిల్ అందించాలని అతను ఎంత పట్టుదలగా ఉన్నాడో అర్థమవుతుంది. కోహ్లి బ్యాటింగ్‌లోనూ అది కనిపిస్తోంది. ఐపీఎల్-2025 (%ఖ్రూా% 2025)లో ఇప్పటికి 11 ఇన్నింగ్స్‌లలో ఏకంగా 7 అర్ధసెంచరీలతో ఇప్పటికే 505 పరుగులు సాధించిన కోహ్లి నాలుగో స్థానంలో కొనసాగుతున్నాడు. టెస్టు ఫార్మాట్‌కు అనూహ్యంగా రిటైర్మెంట్ ప్రకటించిన తర్వాత మొదటిసారి కోహ్లి మైదానంలోకి దిగుతుండటంతో అందరి దృష్టీ అతనిపైనే ఉంది. గురువారం అతడి ప్రాక్టీస్ సెషన్ సమయంలో కూడా చిన్నస్వామి స్టేడియంను ఫ్యాన్స్ హోరెత్తించారు. వందల సంఖ్యలో హాజరైన అభిమానులు కోహ్లి ప్రతీ కదలికపై సందడి చేశారు. దాదాపు గంట పాటు అతను నెట్స్‌లో ప్రాక్టీస్ చేశాడు. కోహ్లి ఉన్నంత సేపూ అతని పేరు తప్ప అక్కడ మరేమీ వినిపించలేదు.

భారీ స్థాయిలో స్పందన

కోల్‌కతాతో శనివారం జరిగే మ్యాచ్‌లోనూ ఇదే పరిస్థితి ఉండవచ్చు. కోహ్లి టెస్టుల నుంచి రిటైర్ అయిన తర్వాత కొందరు వీరాభిమానులు సోషల్ మీడియాలో ఒక సందేశాన్ని పంచుకున్నారు. 'కింగ్'పై తమ అభిమానాన్ని ప్రదర్శిస్తూ, టెస్టు క్రికెటర్‌గా కోహ్లిని గుర్తు చేస్తూ ఐపీఎల్ మ్యాచ్‌కు కూడా తెలుపు రంగు టెస్టు జెర్సీలతో స్టేడియానికి రావాలని పిలుపునిచ్చారు. ఇందుకు భారీ స్థాయిలో స్పందన లభించింది.

ఎలాంటి ప్రభావం చూపదు

ఈ రకంగా చూస్తే శనివారం ఆర్సీబీ రెగ్యులర్ జెర్సీ 'రెడ్ అండ్ గోల్డ్'లో కాకుండా 'విరాట్ 18' వైట్ జెర్సీలే మైదానాన్ని ముంచెత్తవచ్చు. అయితే విరాట్‌పై మైదానం బయటి స్పందనలు, వ్యాఖ్యలు ఎలాంటి ప్రభావం చూపించవని... ఏకాగ్రత చెదరకుండా తనదైన శైలిలో ఎప్పటిలాగే అతను బాగా ఆడి మ్యాచ్‌ను గెలిపించాలనే ఏకైక లక్ష్యంతోనే బరిలోకి దిగుతున్నాడని ఆర్సీబీ డైరెక్టర్ మో బొబాట్ వ్యాఖ్యానించారు. కాగా ఉగ్రవాదులను మట్టుబెట్టేందుకు భారత్ చేపట్టిన 'ఆపరేషన్ సిందూర్' నేపథ్యంలో భారత్- పాకిస్తాన్ మధ్య ఉద్రిక్తతలు చోటు చేసుకున్న విషయం తెలిసిందే. ఈ క్రమంలో వారం పాటు వాయిదా పడిన ఐపీఎల్ తాజా ఎడిషన్ శనివారం (మే 17) నుంచి పునః ప్రారంభం కానుంది. ఆర్సీబీ- కోల్‌కతా జట్ల మధ్య జరిగే శనివారం నాటి మ్యాచ్‌కు బెంగళూరులోని చిన్నస్వామి స్టేడియం వేదిక. ఇదిలా ఉంటే.. కొత్త కెప్టెన్ రజత్ పాటిదార్ సారథ్యంలో ఆర్సీబీ ఈసారి అద్భుత ప్రదర్శన కనబరుస్తోంది. ఇప్పటికి పదకొండు మ్యాచ్‌లు పూర్తి చేసుకున్న బెంగళూరు జట్టు.. ఎనిమిదింట గెలిచి పదహారు పాయింట్లతో పట్టికలో రెండో స్థానంలో కొనసాగుతోంది. కోల్‌కతాపై తాజా మ్యాచ్‌లో గెలిచి ప్లే ఆఫ్స్ బెర్తు ఖరారు చేసుకోవాలనే పట్టుదలతో ఉంది.

# ఇంగ్లండ్ టూర్:
# వారినే ఎంపిక చేయమని సెలక్టర్లకు బీసీసీఐ ఆదేశం!?



ఐపీఎల్-2025 ముగిసిన తర్వాత టీమిండియా ఆటగాళ్లు అంతర్జాతీయ షెడ్యూల్‌తో బిజీకానున్నారు. ఇందులో భాగంగా భారత జట్టు తొలుత ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లనుంది. ఇరుజట్ల మధ్య ఐదు మ్యాచ్‌ల సిరీస్‌తో ప్రపంచ టెస్టు చాంపియన్‌షిప్ 2025-27 సీజన్ ఆరంభం కానుంది.

తొలుత అనధికారిక టెస్టులు

అయితే, అంతకంటే ముందే భారత్-'ఎ'- ఇంగ్లండ్ లయన్స్ తో తలపడనుంది. ఇరు జట్ల మధ్య రెండు అనధికారిక టెస్టులు జరుగుతాయి. మే 30 నుంచి తొలి మ్యాచ్, జూన్ 6 నుంచి రెండో మ్యాచ్ జరుగుతాయి. ఆ తర్వాత భారత సీనియర్ జట్టు, భారత 'ఎ' టీమ్ మధ్య కూడా జూన్ 13 నుంచి ఒక నాలుగు రోజుల మ్యాచ్ జరుగుతుంది.

జైసూ, నితీశ్, గిల్, జురెల్ కూడా

ఈ నేపథ్యంలో భారత క్రికెట్ నియంత్రణ మండలి ఇంగ్లండ్ పర్యటనకు వెళ్లే భారత్-'ఎ' జట్టును ప్రకటించింది. ఈ క్రమంలో దేశవాళీ క్రికెట్ గత సీజన్‌లో అద్భుతంగా చెలరేగిన బ్యాటర్ కరుణ్ నాయర్‌కు భారత టెస్టు టీమ్‌లో పునరాగమనం చేసేందుకు మరో అవకాశం లభించింది. ఇంగ్లండ్ 'ఎ' జట్టుతో రెండు ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లలో తలపడేందుకు సెలక్టర్లు ఎంపిక చేసిన భారత 'ఎ' జట్టులో కరుణ్ నాయర్‌కు చోటు లభించింది. అదే విధంగా ఆస్ట్రేలియాతో బోర్డర్- గావస్కర్ ట్రోఫీ టెస్టు సిరీస్‌లో సభ్యులైన యశస్వి జైస్వాల్, ధ్రువ్ జురేల్, నితీశ్ కుమార్ రెడ్డి, హర్షిత్ రాణా, సర్ఫరాజ్ ఖాన్, ఆకాశ్‌దీప్‌లను కూడా భారత 'ఎ' జట్టుకి సెలక్టర్లు ఎంపిక చేశారు. ఇంగ్లండ్‌లో పరిస్థితులను అర్థం చేసుకునేందుకు యువ ఆటగాళ్లకు ఈ ఫస్ట్ క్లాస్ మ్యాచ్‌లు సరైన అవకాశంగా సెలక్టర్లు భావించారు.

వారినే ఎంపిక చేయమని బీసీసీఐ ఆదేశం!?

అయితే, ఈ జట్టు ఎంపిక సమయంలో బీసీసీఐ ఆచితూచి అడిగేసిందంటూ బోర్డు సన్నిహిత వర్గాలు వార్తా సంస్థ %ఖూాచీూ%కు ఆసక్తికర విషయాలు వెల్లడించాయి. "భారత్-'ఎ' జట్టు ఎంపిక విషయంలో ఒక విధమైన గందరగోళం నెలకొందనే చెప్పాలి. ఏ ఆటగాడిని తీసుకోవాలో అర్థం కాలేదు. అప్పుడు బీసీసీఐ సెలక్టర్లకు ఓ సలహా ఇచ్చింది. ఐపీఎల్-2025 ప్లే ఆఫ్సనకు చేరని జట్ల నుంచి ఆటగాళ్లను ఎంపిక చేయమని చెప్పింది. వారికి ప్రాధాన్యం ఉండేలా చూసుకోమంది.

ఎందుకంటే.. భారత్-'ఎ' జట్టు మే 25న ఇంగ్లండ్‌కు బయలుదేరాల్సి ఉంది" అని బీసీసీఐ సన్నిహిత వర్గాలు వార్తా సంస్థతో చెప్పుకొచ్చాయి. కాగా ఇంగ్లండ్‌కు వెళ్లే భారత్-'ఎ' జట్టులో గుజరాత్ టైటాన్స్ కెప్టెన్ శుబ్‌మన్ గిల్, ఓపెనర్ సాయి సుదర్శన్‌లు ఉన్నారు. వీరి టీమ్ ప్లే ఆఫ్స్ రేసులో ముందుంది. మిగతా ఆటగాళ్ల జట్లు రాజస్తాన్ రాయల్స్ (యశస్వి జైస్వాల్, ధ్రువ్ జురెల్), సన్‌రైజర్స్ హైదరాబాద్ (ఇషాన్ కిషన్, నితీశ్ రెడ్డి), చెన్నై సూపర్ కింగ్స్ (రుతురాజ్ గైక్వాడ్, ఖలీల్ అహ్మద్, అన్షుల్ కాంబోజ్ తదితరులు) ఇప్పటికే ప్లే ఆఫ్స్ పోటీ నుంచి నిష్క్రమించాయి.

ఇంగ్లండ్ పర్యటనకు ఎంపిక చేసిన భారత్- 'ఎ' జట్టు

అభిమన్యు ఈశ్వరన్ (కెప్టెన్), ధ్రువ్ జురేల్ (వైస్ కెప్టెన్), యశస్వి జైస్వాల్, కరుణ్ నాయర్, నితీశ్ కుమార్ రెడ్డి, శార్దుల్ ఠాకూర్, ఇషాన్ కిషన్, మానవ్ సుతార్, తనుశ్ కొటియాన్, ముకేశ్ కుమార్, ఆకాశ్‌దీప్, హర్షిత్ రాణా, అన్షుల్ కాంబోజ్, ఖలీల్ అహ్మద్, రుతురాజ్ గైక్వాడ్, సర్ఫరాజ్ ఖాన్, తుషార్ దేశ్‌పాండే, హర్ష్ దూబే, శుబ్‌మన్ గిల్, సాయిసుదర్శన్.

# 'ఈసారి హార్దిక్ అలా చేయడం లేదు..
# అందుకే ముంబై దూసుకెళ్తోంది'



### టీమిండియా దిగ్గజం ప్రశంసలు

ఐపీఎల్-2025 లో ముంబై ఇండియన్స్ ఆట తీరుపై టీమిండియా దిగ్గజం సునిల్ గావస్కర్ ప్రశంసలు కురిపించాడు. వరుస పరాజయాల తర్వాత డబుల్ హ్యాట్రిక్ కొట్టడం అద్భుతమని కొనియాడాడు. ఇందుకు హార్దిక్ పాండ్యా కెప్టెన్సీ ప్రధాన కారణమని గావస్కర్ ముంబై సారథిని ప్రశంసించాడు.

### గతేడాది చేదు అనుభవాలు

కాగా గతేడాది ముంబై ఇండియన్స్, హార్దిక్ పాండ్యాకు చేదు అనుభవం ఎదురైన విషయం తెలిసిందే. ఐదుసార్లు జట్టును చాంపియన్‌గా నిలిపిన రోహిత్ శర్మను కాదని పాండ్యాకు పగ్గాలు అప్పగించడాన్ని అభిమానులు జీర్ణించుకోలేకపోయారు. మైదానం లోపలా, వెలుపలా అతడిని హేళన చేస్తూ నిరుత్సాహపరిచారు.

### ఖేల్ ఖతమే అనుకున్నవేళ

ఈ క్రమంలో గతేడాది ముంబై పద్నాలుగింట కేవలం నాలుగు గెలిచి పాయింట్ల పట్టికలో అట్టడగున పదో స్థానంతో సీజన్‌ను ముగించింది. తాజా ఎడిషన్‌లో తొలి ఐదు మ్యాచ్‌లలో నాలుగు ఓడిపోయింది. దీంతో ముంబై ఖేల్ ఖతమే అని అనుకున్న సమయంలో.. ఊహించని రీతిలో పుంజుకుంది.

### అంతా హార్దిక్ వెంట ఉన్నారు

వరుసగా ఆరు మ్యాచ్‌లు గెలిచి ప్లే ఆఫ్స్ రేసులో నిలిచింది. ఈ నేపథ్యంలో సునిల్ గావస్కర్ ముంబై జట్టు, హార్దిక్ పాండ్యా కెప్టెన్సీ తీరును కొనియాడాడు. స్టార్ స్పోర్ట్స్ షోలో మాట్లాడుతూ..

"గతేడాది సొంత జట్టు అభిమానుల నుంచే హార్దిక్‌కు మద్దతు లేదు. కానీ ఈసారి పరిస్థితి అందుకు భిన్నంగా ఉంది. ముంబై ప్రేక్షకులు, ముంబై జట్టు మద్దతుదారులు అంతా హార్దిక్ వెంట ఉన్నారు. ప్రతి ఒక్కరు టీమ్‌ను గెలిపించాలని కోరుకుంటున్నారు. అందుకు తగ్గట్లుగానే ఆరంభంలో తడబడినా ముంబై అద్భుత రీతిలో తిరిగి పుంజుకుంది.

### హార్దిక్ ఈసారి అలా చేయడం లేదు

హార్దిక్ పాండ్యా ప్రభావం ఈసారి గట్టిగానే ఉంది. అతడు తన భావోద్వేగాలను మైదానంలో ఎక్కువగా కనిపించకుండా దాచేస్తున్నాడు. మిస్‌ఫీల్డ్ అయినప్పుడు, క్యాచ్‌లు జారవిడిచినపుడు ఫీల్డర్లకు మరేం పర్లేదు అన్నట్లుగా మద్దతుగానే ఉంటున్నాడు. ఒకవేళ కెప్టెన్ ఇలాంటపుడు అతిగా స్పందిస్తే.. ఫీల్డర్ కూడా డీలాపడిపోతాడు. అయితే, హార్దిక్ ఈసారి అలా చేయడం లేదు. అందుకే ముంబై ఇంత త్వరగా తిరిగి రేసులోకి వచ్చింది. అయినా.. వాళ్లకు ఇది అలవాటే. ముంబై ఇండియన్స్ అభిమానిగా ఆ జట్టు విజయపరంపర కొనసాగాలని ఆకాంక్షిస్తున్నా" అని సునిల్ గావస్కర్ పేర్కొన్నాడు.

### ధనాధన్

కాగా ఐపీఎల్-2025లో ముంబై ఇండియన్స్ ఇప్పటికి పన్నెండు మ్యాచ్‌లు పూర్తి చేసుకుని ఏడు గెలిచింది. పద్నాలుగు పాయింట్లతో పట్టికలో నాలుగో స్థానంలో కొనసాగుతున్న హార్దిక్ సేన.. మిగిలిన రెండు మ్యాచ్‌లలో గెలిచి సగర్వంగా ప్లే ఆఫ్స్‌లో అడుగుపెట్టాలని పట్టుదలగా ఉంది. ఇక హార్దిక్ పాండ్యా వ్యక్తిగత ప్రదర్శన విషయాని కొస్తే..

పదకొండు ఇన్నింగ్స్‌లో 158 పరుగులు చేసిన ఈ పేస్ బౌలింగ్ ఆల్‌రౌండర్.. పదమూడు వికెట్లు కూడా పడగొట్టాడు. మరోవైపు.. పవర్ హిట్టర్ సూర్యకుమార్ యాదవ్ 510 పరుగులతో ఆరెంజ్ క్యాప్ హోల్డర్‌గా ఉన్నాడు.

# నా రక్తం పతనం కోరుకుంటే.. ప్రభాస్ మాత్రం..



మంచు విష్ణు నటిస్తున్న 'కన్నప్ప' సినిమా జూన్ 27 విడుదల కానున్న విషయం తెలిసిందే. మహేశ్వరుడి భక్తుడు కన్నప్ప జీవిత ఆధారంగా తెరకెక్కుతున్న ఈ సినిమా విష్ణు కెరీర్ లోనే బిగ్గెస్ట్ మూవీ. 100 కోట్ల బడ్జెట్ తో పాన్ ఇండియా క్రేజ్ కు తగ్గట్టుగా సినిమాను రిలీజ్ చేస్తున్నారు. ఇక సినిమాకు పాజిటివ్ హైప్ వచ్చేలా ప్రస్తుతం విష్ణు అమెరికాలో ఉంటూ, అభిమానులతో సమావేశాలు, ఇంటర్వ్యూల ద్వారా సినిమా ప్రమోషన్స్‌లో బిజీగా ఉన్నాడు. ఈ సినిమాలో ప్రధానంగా స్టార్ క్యాస్ట్ హైప్ క్రియేట్ చేస్తోంది. ముఖ్యంగా పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ నందీశ్వరుడి పాత్రలో కనిపించబోతున్నాడు. ఇక అక్షయ్ కుమార్, మోహన్‌లాల్, కాజల్ అగర్వాల్ వంటి స్టార్ కాస్ట్ కీలక పాత్రల్లో కనిపించనుండటం ఆసక్తిని రేకెత్తిస్తోంది. ముఖేష్ కుమార్ సింగ్ డైరెక్షన్‌లో 24 ఫ్రేమ్స్ ఫ్యాక్టరీ, AVA ఎంటర్‌టైన్‌మెంట్స్ బ్యానర్లపై ఈ సినిమా రూపొందుతోంది.విష్ణు కోసం గతంలో ప్రభాస్‌తో 'దేనికైనా రెడీ' సినిమాలో సర్ ప్రైజ్ ఇచ్చాడు. ఒక ఫోన్ కాల్ సీన్ కోసం డబ్బింగ్ చెప్పాడు. ఇక తాజాగా ఓ పాడ్‌కాస్ట్‌లో విష్ణు, ప్రభాస్‌తో తన సన్నిహిత సంబంధం గురించి మరింత ఎమోషనల్ గా వివరణ ఇచ్చారు. విష్ణు మాట్లాడుతూ.. ప్రభాస్‌తో నాకు చాలా మంచి స్నేహ బంధం ఉంది, స్నేహపూర్వకంగా ఆయన్ని తిడతాను కూడా. ప్రభాస్ తను ఎంత పెద్ద స్టారో గుర్తించడు, ఎవరి గురించి పట్టించుకోడు, తన ప్రపంచంలో సంతోషంగా ఉంటాడు. కెరీర్ మొదటి నుంచి ఇప్పటి వరకు ఎలాంటి మార్పు లేదు" అని విష్ణు అన్నాడు. అలాగే ప్రభాస్ సింప్లిసిటీ గురించి విష్ణు ఆసక్తికర వ్యాఖ్యలు చేశాడు. "ప్రభాస్‌కు నీవు ఎప్పటికీ మారకూడదని చెప్పాను, దానికి ఆయన నవ్వుతూ 'మారడానికి ఏం ఉంది, నేను ఎప్పుడూ ఇలాగే ఉంటాను కదా' అని అన్నాడు. అతనిలా జీవించడం చాలా అరుదు" అని విష్ణు పేర్కొన్నాడు. ప్రభాస్ ఆసియాలోనే అతిపెద్ద స్టార్‌లలో ఒకడిగా ఎదిగినప్పటికీ, అతని సింప్లిసిటీ అభిమానులను ఆకర్షిస్తుందని విష్ణు చెప్పాడు. తన కుటుంబంలో ఎదురవుతున్న సమస్యల గురించి కూడా విష్ణు భావోద్వేగంగా మాట్లాడాడు. "రక్తం పంచుకొని పుట్టిన వారే నా పతనం కోరుకుంటే.. ప్రభాస్ మాత్రం నేను సక్సెస్ అవ్వాలని కోరుకుంటున్నాడు. మూడు లేదా ఆరు నెలలకు ఒకసారి కలిస్తే, మన స్నేహం ఎప్పటికీ ఉంటుందని, మనం భిన్నమైన జీవన శైలి నుంచి వచ్చామని ఆయన అన్నాడు" అని విష్ణు తన వివరణను వ్యక్తం చేశాడు. ఇక 'కన్నప్ప' సినిమా శివ భక్తుడైన కన్నప్ప కథ ఆధారంగా రూపొందుతోంది. ఈ సినిమాలో ప్రభాస్ నంది పాత్రలో, అక్షయ్ కుమార్ శివుడిగా, కాజల్ అగర్వాల్ పార్వతిగా కనిపించనున్నారు. మోహన్‌లాల్ కూడా ఓ కీలక పాత్రలో నటిస్తున్నాడు.

# ఎన్టీఆర్ ఫ్యాన్స్‌కు ప్రశాంత్ నీల్ బ్యాడ్ న్యూస్!



స్టార్ హీరో పుట్టిన రోజు వస్తోందంటే అభిమానులు చేసే హడావిడి, నిర్మాణ సంస్థలు చేసే హంగామా అంతా ఇంతా కాదు. చేస్తున్న సినిమాకు సంబంధించిన ఫస్ట్‌లుక్ పోస్టర్ లేదా గ్లింప్స్, టీజర్ లాంటివి విడుదల చేస్తూ అభిమానుల్ని సంతోషపరుస్తుంటారు. సినిమాకు వాళ్లలో ఉన్న హైప్‌ని మరింతగా పెంచి క్రేజ్‌ని తారా స్థాయికి తీసుకెళుతుంటారు. ఇదే తరహాలో యంగ్ టైగర్ ఎన్టీఆర్ సినిమా అప్ డేట్స్ కోసం అభిమానులు ఆశగా ఎదురు చూస్తున్నారు.యంగ్ టైగర్ ఎన్టీఆర్ పుట్టిన రోజు వేడుకలు ఈ నెల 20న భారీ స్థాయిలో జరగనున్నవిషయం తెలిసిందే. ఇదే ఏడాది ఎన్టీఆర్ భారీ పాన్ ఇండియా మూవీ %-%వార్ 2%-%తో బాలీవుడ్‌కు పరిచయం అవుతున్నారు. యష్‌రాజ్ ఫిలింస్ పస్పై యూనివర్స్‌లో భాగంగా అయాన్ ముఖర్జీ తెరకెక్కిస్తున్న ఈ మూవీపై ఇప్పటికే బారీ అంచనాలు ఏర్పడ్డాయి. హృతిక్ రోషన్, కియారా అద్వానీ కీలక పాత్రల్లో నటిస్తుండగా ఎన్టీఆర్ ఇందులో రా ఏజెంట్‌గా పవర్‌ఫుల్ క్యారెక్టర్‌లో కనిపించనున్నట్టుగా తెలుస్తోంది. ఈ మూవీ నుంచి ఫస్ట్ లుక్ లేదా గ్లింప్స్ టీజర్‌లు ఎప్పుడెప్పుడు విడుదలవుతాయా అని అభిమానులు, సినీ లవర్స్ గత కొన్ని రోజులుగా ఆశగా ఎదురు చూస్తున్నారు. వారి ఎదురుచూపులకు తెరదించుతూ - వార్ 2 - టీమ్ ఎన్టీఆర్ బర్త్‌డే సందర్భంగా టీజర్‌ని రిలీజ్ చేయబోతోంది. ఇప్పటికే హృతిక్ రోషన్ ఈ సర్‌ప్రైజ్ గిఫ్ట్‌పై హింట్ ఇస్తూ సోషల్ మీడియాలో ఆసక్తికరమైన పోస్ట్‌ని షేర్ చేయడం, దానికి ఎన్టీఆర్ అంతే చమత్కారంగా రిప్లై ఇవ్వడం తెలిసిందే. శనివారం - వార్ 2 - మేకర్స్ కూడా - ఈ పుట్టిన రోజును %-%వార్ 2 - తో సెలబ్రేట్ చేసుకోండి%-% అంటూ ఎన్టీఆర్ అభిమానులకు క్లారిటీ ఇచ్చేసింది. అయితే ప్రశాంత్ నీల్ మాత్రం ఫ్యాన్స్‌కు బ్యాడ్ న్యూస్ చెప్పేశాడు. ఈ మూవీతో పాటు ఎన్టీఆర్ ప్రశాంత్ నీల్ తెరకెక్కిస్తున్న %-%డ్రాగన్%-%లో నటిస్తున్న విషయం తెలిసిందే. ఇటీవలే ఈ మూవీ రెగ్యులర్ షూటింగ్ మొదలైంది. సెట్‌లోకి ఎన్టీఆర్ కూడా ఎంటరయ్యాడు. అయితే ఎన్టీఆర్ పుట్టిన రోజున ఈ సినిమా నుంచి కూడా సర్ ప్రైజింగ్ అప్ డేట్ వస్తుందని, గ్లింప్స్‌ని రిలీజ్ చేస్తారని అంతా ఆశపడ్డారు. కానీ ఆ ఆశలపై నీళ్లు చల్లిన ప్రశాంత్ నీల్ టీమ్ తాజాగా ఫ్యాన్స్‌కు బ్యాడ్ న్యూస్ చెప్పింది. గ్లింప్స్‌ను ఇప్పుడు రిలీజ్ చేయడం లేదని, మరో తేదీకి వాయిదా వేశామని వెల్లడించింది. దీంతో ఎన్టీఆర్ అభిమానులు ఫీలవుతున్నారు. ఆశ పెట్టి ప్రశాంత్ నీల్ ఇలా బాంబ్ పేల్చాడేంటని వాపోతున్నారు.

# Cinema

# చార్మీ.. చాలా రోజుల తరువాత ఇలా..



టాలీవుడ్‌లో ఒకప్పుడు గ్లామరస్ హీరోయిన్‌గా వెలుగొందిన చార్మీ కౌర్, చాలా రోజుల తర్వాత తన ఫోటోను సోషల్ మీడియాలో షేర్ చేసింది. తన 38వ పుట్టిన రోజు సందర్భంగా ఆమె ఈ ఫోటోను అప్‌లోడ్ చేసింది. చార్మీ ఈ ఫోటోలో ఎప్పటిలాగే అందంగా, ఎనర్జిటిక్‌గా కని పించింది, ఆమె స్టైల్ అందరినీ ఆకర్షించింది. ఈ పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతూ, అభి మానుల నుంచి శుభా కాంక్షలు వెల్లు వెత్తు తు న్నాయి. అను కోకుండా ఒక రోజు', 'లక్ష్మీ' సినిమాలతో ఒకప్పుడు హీరోయిన్‌గా టాలీవుడ్‌లో స్టార్‌డమ్ సంపాదించిన చార్మీ, 2015 తర్వాత నటనకు దూరమైంది. ఆమె నిర్మాతగా మారి, పూరి జగన్నాథ్‌తో కలిసి పూరి కనెక్ట్స్ బ్యానర్‌పై పలు సినిమాలను నిర్మించింది. నిర్మాతగా ఆమె విజయవంతమైన ప్రయాణం సాగుతున్నప్పటికీ, ఆమె నటనను మిస్ అవుతున్నామని అభిమానులు అంటు న్నారు. చార్మీ చివరిసారిగా 2015లో 'మంత్ర 2' సినిమాతో నటిగా కనిపించింది. ఆ తర్వాత నటనకు పూర్తిగా దూరమై, నిర్మాణంపై దృష్టి సారించింది. అయితే, ఆమెకు ఇప్పటికీ నటనకు సంబంధించిన అవకాశాలు వస్తున్నాయని, కానీ ఆమె వాటిని సున్నితంగా తిరస్కరిస్తోందని సమాచారం. నిర్మాతగా ఆమె బిజీ షెడ్యూల్, కొత్త కథలపై ఫోకస్ ఆమెను నటనకు దూరంగా ఉంచుతున్నాయని టాక్. ఈ సందర్భంగా చార్మీ పుట్టినరోజు ఫోటో అభిమా నులకు సర్‌ప్రైజ్‌గా నిలిచింది. ఆమె ఈ ఫోటో లో బ్లాక్ అండ్ వైట్ డ్రెస్‌లో అద్భుతంగా కనిపించింది, ఆమె అందం, స్టైల్ అందరినీ ఆకట్టు కుంది. "చార్మీ ఎప్పటిలాగే అద్భుతంగా ఉంది, మళ్లీ నటించాలని కోరు కుంటున్నాం" అని అభిమానులు కామెంట్స్ చేసున్నారు. ఈ ఫోటో ఆమె పుట్టినరోజు సంద ర్భంగా అభిమానులకు ఓ చిన్న ట్రీట్‌గా నిలిచింది. చార్మీ నిర్మాతగా తన దృష్టిని కొన సాగిస్తున్నప్పటికీ, ఆమె నటనకు తిరిగి రావాలని అభిమానులు కోరుకుంటున్నారు. ఆమె ఎనర్జిటిక్ పర్ఫామెన్స్‌లు, స్క్రీన్ ప్రెజెన్స్ ఇప్పటికీ అభిమానుల మదిలో నిలిచి ఉన్నాయి. ఆమె త్వరలో నటనలోకి రీఎంట్రీ ఇస్తుందా అనేది ఆసక్తికరంగా మారింది. ఇక నెక్ట్స్ నిర్మాతగా ఆమె విజయ్ సేతుపతి పూరి కాంబినేషన్ కోసం సిద్ధం అవుతున్నారు.

# పవన్ కెరీర్ లో ఈ గ్యాప్ మచ్చలా మిగలదుగా!



# అనసూయ..
# నడముతో వయ్యారాల సెగ



అనసూయ భరద్వాజ్.. ఎలాంటి డ్రెస్ లో కనిపించినా కూడా తనదైన గ్లామర్ తో సరికొత్తగా కనిపిస్తూ ఉంటుంది. ఇటీవల షేర్ చేసిన ఈ ఫోటోలు సోషల్ మీడియాలో నాన్ స్టాప్ గా వైరల్ అవుతున్నాయి. పింక్ కలర్, మల్టీ కలర్ లెహంగా-చోళీ ధరించి అనసూయ చేసిన ఈ ఫొటో షూట్ ఫ్యాన్స్‌ని పూర్తిగా ఆకట్టు కుంటోంది. బోల్డ్ అటిట్యూడ్, క్యూట్ ఫేస్ ఎక్స్ప్రెషన్స్ అంతా కలసి ఈ ఫొటోలు స్పెషల్ గా నిలు స్తున్నాయి. రంగురంగుల దుస్తులు, పర్ఫెక్ట్ స్టైలింగ్ తో అనసూయ ఈ సారి మరీ అందంగా కనిపిస్తోంది. ఈ ఫొటోల్లో అనసూయ వేసిన మల్టీ కలర్ లెహంగా దుస్తులు అద్భుతంగా ఆకర్షిస్తున్నాయి. పైన వేసిన చోళీ పైన చిన్న చిన్న అద్దాలు, కట్లు వేస్తూ డిజైన్ చేసిన పద్ధతి, చీరని ఎగుర వేసిన ఫోటో పాజ్ అంతా చూసేవారికి ఒక కళాత్మక దృశ్యం లా కనిపిస్తోంది. ఈ లుక్‌లో అనసూయ స్టైల్, కాన్ఫిడెన్స్ రెండూ స్పష్టంగా కనిపిస్తున్నాయి. ఫ్యాన్స్ మాత్రం ఈ ఫోటోలు చూసి కామెంట్స్ వర్షం కురిపిస్తున్నారు. 'అనసూయ గారూ.. మీరు వెన్నెలకంటే అందంగా ఉన్నారు', 'ఒక్క చూపుతో గుండెల్లో తుఫాను' అంటూ ఫ్యాన్స్ రియాక్షన్లు వెల్లువెత్తుతున్నాయి. అనసూయ ఈ మధ్యకాలంలో తన లుక్‌లతో, ఫ్యాషన్ స్టేట్‌మెంట్స్‌తో ఎక్కువగా ఆకట్టుకుంటూ సోషల్ మీడియాలో హాట్ టాపిక్ అవుతోంది. అనసూయ కెరీర్ విషయానికి వస్తే, యాంకరింగ్ నుంచి సినిమాల వరకు తనదైన గుర్తింపు తెచ్చుకుంది. 'జబర్దస్త్' షోతో స్టార్ యాంకర్‌గా గుర్తింపు తెచ్చుకున్న అనసూయ, ఆ తర్వాత 'క్షణం', 'రంగస్థలం', 'పుష్ప' వంటి బిగ్ స్క్రీన్ ప్రాజెక్ట్‌లలో తన నటనతో కితాబు అందుకుంది. పుష్ప సినిమాలోని దాక్షాయిణి పాత్ర అయితే ప్రత్యేకంగా గుర్తింపు తెచ్చిపెట్టింది. తాజాగా అనసూయ వెబ్ సిరీస్‌లలోనూ బిజీ అవుతోంది. అలాగే అనసూయ మరికొన్ని ప్రాజెక్ట్స్‌లో నటిస్తోంది. అలాగే ఒక నటిగా మాత్రమే కాకుండా యాంకర్, మోడల్, వెబ్ సిరీస్ ఆర్టిస్ట్ ఇలా విభిన్న వేదికల్లో తనదైన ముద్ర వేసుకుంటూ వెళ్తోంది.



Printed Published and owned by Gongura Srinivas Rao, Printed at M R Publications, # 6-3-1880, Vanasthalipuram, Ranga Reddy (Dist), Telangana 500070. at H.No 8-7-12/671, Sai Colony, Madhuban Colony, Rajendranagar, Ranga Reddy District, Telangana-500077, Editor: Gongura Srinivas Rao RNI Title Code :- RNI TELTEL/2024/89620